మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శనివారం • 11-3-2023 • సంపుటి:7 • సంచిక:40 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, శనివారం, తిథి: చవితి, సా.10.05 వరకు, నక్షత్రం: స్వాతి, ఉ.7.11 నుంచి రేపు ఉ.8.00 వరకు, వర్జ్యం: మ.12.58-2.37 వరకు, దుర్ముహూర్తం: మ.12.02-12.49 వరకు, రాహుకాలం: ఉ.9.28-10.57 వరకు

ప్రజాస్వామ్యం గురించి మాకు పాఠాలు చెప్పక్కర్లేదు

విదేశీ మీడియాపై కేంద్రమంత్రి ఫైర్

2

ఆ విషయంలో ఆస్ట్రేలియా పీఎం హామీ ఇచ్చారు: మోదీ

2

సర్వేలన్నీ మనకే అనుకూలం

- షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు
- దేశం నుంచి బీజేపీని తరిమేసే వరకు పోరాటం ఆగదు
- తెలంగాణ ప్రగతిని బీజేపీ ఓరుస్తలేదు
- చేతకావడం లేదనే అక్కసుతోనే కుట్రలు
- ఈడీ, ఐటీ దాడులతో వేధిస్తున్నారు
- కవితను అరెస్టు చేస్తారట.. చేసుకోనివ్వండి
- వేధింపులను ఎంతవరకైనా తిప్పికొడతాం
- బీఆర్ఎస్ అధినేత, సీఎం కె. చంద్రశేఖర్ రావు

హైదరాబాద్, మార్చి 10 (మనం న్యూస్): ఈ దేశం నుంచి బీజేపీని తరిమేసే వరకు మన పోరాటం ఆగదు అని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రగతిని బీజేపీ పార్టీ ఓరుస్తలేదు. బీజేపీ చేతకావడం లేదనే అక్కసుతో కుట్రలకు పాల్పడుతోంది. ఈడీ, ఐటీ దాడులతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను వేధిస్తున్నారు. కవితను అరెస్టు చేస్తారట.. చేయనివ్వండి. ఏం చేస్తారో చూద్దాం.. భయపడే ప్రసక్తే లేదు. బీజేపీ వేధింపులను ఎంతవరకైనా తిప్పికొడుదాం అని కేసీఆర్ పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని, సర్వేలన్నీ మనకే అనుకూలమని వివరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ అధినేత కేసీఆర్ ప్రస్తుత పరిణామాలపై ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలం అని కేసీఆర్ స్పష్టం చేశారు. కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించాలి. ఆత్మీయ సమ్మేళనాల బాధ్యత ఎమ్మెల్యేలు తీసుకోవాలి. ప్రతీ 10 గ్రామాలను ఒక యూనిట్‌గా తీసుకోవాలి. ఆత్మీయ సమ్మేళనాల కోసం పార్టీ ముఖ్యులను కలుపుకొని పోవాలి. ఆత్మీయ సమ్మేళనాలను రెండు నెలల్లోపు పూర్తి చేయాలి. ప్రజాప్రతినిధులు వీలైనంత వరకు ప్రజల్లోనే ఉండాలి. మరింతగా ప్రజల్లోకి పార్టీని, ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తీసుకెళ్లాలి అని కేసీఆర్ సూచించారు. ఎమ్మెల్యేలు కంటి వెలుగు శిబిరాలను బాధ్యతగా సందర్శించాలి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల కోసం నేతలు సిద్ధమై ఉండాలని కేసీఆర్ ఆదేశించారు.

సమ్మిళిత అభివృద్ధిని సాధించిన తెలంగాణ..

తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే

..మిగతా 2లో

మహిళా రిజర్వేషన్ సాధించే వరకు విశ్రమించం

బీజేపీ ముందుకొస్తే అన్ని పార్టీలూ మద్దతిస్తాయి

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

ఢిల్లీలో ముగిసిన దీక్ష

న్యూఢిల్లీ, మార్చి 10: రాజకీయాల్లోనూ మహిళలకు సముచిత స్థానం దక్కాలని భారత్ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఢిల్లీ గడ్డ మీద చేపట్టిన ధర్మపోరాటం దిగ్విజయంగా సాగింది. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరాహార దీక్ష విజయవంతం అయింది. సాయంత్రం 4 గంటలకు ఎమ్మెల్సీ కవితకు ఎంపీ కే కేశవరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. అంతకు ముందు కవిత మాట్లాడుతూ.. మహిళా రిజర్వేషన్ బిల్లు చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని.. దాన్ని ఆమోదించి చట్టంగా తీసుకురావాలని ఆమె డిమాండ్ చేశారు. ధరణిలో సగం.. ఆకాశంలో సగం..

..మిగతా 2లో

హైదరాబాద్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్

రిమాండ్ రిపోర్టులో ఈడీ

న్యూఢిల్లీ, మార్చి 10: మనీశ్ సిసోడియాను ఇవాళ కోర్టులో హాజరు పరిచిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు ఆయనతో పాటు రిమాండ్ రిపోర్టును కోర్టుకు సమర్పించారు. 58 పేజీల రిమాండ్ రిపోర్టులో ఇప్పటి వరకు వెలుగులోకి రాని రాజకీయ, ఆర్థిక, నేరపూరిత వ్యవహారాలను ఈడీ బయటపెట్టడింది. లిక్కర్ స్కామ్ హైదరాబాద్ కేంద్రంగానే జరిగిందని ఈడీ పేర్కొంది. దినేష్ అరోరాను హైదరాబాద్‌కు పిలిపించిన సౌత్ గ్రూప్.. ఐటీసీ కోహినూర్‌లోనే కీలక చర్చలు, ఒప్పందాలు చేసుకుందని వెల్లడించింది. ఎమ్మెల్సీ కవితకు, ఢిల్లీ సీఎం, డిప్యూటీ సీఎంతో అవగాహన ఉందని బుచ్చిబాబు చెప్పారని ఈడీ తెలిపింది.''2021 మార్చి 19, 20 తేదీల్లో విజయ్ నాయర్‌ని కవిత కలిశారు. మద్యం కేసులో రాజకీయ ఆర్థిక, నేరపూరిత అంశాలు ఉన్నాయి. కేజ్రీవాల్, సిసోడియా తరపున విజయ్ నాయర్

..మిగతా 2లో

ఫ్లూతో మరణాలు

కర్ణాటక, హరియాణాలో ఇద్దరు మృతి..!



న్యూఢిల్లీ, మార్చి 10 : కరోనా మహమ్మారి నుంచి కోలుకుంటున్న వేళ.. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా వైరస్ వ్యాప్తి కలవరపెడుతోంది. గత రెండు, మూడు నెలలుగా ఈ ఫ్లూ కేసులు విపరీతంగా పెరుగుతుండగా తాజాగా మరణాలు కూడా నమోదవడం ఆందోళన కలిగిస్తోంది. 'ఇన్‌ఫ్లుయెంజా ఏ' ఉపరకమైన 'హెచ్3ఎన్2' అనే వైరస్ కారణంగా ఇద్దరు వ్యక్తులు మరణించినట్లు

..మిగతా 2లో

ఢిల్లీలో కాదు.. ప్రగతిభవన్ ముందు ధర్నా చేయాలి

కవితకు బండి సంజయ్ సవాల్

రాష్ట్రంలో అభద్రతాభావంలో మహిళలు

బయటకొస్తే ఇంటికి తిరిగెళ్లలేని పరిస్థితులు

హైదరాబాద్, మార్చి 10 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అభద్రతా భావంతో ఉన్నారని.. వారు బయటకు వస్తే తిరిగి ఇంటికి వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలకు ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహారశైలే కారణమని విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో 'మహిళా గోస - భాజపా భరోసా' పేరిట దీక్ష చేపట్టారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో బండి సంజయ్ దీక్షను ప్రారంభించారు. అనంతరం దీక్షకు హాజరైన మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ''రాష్ట్రంలో ఎక్కడ చూసినా అత్యాచారాల వార్తలే వినిపిస్తున్నాయి. భారాస నేత వేధింపుల వల్ల ఒక కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. ఎన్సీఆర్బీ రికార్డుల మేరకు తెలంగాణలో మహిళలపై అత్యాచారాలు 17 శాతం పెరిగాయి. అన్ని విషయాల్లో తెలంగాణ మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. సాధారణ మహిళలే కాకుండా మహిళా ప్రజాప్రతినిధులకు కూడా రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. ఎన్డీయే ప్రభుత్వం మూడు సార్లు (1998, 1999, 2002) పార్లమెంట్లో

..మిగతా 2లో

తుది మెరుగులు దిద్దుకుంటున్న కొత్త సచివాలయం

సంతోషం వ్యక్తం చేసిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, మార్చి 10 (మనం న్యూస్): హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మిస్తున్న నూతన సచివాలయం పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ శుక్రవారం మధ్యాహ్నం పరిశీలించారు. తుది మెరుగులు దిద్దుకుంటూ ప్రారంభానికి సిద్ధమవుతున్న నూతన సచివాలయాన్ని చూసి సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి నిర్మాణ పనుల పురోగతిని కేసీఆర్ పరిశీలించారు.శుక్రవారం మధ్యాహ్నం ప్రగతి భవన్ నుంచి బయల్దేరిన కేసీఆర్.. నేరుగా కొత్త సచివాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా చివరి దశకు చేరుకున్న ఎలివేషన్ పనులను, ఫౌంటేన్, గ్రీన్ లాన్, టూంబ్ నిర్మాణం దానికి తుది దశలో అమరుస్తున్న స్టోన్ డిజైన్ వర్కు తదితర పనుల పురోగతిని పరిశీలించారు. సెక్రటేరియట్

..మిగతా 2లో

24 ఏళ్ల గరిష్టానికి ఇంధన డిమాండ్

న్యూఢిల్లీ, మార్చి 10: భారతదేశ ఇంధన డిమాండ్ 24 ఏళ్ల గరిష్టస్థాయికి చేరుకుంది. డిమాండ్ కు తగినట్లుగా ఫిబ్రవరిలో రోజుకు 5 శాతం కంటే ఎక్కువగా ఇంధన వినియోగం పెరిగి రోజుకు 4.82 మిలియన్ బ్యారెళ్లకు చేరుకున్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడించాయి. ఇది వరసగా 15వ సంవత్సరం పెరుగుదలను సూచిస్తోంది. పెట్రోలియం ప్లానింగ్ అండ్

..మిగతా 2లో

ధనవంతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్

ధరణి పోర్టల్‌పై కాంగ్రెస్ పార్టీ పోరాటం

ధరణితో 10 లక్షల మంది రైతుల ఇబ్బంది..

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి రద్దు చేస్తాం: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి

పెద్దపల్లి, మార్చి 10 (మనం ప్రతినిధి): ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌తో రాష్ట్ర వ్యాప్తంగా 10 లక్షల మంది రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ధరణి సమస్యలను పరిష్కరిస్తామని, అంతేకాకుండా ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ధరణి పోర్టల్ పైలెట్ ప్రాజెక్టులో భాగంగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే

..మిగతా 2లో

వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకున్న రామచంద్రపిళ్లై

న్యూఢిల్లీ, మార్చి 10: ఢిల్లీ మద్యం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న అరుణ్ రామచంద్ర పిళ్లై తన వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూలోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు తాను బినామీనంటూ ఇటీవల ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఇచ్చిన వాంగ్మూలంలో రామచంద్ర పిళ్లై పేర్కొన్నారు. తాజాగా ఆ వాంగ్మూలాన్ని వెనక్కి తీసుకుంటానని.. దీనికి అనుమతించాలని ఆయన కోరారు. మిగతా విచారణకు సహకరిస్తానని తెలిపారు. రామచంద్ర పిళ్లై పిటిషన్ నేపథ్యంలో ఈడీకి సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈనెల 13 వరకు ఈడీ కస్టడీలో పిళ్లై ఉండనున్నారు.

అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి

సైన్యానికి కిమ్ ఆదేశాలు

ప్యాంగ్యాంగ్: ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ నుంచి వచ్చే ప్రతిమాటా వార్త అవుతుంది. అలాగే ఆయన మాటలు, చేతలపై దక్షిణ కొరియా, అమెరికా వంటి దేశాలు ఓ కన్నేసి ఉంచుతాయి. ఇక ఇటీవల కిమ్ రాజ్యంలో యుద్ధం పదం ఎక్కువగా వినిపిస్తోంది. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ తాజాగా ఆయన తన సైన్యాన్ని ఆదేశించారు. తన కుమార్తెతో కలిసి సైనిక పరమైన డ్రిల్స్ పర్యవేక్షించిన సమయంలో ఈ వ్యాఖ్య చేశారు. అలాగే హాసాంగ్ యూనిట్ నుంచి ఒకేసారి ఆరు క్షిపణులను ప్రయోగించినట్లు ఉ.కొరియా మీడియా సంస్థ విడుదల చేసిన చిత్రాలను బట్టి తెలుస్తోంది. వారిద్దరూ కలిసి క్షిపణి ప్రయోగాలను వీక్షించారు.సైనిక డ్రిల్స్‌ను పర్యవేక్షిస్తోన్న

..మిగతా 2లో

మంచిమాట

పిరికి మాటలు మాట్లాడకండి. వినకండి. అవి మీ జీవిత గమనానికి ఆటంకాలవుతాయి.

శుభోదయం

అశేష భక్తజనం మధ్య నేత్రపర్వంగా ఆది దంపతుల కల్యాణం

వేములవాడ, మార్చి 10 (మనం న్యూష్): అలవైకుంఠం ఇలకు దిగివచ్చినట్లుగా.. పెద్దసంఖ్యలో తరలివచ్చిన అశేష భక్తజనం.. శివ పార్వతుల శివనామ స్మరణ, వేదమంత్రోచ్చారణలు, మంగళవాయి ద్యాల నడుమ శుక్రవారం ఆది దంపతుల కల్యాణం నేత్రపర్వంగా జరిగింది. రాజన్న ఆలయ అద్దాల మండపంలో అలంకరించిన పెళ్లి వేదికపై శివపార్వతులు పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలతో దర్శనమిచ్చారు. తీర్థరాజ పూజతో ఈ కల్యాణ తంతు ప్రారంభమైంది. ఆలయ అర్చకులు ధ్వజారోహణం, వృషభేశ్వరుడికి కల్యాణం జరిపించిన అనంతరం శూలానికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఉదయం 11:40 గంటలకు అభిజిత్ లగ్న సుముహూర్తాన ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు నమిలకొండ ఉమేశ్శర్మ, ఈశ్వరగారి సురేశ్, ఉపప్రధానాచార్యులు చంద్రగిరి శరత్, నమిలకొండ రాజేశ్వరశర్మ, గోపన్నగారి గణేశ్, ఒజ్జల ఆదిత్య, ఆస్థాన వేదపండితులు, అర్చకబృందం వివాహ ఘట్టాన్ని ఘనంగా నిర్వహించారు

..మిగతా 2లో

యాదగిరిగుట్టలో అంగరంగ వైభవంగా లక్ష్మీనృసింహుడి కల్యాణోత్సవం

యాదగిరిగుట్ట, మార్చి 10 (మనం న్యూస్): యాదగిరిగుట్టలో లక్ష్మీనరసింహ స్వామితిరుకల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన ఆళ్వార్‌లను కొలుస్తూ హవనం జరిపారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు కల్యాణోత్సవం సేవను నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను దివ్య మనోహరంగా అలంకరించి తూర్పునకు అభిముఖంగా వేంచేపు

..మిగతా 2లో

ముచ్చటగా మూడోసారి

చైనా అధ్యక్షుడిగా జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర

బీజింగ్: చైనా అధ్యక్షుడిగా షీ జిన్‌పింగ్ సరికొత్త చరిత్ర లిఖించారు. ముచ్చటగా మూడోసారి దేశాధ్యక్ష పదవిని చేపట్టారు. మరో ఐదేళ్ల పాటు

..మిగతా 2లో

సర్వేలన్నీ మనకే అనుకూలం

(మొదటిపేజీ తరువాయి)

ముందు వరుసలో దూసుకుపోతుంది అని కేసీఆర్ తెలిపారు. స్వయం పాలనను విఫలయత్నంగా చేయాలని ప్రారంభ దశలో సృష్టించిన అనేక అడ్డంకులను దాటుకొని మనం నిలబడ్డాం. రాష్ట్రం సాధించిన పురోగతిని చూసిన తర్వాత జరిగిన ప్రతీ ఎన్నికలో ప్రజలు మనకు అండగా నిలబడ్డారు. విద్యుత్ కోతలు లేకుండా చేసుకున్నాం. సాగునీటి రంగాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఇవాళ ప్రతి ఇంటికి తాగునీరు నల్లాల ద్వారా అందుతున్నది. సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్గా నిలిచింది. వరి పంట ఉత్పత్తిలోనూ తెలంగాణ నంబర్ వన్గా నిలిచింది. పసి పిల్లలు, ముసలివాళ్ల నుంచి ఆడబిడ్డల వరకు, రైతన్నల నుంచి ఐటీ, పరిశ్రమల వరకు ఇలా ప్రతీ రంగంలో సంక్షేమం, అభివృద్ధి సాధిస్తూ.. తెలంగాణ రాష్ట్రం నేడు సమ్మిళిత అభివృద్ధిని సాధించింది అని కేసీఆర్ స్పష్టం చేశారు.

ఐటీ పురోగతిలో బెంగళూరును మించిపోయాం..

విదేశాల నుంచి తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ కొనసాగుతోంది అని కేసీఆర్ తెలిపారు. మన పారిశ్రామిక విధానాలను ప్రపంచం మెచ్చుకుంటోంది. దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయి. బెంగళూరును మించి హైదరాబాద్ ఐటీ రంగంలో పురోగతిని సాధిస్తుంది. ఫాక్స్ కాన్ చైర్మన్ తెలంగాణ గురించి గొప్పగా చెప్పడం మనందరికీ గర్వకారణం అని కేసీఆర్ పేర్కొన్నారు.

కవితను అరెస్టు చేస్తారట.. చేయనివ్వండి

మద్యం కుంభకోణం వ్యవహారంలో ఎమ్మెల్సీ కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇచ్చిన నోటీసులపై సీఎం కేసీఆర్ స్పందించారు. ''కవితను అరెస్టు చేస్తారట.. చేయనివ్వండి. ఏం చేస్తారో చూద్దాం.. భయపడే ప్రసక్తే లేదు. మంత్రులు, ఎంపీల నుంచి కవిత వరకు వచ్చారు. నోటీసుల పేరుతో పార్టీ నేతలందర్నీ వేధిస్తున్నారు. కేంద్రంపై మా పోరాటం కొనసాగుతోంది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం'' అని కేసీఆర్ అన్నారు.

సర్వేలన్నీ మనకే అనుకూలం..

ఎన్నికలకు పార్టీ నేతలంతా సిద్ధంగా ఉండాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు అమలు చేస్తోందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మరింత చొరవ చూపాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. త్వరలో వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. పార్టీలోని అన్ని స్థాయిల నేతలను కలుపుకొని వెళ్లాలని ముఖ్యనేతలకు సూచించారు. కేబినెట్ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కూడా సమావేశంలో సీఎం కేసీఆర్ వివరించారు. గృహలక్ష్మి పథకం ద్వారా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షలు, దళితబంధు, రెండో విడత గొర్రెల పంపిణీ సహా ప్రభుత్వ పథకాలన్నింటినీ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా నేతలు పనిచేయాలని సూచించారు.

ఏటా తెరాస ఆవిర్భావం సందర్భంగా పార్టీ ప్లీనరి నిర్వహించే వారు. ఇకపై బీఆర్ఎస్ ఆవిర్భావం రోజే పార్టీ ప్లీనరి నిర్వహించాలనే ఆలోచనలో సీఎం ఉన్నట్టు సమావేశంలో వెల్లడించారు. పాదయాత్రలు, కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని, నేతలంతా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. సర్వేలన్నీ తమకే అనుకూలంగా ఉన్నాయన్న సీఎం కేసీఆర్.. షెడ్యూల్ ప్రకారమే అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు పార్టీ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం గురించి మాకు పాఠాలు చెప్పక్కర్లేదు

న్యూఢిల్లీ, మార్చి 10: కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛ లేదంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన కథనంపై కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. భారత్‌పై అబద్ధాలను ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. న్యూయార్క్ టైమ్స్ కల్పితాలు, కట్టుకథలను భారతీయులు అనుమతించబోరని ఆయన స్పష్టం చేశారు. భారత్ విషయంలో ఆ పత్రిక తటస్థ వైఖరిని ఎప్పుడో వదిలేసిందన్నారు. దేశంలో పత్రికా స్వేచ్ఛ ఇతర ప్రాథమిక హక్కుల మాదిరిగా పవిత్రమైందని చెప్పారు. కశ్మీర్‌లో పత్రికా స్వేచ్ఛపై న్యూయార్క్ టైమ్స్ ప్రచురించిన అభిప్రాయం పూర్తిగా కల్పితమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు అనురాగ్ ఠాకూర్ ట్విట్టర్లో పేర్కొన్నారు. నేడు యావత్ ప్రపంచం భారతదేశం వైపు చూస్తోందని, కానీ సదరు పత్రికకు కన్పించక పోవడం విడ్డూరంగా ఉందని అనుగాగ్ ఠాకూర్ అన్నారు. ఇలాంటి చవకబారు ఆరోపణలు చేయడం, అభిప్రాయాలను వ్యక్తం చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ప్రస్తుతం ప్రధాని మోదీ నాయకత్వంలో స్వూర్తిదాయకమైన దేశంగా ముందుకు వెళుతోందన్నారు. భారతదేశంపై పగ పెంచుకుంటున్న కొన్ని విదేశీ మీడియా సంస్థలు.. ప్రధాని నరేంద్ర మోదీ, ప్రజాస్వామ్యం, బహుళత్వ సమాజం గురించి చాలా కాలం నుంచి అబద్ధాలను ప్రచారం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కేంద్ర మంత్రి ఆరోపించారు.

ఆ విషయంలో ఆస్ట్రేలియా పీఎం హామీ ఇచ్చారు: మోదీ

అహ్మదాబాద్, మార్చి 10: ఆస్ట్రేలియాలో భారతీయ సమాజం భద్రతపై ఆ దేశ ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ హామీ ఇచ్చారని ప్రధాని మోదీ అన్నారు. ఈ మధ్యకాలంలో అక్కడ జరిగిన మతపరమైన దాడులను ఉద్దేశించి ఈ విధంగా స్పందించారు.'ఆస్ట్రేలియాలో మతపరమైన దాడుల గురించి వచ్చిన నివేదికలు చూశాను. వాటి గురించి ఆల్బనీస్‌కు వివరించాను. ఆస్ట్రేలియాలో ఉన్న భారతీయ సమాజం భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన నాకు మాటిచ్చారు' అని మోదీ వెల్లడించారు. అలాగే ఇరు దేశాలకు చెందిన అంశాలపై చర్చించిన మోదీ, ఆల్బనీస్.. ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. 'భారత్, ఆస్ట్రేలియా.. క్వాడ్‌లో సభ్యులు. ఈ ఏడాది మేలో జరగనున్న సమావేశం కోసం ఆస్ట్రేలియా పీఎం నన్ను ఆహ్వానించారు. సెప్టెంబర్‌లో జరిగే జీ20(ఎ20) సమావేశానికి హాజరు కావాలని ఆయనకు వెల్లడించాను' అని ప్రధాని తెలిపారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగం, ఖనిజ తవ్వకాలు వంటి అంశాల్లో సంబంధాలను మెరుగుపరచుకోవడం లక్ష్యంగా ద్వైపాక్షిక చర్చలు జరిపారు. చైనా సైనిక కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇండో పసిఫిక్ ప్రాంతంలో పరిస్థితులపైనా ఇరువురు నేతలు సమీక్ష జరిపారు. గురువారం ఈ ఇద్దరు నేతలు బోర్డర్ – గావస్కర్ సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్లో జరుగుతోన్న నాలుగో టెస్టు మ్యాచ్‌ను వీక్షించారు. 75 ఏళ్ల ఇండో– ఆస్ట్రేలియా మైత్రి సంబరాల్లో భాగంగా మోదీ, ఆల్బనీస్ స్టేడియానికి వచ్చారు.

హైదరాబాద్ కేంద్రంగానే లిక్కర్ స్కామ్

(మొదటిపేజీ తరువాయి)

పనిచేశారని బుచ్చిబాబు చెప్పారు. ఇండోస్పిరిట్ కంపెనీలో 32 శాతం వాటాను అరుణ్ పిళ్లై పేరుతో కవిత కలిగి ఉన్నారు. కవితకు అనుకూలంగా మద్యం విధానంలో మార్పులు చేస్తే.. కొన్ని నిధులు ఆప్కు ఇవ్వడానికి అవగాహన కుదిరింది. ఇదే విషయాన్ని బుచ్చిబాబు తన వాంగ్మూలంలో తెలిపారు. 2021 జూన్‌లో హైదరాబాద్లోని ఐటీసీ కోహినూర్లో ఆరుణ్ పిళ్లై, అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్, దినేశ్ అరోరా హాజరయ్యారు. రూ.100 కోట్ల ముడుపులు ఎలా ఇవ్వాలి, హవాలా మార్గంలో ఢిల్లీకి ఎలా తరలించాలనే అంశాలపై భేటీలో చర్చించారు. తొలుత కోటి రూపాయలు ఢిల్లీలోని బెంగాలీ మార్కెట్లో ఉన్న హవాలా ఆపరేటర్ ద్వారా తీసుకున్నారు. సౌత్ గ్రూప్ ద్వారా దినేష్ అరోరానే రూ.31కోట్ల వరకు నగదు తీసుకున్నారు. ఈ నగదును ఆయన ఆప్ నేతలకు చేరవేశారు. కొత్త మద్యం విధానం రూపకల్పన జరుగుతున్న సమయంలోనే సిసోడియా 14 మొబైల్ ఫోన్లు మార్చారు. సీబీఐ దాడుల్లో వాటిలో రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మద్యం విధానం అధికారికంగా విడుదల చేయడానికి రెండు రోజుల ముందే.. బుచ్చిబాబుకి ఆ వివరాలు అందాయి. మద్యం విధానంలో కొన్ని భాగాలు బుచ్చిబాబు మొబైల్‌లో గుర్తించాం. మద్యం పాలసీలో 12 శాతం ప్రాఫిట్ ఉండేలా మార్చినట్టు.. దానిలో ఆప్ నేతలకు 6శాతం అందించాలని విజయ్ నాయర్ చెప్పినట్టు దినేష్ అరోరా కూడా ఒక స్టేట్‌మెంట్లో చెప్పారు. మద్యం వ్యవహారంపై దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ విచారణ చేపట్టాలని కోరిన రోజే సిసోడియా ఒక మొబైల్ మార్చారు. ఇదే సందర్భంలో వేరొకరి పేర్లతో సిమ్ కార్డులు వినియోగించారు. దీనిలో ముడుపుల ద్వారా వచ్చినవి రూ.100 కోట్లు, ఇండోస్పిరిట్స్ లాభం ద్వారా రూ.192 కోట్లు దక్కించుకున్నారు. ముడుపుల విషయంలో సిసోడియా పొంతనలేని సమాధానాలు ఇచ్చారు. రూ.292.8 కోట్లు దక్కిన ఈ వ్యవహారంలో సిసోడియా కీలకంగా వ్యవహరించారు'' అని ఈడి రిమాండ్ రిపోర్టులో తెలిపింది.

ఫ్లూతో మరణాలు

కర్ణాటక, హరియాణాలో ఇద్దరు మృతి..!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి. హరియాణా, కర్ణాటకలో ఒక్కొక్కరు చొప్పున ఈ వైరస్ లక్షణాలతో మరణించినట్లు పేర్కొన్నాయి.అయితే, కర్ణాటకలో చోటుచేసుకున్న మరణాన్ని అధికారులు ధ్రువీకరించారు. హసన్ జిల్లాకు చెందిన 82 ఏళ్ల హీరే గౌడ హెచ్3ఎన్2 వైరస్ కారణంగా మార్చి 1న మృతిచెందినట్లు ఆ జిల్లా ఆరోగ్య అధికారి పీటీఐకి వెల్లడించారు. బాధితుడు ఫిబ్రవరి 24న ఆసుపత్రిలో చేరగా.. మార్చి 1న మరణించినట్లు తెలిపారు. అయితే, ఆయన శాంపిల్‌ను పరీక్ష చేయగా.. హెచ్3ఎన్2 వైరస్ నిర్ధారణ అయినట్లు పేర్కొన్నారు. మృతుడు హీరే గౌడకు బీపీ, షుగర్ కూడా ఉన్నట్లు ఆరోగ్య అధికారి తెలిపారు. కాగా.. హరియాణాలో ఇన్‌ఫ్లుంజా మరణాన్ని మాత్రం ఇంకా ధ్రువీకరించలేదు.

ఫ్లూ లక్షణాలివే.. ఈ పనులు చేయొద్దు..!

కొవిడ్ తరహా లక్షణాలున్న ఈ ఇన్‌ఫ్లుయెంజా కేసులు ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరుగుతున్నాయి. దీని కారణంగా అనేక మంది శ్వాస సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని, ఆసుపత్రిలో చేరికలకూ ఇది కారణమవుతోందని భారత వైద్య పరిశోధన మండలి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఇటీవల వెల్లడించింది. అధికారిక గణాంకాల ప్రకారం.. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 90కి పైగా హెచ్3ఎన్2 కేసులు నమోదయ్యాయి. ఇన్‌ఫ్లుయెంజా మరో రకమైన హెచ్1ఎన్1 కేసులు కూడా నమోదైనట్లు సదరు వర్గాల సమాచారం.జ్వరం, తీవ్రమైన దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గొంతునొప్పి, అలసట ఈ వైరస్ ప్రధాన లక్షణాలు. ఈ వైరస్ కారణంగా వచ్చిన జ్వరం 5–7 రోజుల్లో పూర్తిగా తగ్గిపోతున్నప్పటికీ.. దగ్గు మాత్రం సుమారు మూడు వారాల వరకు ఉంటోంది. దీని కారణంగా ఆసుపత్రిలో చేరికలు తక్కువగానే ఉంటున్నప్పటికీ.. జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మార్చి చివరి నాటికి తగ్గుముఖం

ఇదిలా ఉంటే మార్చి చివర నాటికి సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా కేసులు తగ్గుతాయని కేంద్రం తెలిపింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివిధ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లో నమోదు అవుతున్న సీజన్ ఇన్ ఫ్లుయెంజా కేసుల పరిస్థితిని ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్(ఐడీఎస్పీ) ద్వారా పరిశీలిస్తున్నట్లు వెల్లడించింది. మార్చి చివరినాటికి కేసులు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ వైరస్ చిన్న పిల్లలు, వృద్ధుల్లో ప్రాణాంతకంగా మారుతోందని, కర్ణాటక, హర్యానా రాష్ట్రాల్లో హెచ్3ఎన్2 ఇన్‌ఫ్లూయెంజా వల్ల ఇద్దరు మరణించారని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది.

ధనవంతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్

(మొదటిపేజీ తరువాయి)

విజయరమణారావు ఆధ్వర్యంలో శుక్రవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ధరణి అదాలత్ కార్యక్రమానికి టీపీసీసీ రేవంత్‌రెడ్డితో పాటు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ జైరామ్ రమేశ్, పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ అనేది అధికార పార్టీ నాయకుల కోసమేనని, సుల్తాన్‌పూర్ గ్రామంలో ధరణి పోర్టల్ ద్వారా ఇబ్బందులు పడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ధరణి అదాలత్ కార్డులను పంపిణీ చేసి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే అనేక విధానాల ద్వారా పేద ప్రజలకు భూములను పంపిణీ చేసిందని, తెలంగాణలో ఇప్పటి వరకు అనేక భూ పోరాటాలే జరిగాయని, ఇప్పటికి భూమి చుట్టూనే తిరుగుతున్నాయని అన్నారు. భూమి పేదవాడి ఆత్మగౌరమని, జీవనవిధానంగా పేర్కొన్నార. కాంగ్రెస్ హయాంలో సరళీకృత విధానాలు తెచ్చి పేదలకు భూమిని పంపిణీ చేసిందన్నారు. 22 లక్షల ఎకరాల భూములను కాంగ్రెస్ పార్టీ పేదలకు పంపిణీ చేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అనేక భూ సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,. ఇప్పటికైనా ధరణిలో లోపాలను సరిచేయాలని లేకపోతే పేదల ఉసురు తగిలి మట్టికొట్టుకుపోతారని రేవంత్‌రెడ్డి విమర్శించారు. ధరణితో పడుతున్న బాధలను గుర్తించి వారికి అండగా ఉంటామనే ఆలోచనతో 119 నియోజకవర్గాలలోని 12వేల గ్రామాలలో ధరణి అదాలత్ కార్యాక్రమాలను చేపడుతామని టీపీసీసీ రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అదాలత్‌లతో ధరణి సమస్యలను గుర్తించి సమస్య ఉన్నవారికి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ధరణి పోర్టల్‌ను రద్దు చేసి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ధరణి పోర్టల్ ధనవంతుల కోసం కేసీఆర్ చేసినట్లుందన్నారు. కేసీఆర్ తెచ్చిన ధరణితో గ్రామాలలో 200 సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ధరణితో పేదల నుంచి వేలాది కోట్లు దోచుకుంటున్నారని ఆరోపించారు. ధరణి పోర్టల్‌తో వేలకోట్లు కేసీఆర్ బంధువుల చేతుల్లోకి వెళ్లాయన్నారు. పేదల భూములను ఆక్రమించుకున్న వారిని జైల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్టం తెచ్చి పేదలను ఆదుకుంది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తు చేశారు. ఈ చట్టాల రూపకల్పనలో జైరాం రమేష్ కీలకపాత్ర పోషించారని తెలిపారు. కేసీఆర్, మోదీ కలిసి భూసేకరణ చట్టానికి తూట్లు పొడిచారని అన్నారు. ఈకార్యక్రమంలో కొప్పుల రాజు, రోహిత్‌చౌదరి, కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

24 ఏళ్ల గరిష్టానికి ఇంధన డిమాండ్

(మొదటిపేజీ తరువాయి)

అనాలిసిస్ సెల్ (పీపీఏసీ) డేటా.. భారత ఇంధన డిమాండ్ 24 ఏళ్ల గరిష్టమని పేర్కొంది. ఫిబ్రవరి నెలలో భారత దేశంలో పారిశ్రామిక కార్యకలాపాలు పెరగడంతో పాటు దేశీయ డిమాండ్ కాకుండా, రష్యా నుంచి చౌకగా ఇంధనం కొనుగోలు చేస్తుండటం కూడా ఇంధన డిమాండ్ పెరుగుదలకు కారణం అయింది. ప్రస్తుతం ఇండియా, రష్యా నుంచి ఎక్కువగా చమురు కొనుగోలు చేస్తోంది. డిస్కౌంట్ ఇస్తుండటంతో భారత్ విరివిగా చౌకగా రష్యన్ క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటుంది. ఇండియా చమురు దిగుమతుల్లో సంప్రదాయ చమురు ఎగుమతిదారులుగా ఉన్న ఇరాక్, సౌదీ అరేబియాను తోసేసి రష్యా అగ్రస్థానంలో నిలిచింది. మొత్తం 35 శాతం వాటాను రష్యా ఆక్రమించింది. ఫిబ్రవరిలో పెట్రోల్ అమ్మకాలు ఏడాది ప్రాతిపదికన 8.9 శాతం పెరిగి 2.8 మిలియన్ టన్నులకు చేరుకోగా, డీజిల్ వినియోగం 7.5 శాతం పెరిగి 6.98 మిలియన్ టన్నులకు చేరుకుంది.అదే సమయంలో, జెట్ ఇంధనం అమ్మకాలు 43 శాతం కంటే ఎక్కువ పెరిగి 0.62 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి. ఇదిలా ఉంటే వంటగ్యాస్ (ఎల్పీజీ) గ్యాస్ అమ్మకాలు 0.1 శాతం తగ్గి 2.39 మిలియన్ టన్నులకు పడిపోయాయి. రోడ్ల నిర్మాణానికి వాడే బిటుమెన్ అమ్మకాలు కూడా నెలవారీగా 21.5 శాతం పెరిగాయి. జనవరితో పోలిస్తే ఫిబ్రవరిలో ఇంధన చమురు వినియోగం 5 శాతం కన్నా కొద్దిగా తగ్గింది.

అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండండి

(మొదటిపేజీ తరువాయి)

సమయంలో కిమ్ మాట్లాడుతూ.. 'యద్ధానికి సిద్ధంగా ఉండాలి. అసలైన యుద్ధం కోసం వివిధ పద్ధతుల్లో డ్రిల్స్‌ను తీవ్రతరం చేయాలి' అని వెల్లడించారు. ఐదేళ్ల కాలంలో ఎన్నడూ లేనివిధంగా అతిపెద్ద సైనిక విన్యాసాలు చేపట్టేందుకు అమెరికా, దక్షిణ కొరియా సిద్ధమయ్యాయి. సోమవారం నుంచి ఇవి జరగనున్నాయి. ఈ క్రమంలో కిమ్ నోటి నుంచి యుద్ధం మాట వచ్చింది. ఉత్తర, దక్షిణ కొరియా మధ్య సంబంధాలు ప్రస్తుతం దారుణంగా ఉన్నాయి. దేశంలో ప్రజలు ఆకలితో అలమటిస్తున్నప్పటికీ, దక్షిణ కొరియాకు దీటుగా నిలిచేందుకు కిమ్ పోటీపడుతున్నారు. అగ్రరాజ్యం హెచ్చరికలు ఖాతరు చేయకుండా క్షిపణులు ప్రయోగిస్తున్నారు. మరోవైపు ద.కొరియా సైనిక పరంగా అమెరికాపై ఆధాపడుతోంది. ఇవన్నీ ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి. ఉత్తరకొరియా నియంత సోదరి కిమ్ యో జోంగ్ ఇటీవల అమెరికాకు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. తాము పరీక్షించే క్షిపణులను కూల్చివేస్తే సహించేది లేదని తేల్చిచెప్పింది. దానిని తమపై యుద్ధంగా భావిస్తామని పేర్కొంది. ప్యాంగ్యాంగ్ వ్యూహాత్మక పరీక్షలకు వ్యతిరేకంగా అమెరికా సైన్యం చేపట్టే చర్యలను యుద్ధ ప్రకటనగా భావిస్తామని తెలిపింది.

ముచ్చటగా మూడోసారి

(మొదటిపేజీ తరువాయి)

జిన్‌పింగ్‌కు అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ చైనా పార్లమెంట్ శుక్రవారం ఆమోదముద్ర వేసింది. దీంతో డ్రాగన్ దేశానికి ఆయన జీవితకాల అధినాయకుడిగా ఉండేందుకు మార్గం లభించినట్లైంది. గతేడాది అక్టోబరులో జరిగిన కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా (సీపీసీ) కాంగ్రెస్ సమావేశాల్లో.. 69 ఏళ్ల జిన్‌పింగ్‌ను మరోసారి పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న విషయం తెలిసిందే. దీంతో సీపీసీ వ్యవస్థాపకుడు మావో తర్వాత మూడోసారి పార్టీ పగ్గాలు అందుకున్న తొలి నేతగా జిన్పింగ్ ఘనత సాధించారు. సీపీసీలో ఆయనకు పార్టీ బాధ్యతలు అప్పగించడంతో.. మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. సాధారణంగా సీపీసీ నిర్ణయాలనే యాంత్రికంగా అమలు చేస్తూ 'రబ్బర్ స్టాంప్ పార్లమెంట్'గా పేరొందిన నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ (చైనా పార్లమెంట్).. జిన్‌పింగ్‌ను మూడోసారి అధ్యక్షుడిగా శుక్రవారం ఎన్నుకుంది. మొత్తం 2,950 మందికి పైగా సభ్యులు ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక తర్వాత.. జిన్పింగ్ రాజ్యాంగంపై ప్రమాణం చేసి బాధ్యతలు చేపట్టారు. ఇక జిన్‌పింగ్ అత్యంత సన్నిహితుడు హన్ ఝెంగ్‌ను దేశ ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు.

అధికారాలన్నీ జిన్‌పింగ్ చేతుల్లోనే..

మరోవైపు, ప్రపంచంలోనే అతిపెద్ద సైన్యంగా గుర్తింపు తెచ్చుకున్న చైనా సాయుధ దళాలకు (పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ) అధిష్ఠానమైన కేంద్ర మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌గానూ జిన్‌పింగ్‌నే ఎన్నుకుంటూ నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్ నేడు తీర్మానించింది. దీంతో అధికారాలన్నీ మళ్లీ జిన్పింగ్ చేతుల్లోకే వెళ్లాయి. పార్టీ ప్రధాన కార్యదర్శిగా, దేశాధ్యక్షుడిగా, మిలిటరీ కమిషన్ ఛైర్మన్‌గా చైనాలోని మూడు అధికార కేంద్రాలకు ఆయన నాయకుడిగా కొనసాగనున్నారు. దీంతో ఇక, జిన్‌పింగ్ జీవితకాలం అధికారంలో ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఢిల్లీలో కాదు.. ప్రగతిభవన్ ముందు ధర్నా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

మహిళా రిజర్వే షన్ బిల్లును ప్రవేశపెడితే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. ఈ విషయాన్ని ప్రతిఒక్కరు గమనించాలి. తెలంగాణ కేబినెట్లో 3 శాతం కూడా మహిళా మంత్రులు లేరు. మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలంటూ ఇవాళ ఎమ్మెల్సీ కవిత, భారాస నేతలు దిల్లీలో ధర్నాకు దిగారు. ఇలాంటి పరిస్థితుల్లో కవిత.. ముందు సీఎం కేసీఆర్ను ప్రశ్నించాలి. దిల్లీలో కాదు.. తెలంగాణలో ఉన్న ప్రగతిభవన్ ముందు ధర్నా చేయాలి. అప్పుడే ప్రజలు గుర్తించేందుకు అవకాశం ఉంటుంది'' అని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.

అశేష భక్తజనం మధ్య నేత్రపర్వంగా ఆది దంపతుల కల్యాణం

(మొదటిపేజీ తరువాయి)

ఆలయం తరపున ఈవో కృష్ణప్రసాద్ దంపతులు, వేములవాడ మున్సిపల్ తరపున చైర్పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్లు ఆదిదంపతులకు పట్టువస్త్రాలు సమర్పించారు. గోపన్న గారి వసంత్–సరిత దంపతులు కన్యాదాతగా వ్యవహ రించారు. సుమారు 50 వేల మందికిపైగా భక్తులు శివపా ర్వతులు తరలివచ్చి ఆదిదంపతుల కల్యాణాన్ని కనులా రా వీక్షించి తరించారు. కల్యాణం జరుగుతున్నం తసేపు శివపార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటూ వారి భక్తిని చాటుకున్నారు. పరస్పరం జిలుకర బెల్లాన్ని ఉంచుకుని దేవుడికి సమర్పితులయ్యారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా అష్టావధాని తిగుళ్ళ శ్రీహరిశర్మ వ్యవహరించారు.

మహిళా రిజర్వేషన్ సాధించే వరకు విశ్రమించం

(మొదటిపేజీ తరువాయి)

అవకాశంలోనూ సగం కావాలంటూ ఈ సందర్భంగా ఆమె వ్యాఖ్యానించారు. ''భారత సంస్కృతిలో మహిళకు పెద్ద పీట వేశారు. అమ్మానాన్న అంటాం.. అందులో అమ్మ శబ్దమే ముందు ఉంటుంది. రాజకీయాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ బిల్లు చాలా రోజులుగా పెండింగ్‌లో ఉంది. 1996లో అప్పటి ప్రధాని దేవెగౌడ హయాంలో బిల్లు పెట్టినా అది ఇంకా చట్టం కాలేదు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సంపూర్ణ మెజారిటీ ఉంది. ఈ బిల్లు విషయంలో బీజేపీ ముందుకొస్తే అన్ని పార్టీలు మద్దతు ఇస్తాయి. మహిళా రిజర్వేషన్ సాధించేవరకు విశ్రమించేది లేదు'' అని కవిత అన్నారు.దీక్షకు వివిధ రాజకీయపక్షాల నేతలు మద్దతు తెలిపారు. దీక్షకు సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, బీఆర్ఎస్‌కు చెందిన మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, వెంకటేశ్ నేత, ఎమ్మెల్యే పద్మాదేవందర్ రెడ్డితో పాటు పెద్ద ఎత్తున మహిళా నేతలు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీతారాం ఏచూరి మాట్లాడుతూ.. మహిళా బిల్లుపై 30 ఏళ్లుగా చర్చ జరుగుతోందని చెప్పారు. మహిళలకు భాగస్వామ్యం లేకపోతే ఎలాంటి వ్యవస్థా మనుగడ సాగించలేదన్నారు. ''ఒకసారి బిల్లు తీసుకొచ్చాం.. కానీ అది సగంలోనే నిలిచిపోయింది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు తీసుకురావాలి. పంచాయతీల్లో రిజర్వేషన్ అమలు చేస్తున్నప్పుడు.. చట్ట సభల్లో ఎందుకు అమలులోకి తీసుకు రావడం లేదు? కవిత దీక్ష, ఉద్యమానికి పూర్తి మద్దతుగా నిలుస్తాం'' అని సీతారాం ఏచూరి అన్నారు.

యాదగిరిగుట్టలో అంగరంగ వైభవంగా లక్ష్మీనృసింహుడి కల్యాణోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

చేసి కల్యాణ తంతును జరిపారు. విశ్వక్సేనారాధన, స్వస్తివాచనం కార్యక్రమాలతో కల్యాణాన్ని ప్రారంభించారు. తెల్లవారుజామున స్వయంభూ నరసింహుడి ఆలయం తెరిచిన అర్చకులు స్వామి, అమ్మవార్లకు సుప్రభాత సేవను నిర్వహించారు. స్వామివారికి తిరువారాధన, బాలబోగం చేపట్టారు. అనంతరం పాలు పెరుగు, పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో నిజాభిషేకం జరిపి భక్తులకు నిజరూప దర్శనం కల్పించారు. అనంతరం సుహ్రహ్మనామార్చనలు, నిత్యారాధనలు సాగాయి. పలు ధపాలుగా సాగిన సువర్ణ పుష్పార్చనలో భక్తులు పా

తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల క్యాలండర్ ఆవిష్కరణ

జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి,మార్చి10(మనంప్రతినిధి)జిల్లాలోని నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర కుమార్ దీపక్‌తో కలిసి శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా టీఎన్జిఓ అధ్యక్షుడు బొంకూరి శంకర్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ పరశురాంగౌడ్,జిల్లా కార్యదర్శి దుర్గం రాజయ్య, సహాధ్యక్షులు జంపయ్య, కోశాధికారి అఫ్రోజ్‌ఖాన్, పబ్లిసిటి సెక్రటరీ ఆడెపు హనుమంతు,ఆర్గనైజింగ్ సెక్రటరీ జక్కుల తిరుపతి, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్ చర్లపల్లి జైలుకు వెళ్లడం తప్పదు

మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య...

నర్మెట్ట, మార్చి 10, మనం న్యూస్ : కుటుంబ పాలన కుంభకోణాలు తప్ప 9 ఏళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రానికి చేసింది ఏమీ లేదని కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో చోటు చేసుకున్న అవకతవకలతో చర్లపల్లి వెళ్లడం ఖాయమనిమాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య అన్నారు. హాత్‌సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా బొమ్మకూరు రిజర్వాయర్ నుండి గండిరామారం వరకు శుక్రవారం చేపట్టిన పాదయాత్ర అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు లక్ష కోట్లు వెచ్చించి కాళేశ్వరం నిర్మాణం చేపట్టిన గోదారి జలాలు సముద్రం పాలు తప్ప నేడు రిజర్వాయర్లలో చుక్క నీరు లేక వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అందక వందల ఎకరాల పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు ఆర్భాటంగా తలపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఋణమాఫీ, దళిత బంధు సంగతి ఏంటో చెప్పాలని బాతాలు కొడుతూ ఫామ్ హౌస్ లో కుంభకర్ణుని నిద్ర తప్ప పిలిస్తే చర్చలకు వచ్చింది లేదని ఎద్దేవ చేశారు ధాన్యం కొనుగోలులో అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తేమ శాతం ఎక్కువగా చూపించి రైతులను నిలువు దోపిడీ చేసిన మిల్లర్లతో కుమ్మక్కైన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటుందని ఇది రైతు దోపిడీ కాదా అన్నారు నేడోమాపు లిక్కర్ స్కామ్ లో ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లడం తప్పదని అనంతరం కేసీఆర్ వంతే అని అన్నారు కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన రిజర్వాయర్లు తప్ప భూసేకరణలో విఫలమైన కేసీఆర్ ప్రభుత్వం ఓపెన్ కెనాల్స్ నిర్మాణాలు చేయలేకపోయిందని తెలిపారు బడుగు బలహీన వర్గాల అభివద్ధికి పాటుపడింది రాష్ట్రాన్ని దేశాన్ని అభివద్ధి పథంలో నిలిపింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ కు ప్రజలు సరైన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు జంగిటి అంజయ్య, నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, ఓబిసి ప్రెసిడెంట్ ప్రవీణ్, మహిళా విభాగం అధ్యక్షురాలు బుడికే ఇందిరా, మాజీ కౌన్సిలర్ జనగామ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధుల యాదయ్య, నియోజకవర్గ యూత్ ఇంచార్జి యాట క్రాంతి కుమార్, జనగామ టౌన్ యూత్ అధ్యక్షుడు మజీద్, సీనియర్ నాయకులు సరాబు మధు, కూకట్ల చంద్రమౌళి, బండి అశోక్, కనిబోయిన రామకష్ణ, ప్రజ్ఞాపూర్ శ్రీధర్, చెవుల పరశురాములు, చెవుల రాజు తదితరులు పాల్గొన్నారు

నాగులమ్మ రాకతో నిండు జాతర మహాఘట్టం

వేలాదిమంది భక్తులు మొక్కులు చెల్లింపు

నాగులమ్మ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ విప్ రేగా

మంగపేట, మార్చి 10, మనం న్యూస్ : ములుగు జిల్లా మంగపేట మండలం లక్ష్మి నర్సాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ నాగులమ్మ మహా జాతర మూడవ రోజు శుక్రవారం గోండోరె గుట్ట నుండి శ్రీ నాగులమ్మ తల్లి రాకతో మహాజాతర ముఖ్య ఘట్టం పూర్తి అయింది. తెల్లవారు జామున పాలమాకు ఒర్రె సమీపంలో ఉన్న వన దేవతను పూజారులు వడ్డెలు ఎర్ర మ్మ తొగు గుండా రమణక్కపేట మీదుగా రాజుపేట బస్ స్టాండ్ సెంటర్ వద్దకు తీసుకు వచ్చి గండోరె గుట్ట వద్ద మణి రూపంలో ఉన్న శ్రీ నాగులమ్మ అమ్మ వారికి పూజారులు వడ్డెలు ప్రత్యేక పూజలు చేశారు. వాగోడ్డు గూడెం మీదుగా రాజుపేట సెంటర్ కు తీసుకొని వచ్చి ఆదివాసీ సంప్రదాయ బద్ధంగా ఎదుర్కోలు ఉత్సవాన్ని జరిపారు. శ్రీ నాగులమ్మ తల్లిని వన దేవతను గద్దెల మీద ప్రతిష్టించారు. నాగులమ్మ దేవతను ప్రభుత్వ విప్ రేగా దర్శించుకున్నారు. సాయంత్రం చుంచుపల్లిలో కొమరం వారి ఇంటి నుండి అడారాలను శ్రీ నాగులమ్మ ఆలయం వద్దకు తీసుకొని వచ్చి గద్దెల మీద నిలిపారు. శ్రీ నాగులమ్మ అమ్మ వారి కళ్యాణంను 12.15 గంటలకు శ్రీ నాగులమ్మ పగిడిద్ద రాజుల కళ్యాణం అంగరంగ వైభవం పూజారులు జరిపించారు. శ్రీ నాగులమ్మ ఉపాసకులు బాడిశ రామకష్ణ స్వామిజీ లోక కళ్యాణం కోసం 1:30 గంట లకు అగ్ని గుండంలో నడిచారు. జాతరలో ఫోక్ డ్యాన్సర్ జానులిరి పాట లు, డ్యాన్స్ లు సాంసతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాటితో పాటు ఆదివాసీ సాంసతిక నత్యలు జాతరకు వచ్చిన వారిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామకష్ణ స్వామి, బాడిశ నాగరమేష్, పూజారులు బాడిశ నవీన్, కొమరం ధనలక్ష్మి, కొమరం పాపారావు, ఇర్ప నాగ లక్ష్మి, వడ్డెలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, ఈసం సమ్మక్క,కట్టం సమ్మక్క, ముయబోయిన శివ, కుర్సం నరేష్, కారం రాజేష్, సోడి శివ నాగేశ్వరి, చౌలం భవాని, కుర్సం హేమలత, కారం రమాదేవి, మడకం సుప్రజ పేరాంటాల్లు కుర్సం సీతక్క, కొర్స సమ్మక్క , కారం సుభలక్ష్మి, కుల పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, కొమరం మాధవ రావు, కోర్స నర్సింగ రావు, మడకం రాజేశ్వర్ రావు, శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు పలువురు ప్రజాప్రతినిధులు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

బెల్టు షాపులతో బెంబేలెత్తుతున్న జనం

- వీధి వీధికో బెల్టు షాప్
- గ్రామాలలో రాజమేలుతున్నా బెల్ట్ షాపులు
- వేకువజామునే మద్యం కోడైకూస్తుంది
- ముత్తలో మునుగుతున్న యువత

మంథని,మార్చి 10 మనం న్యూస్ : మంథని పట్టణ ప్రాంతంతో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుంది. చాప కింద నీరు వలే యువత భవిష్యత్తు మత్తులోకి వెళుతుంది. వీధి వీధికో బెల్ట్ షాపు ఏర్పాటు చేయడంతో భవిష్యత్తు భావి యువత జీవితం అంధకారంలోకి వెళ్తుంది. పోటీపడి మరి బెల్ షాపులు ప్రారంభించడం జరుగుతుంది. గ్రామాల్లో బహిరంగంగా వేలంపాట ద్వారా బెల్ట్ షాపులు చేజిక్కించుకున్న బెల్ట్ షాపుల యజమానులు మద్యం ప్రియుల నుండి అందిన కాడికి దోచుకుంటున్నారు. బెల్ట్ షాపులలో అధిక ధరకు మద్యం అమ్మడం,వంటి కార్యక్రమాలు గ్రామీణం లో కోకోల్లోలుగా జరుగుతున్నప్పటికి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.బెల్ట్ షాపులపై కొరడా జూలుపించాల్సిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంలో గ్రామాలలో బెల్ట్ షాపులు రాజ్యమేలుతున్నాయి. అధిక ధరకు మద్యం విక్రయించడం ద్వారా అప్పుచేసి మరి యువత మద్యం కొనుగోలు చేయడం ద్వారా,యువత మానసికంగా ఆర్థికంగా చాలా ఇబ్బందుల పాలవుతున్నారు. పొద్దు మాపు,పగలు,రాత్రి అనే తేడా లేకుండా 24 గంటలు బెల్ట్ షాపులు నడవడం వల్ల బెల్టు షాపులలో మద్యం లభిచడంతో గ్రామాలలో వేకువ జామునే మద్యం కోడై కూస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మేలుకొని బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాల్సిందిగా సగటు యువత కోరుతుంది. మంథని పట్టణంలోని పలు మద్యం షాపుల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా మద్యం వ్యాపారులు ఎమ్మార్పీ ధరకు మద్యం విక్రయించకుండా అధిక ధరలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు ఇప్పటికైనా స్పందించి నకిలీ మద్యం విక్కీ విక్రయాలపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మన ఊరు- మన బడి పనుల పురోగతిని తనిఖీ చేసిన కలెక్టర్

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్

వైరా, మార్చి 10 (మనం న్యూస్) : మన ఊరు- మన బడి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. వైరా జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, మండల

ప్రాథమిక పాఠశాల, తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయం, బాలికల జూనియర్ కళాశాలల్లో రూ.65 లక్షలతో జరుగుతున్న అభివృద్ధి పనులు, అదనపు గదుల నిర్మాణం, కిచెన్ షెడ్, టాయిలెట్స్, ఫ్లోరింగ్, కాంపౌండ్వాలు, త్రాగునీరు, సంపు, వైరింగ్ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం కలెక్టర్ వైరా మండల కేంద్రంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించారు. నిర్మాణ పనులు ముమ్మరం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం ఇండోర్ స్టేడియం అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పర్యటన

సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగశేషు, పంచాయితీ రాజ్ ఇఇ కెవికె. శ్రీనివాస్, వైరా మునిసిపల్ ఇంచార్జి కమీషనర్ అనిత, తహసీల్దార్ అరుణ, డి.ఇ. నవీన్, మండల ఎడ్యుకేషనల్ అధికారి వెంకటేశ్వర్లు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు శిభిరాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

వైరా మండల కేంద్రం రాజీవ్ విద్యామిషన్లో ఏర్పాటు చేసిన కంటివెలుగు వైద్య శిభిరాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మిక తణిఖీ చేశారు. కంటి వెలుగు కేంద్రంలో రోజువారి నిర్వహిస్తున్న పరీక్షలు, అందిస్తున్న కళ్ళజోళ్ల వివరాలను, ప్రిస్క్రిప్షన్ కళ్ళజోళ్ళ ఇండెంట్లను కలెక్టర్ పరిశీలించారు. కంటి వెలుగు కేంద్రానికి 506

కళ్ళజోళ్లు రావడం జరిగిందని, పరీక్షలు నిర్వహించి కళ్ళజోళ్లు పంపిణీ చేయడం జరుగుతుందని, అవసరమైన వారికి ప్రిస్క్రిప్షన్ కళ్ళజోళ్ళను ఇండెంట్ పెట్టడం జరిగిందని వైద్యులు వివరించారు. కేంద్రంలో జిల్లా కలెక్టర్ కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డ్భామాలతి, కంటి వెలుగు ఇంచార్జ్ శ్రీదర్, వైద్యులు ఉదయలక్ష్మి, మాదవి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేయకపోతే తెలంగాణ తరహాలో ఉద్యమించి సాధిస్తాం

- న్యూఢిల్లీలో కవిత నిరసన దీక్షకు నామ సంఘీభావం
- రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలి
- మాటలు కాదు చేతల్లో చేసి చూపించాలి
- కవిత నిరసన దీక్షలో కేంద్రంపై బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మండిపాటు

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో) : ఇప్పటికైనా మోదీ ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ లోక్ సభ సెషన్ లోనే ప్రవేశపెట్టి, ఆమోదించాలని, లేకుంటే తెలంగాణ తరహాలో పోరాడి మేమే సాధించుకు తీరుతామని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. బిల్లును పార్లమెంట్లో ఆమోదించేంత వరకు కేంద్రాన్ని వదిలే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి, ఆమోదించాలనే డిమాండ్ తో శుక్రవారం భారత జాగృతి సంస్థ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద కల్వకుంట్ల కవిత చేపట్టిన నిరసన దీక్షకు మద్దతుగా నామ దీక్షలో కూర్చుని, సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా మహిళా రిజర్వేషన్ బిల్లు పెండింగ్ లో ఉందన్నారు. బిల్లు పాస్ అయితే చట్ట సభల్లోకి మహిళలు పెద్ద ఎత్తున అడుగు పెట్టి, ప్రజా సమస్యలపై ఎక్కువ స్థాయిలో తమ వాణి వినిపించడానికి అవకాశం ఉంటుందన్నారు. కానీ కేంద్ర సర్కార్ బిల్లు అమోదించకుండా నిర్లక్ష్యవైఖరిని అవలంభిస్తూ కావాలనే కాలయాపన చేస్తుందన్నారు. 16లో లోక్ సభలో ఈ బిల్లు కోసం కేంద్రంపై వత్తిడి తీసుకురావడం జరిగిందని, 17వ లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలమంతా మాట్లాడం జరిగిందని చెప్పారు. పార్లమెంటరీ నాయకులు మీటింగ్ లో కూడా ఈ విషయమై ప్రస్తావించడం జరిగిందని తెలిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే మహిళా బిల్లును ఆమోదించి, మహిళలకు సపోర్టుగా నిలవాలని, లేకుంటే చరిత్రలో మహిళా వ్యతిరేకులుగా నిలిచిపోతారని నామ పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం మాటలు తప్ప చేతల్లో చేసి చూపించడం లేదని మండిపడ్డారు. అందుకే కవిత తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చి నిరసన దీక్షకు కూర్చొవాల్సి వచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏ విధంగానైతే రోడ్ల మీదకు వచ్చి పోరాడి సాధించుకున్నామో అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లును కూడా సాధించుకుంటామని నామ పేర్కొన్నారు. మహిళలంతా సమైఖ్యమై బీజేపీపై పోరాడేందుకు ఇదే మంచి సమయం, అవకాశం అన్నారు. 2014 ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లపై బీజేపీ మాట ఇచ్చి తప్పిందని, 2019 ఎన్నికల్లోనూ మళ్ళీ మాట మార్చారని నామ ధ్వజమెత్తారు. రాజ్యసభ ఆమోదించినా కేంద్రం ఎందుకు ఇన్నేళ్లు బిల్లును పెండింగ్లో పెట్టిందని నామ ప్రశ్నించారు. ప్రపంచాన్ని గమనిస్తే ఆస్ట్రేలియా పార్లమెంట్లో 30 శాతం, సౌతాఫ్రికాలో 42, స్వీడన్ 47, చైనా 25, నేపాల్ 32, యూకే 32 శాతానికి పైగా మహిళా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉంటే భారతదేశంలో కేవలం 11 శాతం మంది మహిళలు మాత్రమే చట్ట సభల్లో ప్రాతినిధ్యం ఉందని నామ గుర్తు చేశారు. కవిత చేసే పోరాటానికి అండగా ఉండి, రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నామ స్పష్టం చేశారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంటరీ నేత కే.కేశవరావు కూడా పాల్గొని మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులవి మతి భ్రమించిన మాటలు

- గంగులకు చార్జిషీటు కాదు.. ఆయన చేసిన అభివృద్ధికి అవార్డునివ్వాలి

-కరీంనగర్ మేయర్ సునీల్ రావు

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్): కరీంనగర్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కాంగ్రెస్ నాయకులు మతి భ్రమించిన వ్యాఖ్యలు చేశారని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు విమర్శించారు. కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకువెళ్తూ, దేశంలోనే ప్రత్యేకతను సాధించిందని, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రజలు రాష్ట్రంలో జరుగుతోన్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ఇవేమీ కళ్లకు కనిపించని కాంగ్రెస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు అర్థం లేని వ్యాఖ్యలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కరీంనగర్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల మోచేతి నీళ్లు తాగి, స్వప్రయోజనాల కోసం తెలంగాణ ప్రాంతానికి తీరని ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్ నాయకులదని విమర్శించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ చేసిన పోరాటం, ఇప్పుడు బంగారు తెలంగాణ కోసం ఆయన చేస్తోన్న కృషి ప్రజలకు తెలుసని, కాంగ్రెస్ నాయకుల తీరు, వారి కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తుపాకులు పట్టుకుని తిరిగే రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించే నైతికత లేదని సునీల్‌రావు వ్యాఖ్యానించారు. తెచ్చింది తామే అని ప్రకటించుకోవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హయాంలో కరీంనగర్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ప్రజలను మభ్య పెట్టి మిడ్ మానేరు ప్రాజెక్టు మట్టి పనులు చేసి, ప్రాణహిత చేవేళ్ళ ప్రాజెక్టు పనుల కాంట్రాక్టులతో అడ్వాన్సుల పేరిట వందల కోట్ల రూపాయలు అవినీతి చేసింది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన చిల్లర పనులకు ఆశపడి నోరు మెదపకుండ కూర్చున్నది కాంగ్రెస్ పార్టీ నాయకులని నిప్పులు చెరిగారు. జీవన్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ కరీంనగర్ అభివృద్ధి కోసం చేసిందేమి లేదని, శ్రీధర్ బాబు మంత్రిగా ఉండి ఎల్లంపల్లి ప్రాజెక్టు కు తండ్రి పేరు పెట్టి, కరీంనగర్ బస్టాండ్ చౌరస్తాలో తండ్రి విగ్రహం ఏర్పాటు చేశారు తప్పా జిల్లా అభివృద్ధి కోసం ఈ నాయకులు ఒరగబెట్టింది ఏమీ లేదని సునీల్ రావు విమర్శించారు. కరీంనగర్ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి గంగుల కమలాకర్ కు చార్జ్ షీట్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి లాంటి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదం అన్నారు. చార్జ్ షీట్ అంటే తెలియని రేవంత్ రెడ్డి దాని గురించి మాట్లాడటం చాలా విడ్డూరమన్నారు. కరీంనగర్ అభివృద్ధి విషయంలో మంత్రి గంగుల కమలాకర్ కు ఇవ్వాల్సింది చార్జ్ షీట్ కాదని, అవార్డు ఇవ్వాలని ఆ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలుసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణం చేసిన విశ్రాంతి భవనం చూస్తే చాలని అదే కరీంనగర్ అభివృద్ధి కి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ పాలిత ప్రాంతాల్లో ఉన్నాయా స్పష్టం చేయాలన్నారు. ఆనాడు వినోద్ కుమార్ ప్రతి పార్టీ నాయకుల ఇంటి గడప తొక్కి ప్రత్యేక తెలంగాణ కోసం కృషి చేసిన గొప్పనాయకులన్నారు.. బిఆర్ఎస్ పార్టీ పై గంగుల కమలాకర్, వినోద కుమార్ ల పై విమర్శ లు చేసే నైతిక హక్కు రేవంత్ రెడ్డి కి గాని కాంగ్రెస్ పార్టీ నాయకులకు గానీ లేదని నిప్పులు చెరిగారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మరని, మరో సారి తెలంగాణ రాష్ట్రం లో బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు.

అది గరీబోళ్ల గడ్డ- ఇక కలెక్టరేట్ అడ్డ

- పేదల నివాసాల మధ్య సమీకత భవనం
- ఏజే మిల్లు గ్రౌండ్లో 27 ఎకరాల సువిశాల స్థలం..
- త్వరలో ప్రారంభం కానున్న భవన నిర్మాణ పనులు
- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులు..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారం..
- ఎమ్మెల్యేలు అరూరి, పెద్ది, చల్లా తోడ్పాటు..
- ఏజే మిల్లు మాజీ కార్మికుల సహకారం మరువలేనిది
- వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- సీఎం కేసీఆర్ కు బొకే ఇచ్చి ధన్యవాదాలు తెలిపిన నరేందర్
- మంత్రి ఎర్రబెల్లితో బొకే ఇచ్చి సంతోషాన్ని పంచుకున్న నన్నపునేని



వరంగల్, మార్చి 10, మనం ప్రతినిధి : ఇప్పటి వరకు గరీబోళ్ల గడ్డగా ఉన్న ప్రాంతం ఇక కలెక్టరేట్ అడ్డాగా మారనున్నదని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆశీస్సులతో, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంపూర్ణ సహకారంతో వరంగల్ జిల్లా అధునాతన సమీకత కలెక్టరేట్ భవనం పేదల నివాసాల మధ్య నిర్మాణానికి మార్గం సుగమమైందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సంతోషం వ్యక్తం చేశారు. వరంగల్ ప్రాంతాన్ని ఒక జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు పరిపాలన భవన నిర్మాణాల మంజూరుకు ఇతోధిక తోడ్పాటునందించిన సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ను జిల్లా ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని చెప్పారు. మొత్తం ఈ ప్రక్రియలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎంతో సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తోడ్పాటు, ఏజే మిల్లు కార్మికుల సహకారం మరువలేనిదని చెప్పారు. 27.08 ఎకరాల సువిశాల స్థలాన్ని రెవెన్యూ శాఖకు అప్పగించాలని చేనేత జౌళి శాఖకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు గురువారం జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఈ మొత్తం వ్యవహారానికి సంబంధించి గత కొంత కాలంగా జరిగిన కషిని శుక్రవారం వివరించారు.

పట్టుదలతో ప్రయత్నం సఫలం.....

జిల్లాల పునర్విభజనతో వరంగల్ సమీకత జిల్లా కార్యాలయాల సముదాయం ఇక్కడి నర్సంపేట రోడ్డులోని లక్ష్మీపురం, ఖిలా వరంగల్ రెవెన్యూ శివారులోని ఆజంజాహి మిల్స్ స్థలంలో నిర్మించాలనే ప్రతిపాదన తొలుత సిద్ధమైందని ఎమ్మెల్యే నరేందర్ చెప్పారు. దీనికి జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సుముఖత తెలపడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, తనతో పాటు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో సీఎం కేసీఆర్‌ను కలిసి వివరించినట్లు నరేందర్ తెలిపారు. సీఎం ఆమోదంతో ఆజంజాహి మిల్స్ భూముల్లో నుంచి 6.16 ఎకరాలను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2021 డిసెంబర్ 12 న ఉత్తర్వులు జారీ చేసిందని, ఇక్కడే చేనేత, జౌళి శాఖ కార్యాలయం, చేనేత కార్యకలాపాలు, శిక్షణ కేంద్రం ఏర్పాటు, గోడౌన్ సహా సొంతంగా టీఎస్‌సీఓ షోరూం నిర్మాణం, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు బోర్డింగ్, లాడ్జింగ్ సౌకర్యం కల్పించడానికి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, అపెరల్ ఎక్స్‌పోర్టు పార్క్స్ కమిషనర్ లేఖ మేరకు ప్రభుత్వం 2.32 ఎకరాలను కేటాయించిందని చెప్పారు. నుంచి 9.08 ఎకరాలను ప్రభుత్వం రెవెన్యూ శాఖకు అప్పగించిందని, 6.16 ఎకరాల స్థలంలో కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ పనులు చేపట్టేందుకు కసరత్తు కూడా మొదలైందన్నారు. దీనిపై మంత్రి ఎర్రబెల్లి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులతో మాట్లాడారని, డిజైన్ తయారీపై సూచనలు చేశారని, అధికారులు రూపొందించిన మ్యాప్‌ను కూడా పరిశీలించారన్నారు. ఈ క్రమంలో ఆజంజాహి మిల్స్ మాజీ ఉద్యోగులు సుప్రీంకోర్టును ఆశ్రయించారని, వాదనలు, ప్రతివాదనల అనంతరం సుప్రీంకోర్టు కొద్దిరోజుల క్రితం తుది తీర్పు వెలువరించినట్లు ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు.

కుడా వెంచర్లలో ప్లాట్లు .....

ఏజే మిల్లు మాజీ ఉద్యోగులకు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అభివద్ధి చేసిన స్థలంలో ప్లాట్లను కేటాయించాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఇచ్చిందని, మూడు నెలల్లో మొత్తం ప్రక్రియను పూర్తి చేయాలని నిర్దేశించిందని ఎమ్మ

ఆత్మకూరులో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సుడిగాలి పర్యటన

- గ్రామంలో రూ 1 కోటి 80 లక్షలతో చేపట్టిన కాల్వ నిర్మాణ పనుల పరిశీలన
- గ్రామ అభివద్ధికి సహకరిస్తున్న ప్రజలకు కతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

హనుమకొండ (ఆత్మకూరు), మార్చి 10, మనం న్యూస్ : ఆత్మకూరు మండల కేంద్రంలో స్థానిక శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శుక్రవారం ఉదయం సుడిగాలి పర్యటన చేశారు. మొదటగా ప్రారంభించిన కాలువ నుండి బ్రాహ్మణపల్లి రోడ్డు వరకు కాలినడకన నడుస్తూ కాల్వ నిర్మాణ పనులను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ కాలువలో డ్రైనేజ్ వాటర్ (మురికి నీరు) చేరకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. కాలువపై నడుస్తూ గ్రామస్థులతో మాట్లాడుతూ సమాచారమును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని దశాబ్దాల కాలంగా ఈ కట్టుకాలువను పట్టించుకున్న నాధుడు లేదని, ఈరోజు సీఎం కేసీఆర్, మంత్రి దయాకర్ రావు చొరవతో కాలువ నిర్మాణానికి రూ 1 కోటి 80 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆత్మకూర్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంటే ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు అది చూసి ఓర్వలేక కొందరు కావాలనే అభివద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారన్నారు. ఎంతమంది మంది అడ్డుకున్నా ఆత్మకూరు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కాల్వ నిర్మాణం పూర్తయితే మరో 1000 ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుందన్నారు అంతే కాకుండా రాయణికుంట, బ్రాహ్మణపల్లి చెరువులలో నీరుకూడా చేరుతుందన్నారు. అలాగే రూ 1 కోటితో పాత బస్ స్టాన్డ్ నుండి పోచమ్మ గుడి, రజక వాడ వరకు సిసి రోడ్డు నిర్మాణం పూర్తిచేసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివద్ధిలో ముందంజలో ఉన్నాయని అన్నారు. ఇప్పటికే రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వం అందించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు గతంలోనే మంజూరు చేసినట్లు ఎమ్మెల్య్ గుర్తుచేశారు. అదేవిధంగా పేదల గహ నిర్మాణం కోసం ప్రభత్వం కీలక నిర్ణయం తీసుకొన్నది సీఎం కేసీఆర్ శాసనసభలో చెప్పినట్లుగానే సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకొనేందుకు ఆర్థిక స్థోమతలేని పేదల కోసం 'గహలక్ష్మి పథకం' ప్రారంభించాలని క్యాబినెట్ నిర్ణయించిందని తెలిపారు. ప్రస్తుతం డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాన్ని కొనసాగిస్తూనే గహలక్ష్మి పథకం కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ 3 లక్షల చొప్పున గ్రాంటుగా ఇవ్వాలని నిర్ణయించిందన్నారు. అర్హులందరికీ ఇండ్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వధువరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, మార్చి 10, మనం న్యూస్: వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు చెరుకు నారాయణ కుమారుడు సురేందర్ శ్రావణి వివాహం శుక్రవారం పాలకుర్తి సోమేశ్వర ఫంక్షన్ హాల్లో జరుపగా ఈ వివాహ వేడుకలో రాష్ట్రపంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తనయుడు ఎర్రబెల్లి ప్రేమ్‌చందర్ రావు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసి రంగు కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పూస మధు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 198వ రోజు అన్నదాన కార్యక్రమం

హనుమకొండ టౌన్, మార్చి 10, మనం న్యూస్ : యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హనుమకొండ ప్రాంతానికి చెందిన దండబోయిన మమత-సంతోష్ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా దండబోయిన సంతోష్ సహకారంతో అతిధి దివ్యాంగుల ఆశ్రమం రెడ్డి కాలనీ, హనుమకొండ లో ఉన్న చిన్నారులకు 198 వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కైలాసపు సంతోష్, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్ , గజ్జెల సుమన్, అలువల పథ్వి, మునిగాల రాంప్రసాద్, ఉప్పరపల్లి రాజ్ కుమార్, సజన, మండల భూపాల్, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెళ్ళి కార్తిక్ పాల్గొనడం జరిగింది.

నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ అనిమి రెడ్డి

రాయపర్తి, మార్చి 10, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేశాలు మేరకు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాదిగ పరిరక్షణ సమితి (టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేష్ కు చెందిన నూతన గహప్రవేశం కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపిపి జినుగు అనిమి రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

దుర్గా మాత ఆలయానికీ విరాళం

బచ్చన్నపేట, మార్చి 10, మనం న్యూస్ : శుక్రవారం మండలంలోని మన్‌సాన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన దుర్గమ్మ మాత ఆలయ నిర్మాణానికి పదకొండు వేల నూట పద కొండు (11,111/) రూపాయలను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప, మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, గ్రామ సర్పంచ్ పంజాల తార శ్రీదర్ గౌడ్, ఉప సర్పంచ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గీస సందీప్ లకు అందజేశారు. అనంతరం ఆ గ్రామ పెద్దలు మాట్లాడుతూ మా గ్రామ దుర్గమ్మ గుడికి విరాళంగా అందజేసిన బేజాడి బీరప్ప, మండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి లకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నర్సంపేట నియోజకవర్గ దళితులకు

ప్రత్యేకంగా పైలెట్ ప్రాజెక్టు ద్వారా పాడి గేదెల పథకం

- ఒక్కో యూనిట్‌కు 70 శాతం సబ్సిడీతో మొత్తం రూ.15 కోట్ల నిధుల మంజూరు
- మొత్తం 1000 యూనిట్లు ఒక్కో కుటుంబానికి రెండు పాడి గేదెలు
- వారం రోజుల్లో ధరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

వరంగల్, మార్చి 10, మనం ప్రతినిధి: నర్సంపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా దళితుల అభ్యున్నతి కోసం శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవ తీసుకొని నియోజకవర్గ వ్యాప్తంగా 1000 యూనిట్లను (ఒక్క యూనిట్ కు రూ 2 లక్షలతో రెండు గేదెలు) మొత్తం రూ 14 కోట్ల సబ్సిడీ నిధులను మంజూరు చేయించడం జరిగిందని, గతంలో కూడా నర్సంపేట నియోజకవర్గంలో 650 యూనిట్లను (ఒక్కో యూనిట్ కు నాలుగు గేదెల చొప్పున) నియోజకవర్గంలో మంజూరు చేయించి దళిత రైతులకు పంపిణీ చేయడం జరిగింది. విజయ డెయిరీ వారి గ్యారెంటీతో ఒక్కో యూనిట్ కి రైతులు రూ 60 వేల నగదును బ్యాంకు రుణం కింద ఒప్పందం కుదిరింది. లక్షా 40 వేల సబ్సిడీ పోను మిగతా 60 వేల రూపాయలను విజయ డెయిరీ వారికి పాలు పోసి బ్యాంక్ రుణం తీర్చే విధంగా, దళితుల పైన ఎలాంటి ఆర్థిక భారం పడకుండా, ఎలాంటి షూరిటీలు లేకుండా, భూమిలేని వారికి కూడా ఈ పథకం వర్తించే విధంగా రూపొందించామన్నారు. మరో వారం రోజుల్లో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కానుంది మండలాల వారిగా మంజూరైన 1000 యూనిట్ల వివరాలు తెలుపుతూ నెక్కొండ 200 యూనిట్లు, నల్లబెల్లి 150 యూనిట్లు, ఖానాపూర్ 100 యూనిట్లు, నర్సంపేట రూరల్ 150 యూనిట్లు, దుగ్గొండి 200 యూనిట్లు, నర్సంపేట టౌన్ 50 యూనిట్లు, చెన్నరావుపేట 150 యూనిట్లు, కావున నియోజకవర్గ దళితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తద్వారా ఆర్థికంగా అభివద్ధి చెందాలని ఎమ్మెల్యే కోరారు.

తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత

- అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్

జనగామ, ఫిబ్రవరి 10, మనం ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివద్ధికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ అధిక నిధుల కేటాయింపు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని గ్రామాలలో జరుగుతున్న అభివద్ధి పనులపై శుక్రవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జనగామ అదనపు కలెక్టర్ ప్రపులు దేశాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో జరుగుతున్న అభివద్ధిలో భాగంగానే పల్లె ప్రకతి వనం, మల్టీ లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్, తెలంగాణ క్రీడా ప్రాంగనాలు, నర్సరీలు, పల్లె ప్రకతి వనాలు, వైకుంఠ ,దామా లు, తదితర అభివద్ధి పనులను ప్రవేశ పెట్టిందని వాటి యొక్క మెయింటెనెన్స్ క్రమం తప్పకుండా చూసుకోవాల్సిన బాధ్యత స్థానిక సంస్థలపై బాధ్యత ఉందన్నారు గ్రామాల్లో మార్చి నెల చివరి నాటికి ఇంటి పన్నులు, నల్లా పన్నులు లక్ష్యం పూర్తి చేయాలని, గ్రామంలో ఎల్ఈడి బల్బులు బిగింపు పూర్తి చేయాలని అన్నారు తద్వారా గ్రామాల అభివద్ధి మరింత వేగంగా పుంజుకుంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామ్ రెడ్డి, డిపిఓ వసంత, డిఎల్పిఓలు, ఎంపీఓ లు, గ్రామ కార్యదర్శిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు టీపీటీఎఫ్ ప్రచారం

బచ్చన్నపేట, మార్చి 10, మనం న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం లోభాగంగా శుక్రవారం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన కొడవటూర్, కట్కూర్, కొన్నే, పోచన్న పేట, బచ్చన్నపేట మొదలగు పాటశాలల్లో టిపిటిఎఫ్ జనగాం జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి వినయ్ బాబుకు విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కుల కోసం ఉద్యమ గొంతుకై మీ పక్షాన శాసనమండలి లో పోరాడేందుకు అవకాశం ఇవ్వాలని, 11 ఉపా. ద్యాయ సంఘాలు, అధ్యాపక సంఘాలు, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, మాజీ టిఎస్పిఎసి చైర్మన్ ఘంటా చక్రపాణి, బీఎస్పీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గంటా చక్రపాణి, తెలంగాణ లెక్చరర్ ఫోరమ్ తదితర సంఘాలు బలప రుస్తూ మద్దతు ప్రకటించాయని తెలిపారు. మొదటి ప్రాధాన్యత 1 సీరియల్ నం. 5 కు ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌టిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎన్ ఎన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చన్నపేట మండల అధ్యక్షుడు మహ్మద్ అంకుషావలి, జిల్లా కార్యదర్శి ఆర్.యాదగిరి, మండల ప్రదాన కార్యదర్శి గుంటిపల్లి.శ్రీనివాస్ గారు, ఎం. అంబదాసు, జి రవిందర్ రెడ్డి, ఎం యాదగిరి, నరేష్, శ్రీరామ్, గిరీశం, సుభాష్ క్రిష్ణ మొహన్, జిల్లా బాధ్యులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారిని సావిత్రి పూలేకు ఘన నివాళులు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్



టేకుమట్ల,మార్చి 10, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. కెవిపిఎస్ అధ్యక్ష కార్యదర్శులు ఇసునం మహేందర్, గుర్రం దేవేందర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అట్టడుగు వర్గాల మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబట్లను బ్రాహ్మణవాద సంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా 1848 మే 12న దేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించి సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని దిశాలి సావిత్రిబాయి పూలే. కేవలం నాలుగు సంవత్సరాల లోనే గ్రామీణ ప్రాంతాలలో 20 పాఠశాలను ప్రారంభించి ఉచిత విద్యను అందించారు దేశంలోన మొదటి విద్య ఉద్యమను ప్రారంభించిన మొదటి మహిళ. మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్య పరచడానికి 1852లో మహిళా సేవ మండల్ అనే మహిళా సంఘాన్ని కూడా స్థాపించింది. లింగ సమస్యలకు తోడుగా కుల పితృ సౌమ్య వ్యవస్థకు అనిచి వేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధారికత కోసం ఈ సంస్థ కృషి చేసింది. మహిళా హక్కులే మానవ హక్కులను తొలి సారిగా నినాదించింది. అగ్రవర్ణ దురహంకరణపు కుల నిచ్చన మేట్ల వ్యవస్థను బాల్య వివాహాలకు మూఢనమ్మకాలకు సతీసహగమనానికి వ్యతిరేకంగా వితంతువు పునర్వివాహాల కొరకు అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. ఎంతోమంది అనాధ పిల్లలకు అన్నం పెట్టి హక్కున చేర్చుకున్నారు మహిళలకు రిజర్వేషన్ అవసరమని ఆ రోజే చెప్పిన వ్యక్తి వ్యక్తి వ్యక్తికి మధ్య వివక్ష ఉండకూడదని పోరాటం చేసిన మహనీయురాలు. కానీ ఈరోజు మహిళలకు రక్షణ లేకుండా పోయింది రోజురోజుకు హత్యలు హత్యాచారాలు నిరంతరం పెరిగిపోతున్నాయి. మహిళలకు చట్టసభలో రిజర్వేషన్లు ఇవ్వడం లేదు నేటి కేంద్ర ప్రభుత్వం స్త్రీలకు విద్య హక్కు అవసరం లేదని మనువాదం బోధిస్తున్నది మనువాదం బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ దళ్ వంటి సంస్థలు మనువాదాన్ని సపోర్ట్ చేస్తూ భారత రాజ్యాంగాన్ని తోసి వేసే ప్రయత్నం కొనసాగుతున్నాయి ఈ కేంద్ర ప్రభుత్వం మహిళా సాధికారత చెపుతూ మహిళ సభలు నిర్వహిస్తున్నది కానీ అధికారంలో ఉన్నప్పుడు 33% రిజర్వేషన్ ఎందుకు మహిళలకు చట్టాన్ని తీసుకురావడం లేదు దీన్ని బట్టి మనువాదాన్ని ముందుకు తీసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు దీన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించి భారత రాజ్యాంగం రక్షించు కోవాలని అందరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. సావిత్రిబాయి చేసినటువంటి సమాజ సేవలు మరువలేని వని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళ్యాణి, శివాని, భాగ్య, స్రవంతి, లావణ్య, నీలిమ, సుజాత, వసుంధర, శ్రీధర్, డివైఎఫ్ఐ నాయకులు ఆత్కూరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

మల్హార్‌లో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

- వినియోగదారులు సహకరించాలి
- కొయ్యూరు ఏఈ పల్లవేన సంపత్ యాదవ్

మల్హార్, మార్చి 10, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని కొయ్యూరు ఏఈ పల్లవేన సంపత్ యాదవ్ శుక్రవారం నాడు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ సంపత్ మాట్లాడుతూ కాటారం సబ్ స్టేషన్ పరిధిలో రెండవ శనివారం సందర్భంగా మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని కొయ్యూరు, వల్లెం కుంట, రుద్రారం, మల్లారం, పెద్దతుండ్ల, తాడిచర్ల గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. కావున మండలంలోని విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు. వినియోగదారులు ఆన్లైన్లో బిల్లులు చెల్లించాలని, వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆటో స్టాటర్లను వాడవద్దని కోరారు. ఎస్సీ, ఎస్టీ కులస్తులు తమ సర్టిఫికెట్లను విద్యుత్తు శాఖ కార్యాలయంలో అందించి విద్యుత్ సబ్సిడీని పొందాలని, విద్యుత్తును పొదుపుగా వాడాలని, తగిన రక్షణ చర్యలు పాటించాలని ఏఈ పల్లవేన సంపత్ యాదవ్ తెలిపారు.

ఘనంగా మహిళా ఉద్యోగులకు సన్మానం

మొగుళ్లపల్లి, మార్చ్ 10, మనం న్యూస్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎస్ జి టి యు (సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం) మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు శాగంటి శ్రీనివాస్ అధ్యక్షతన మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి వేల్పుల ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ యత్ర నార్యస్తు పూజ్యంతే- రమంతే తత్ర దేవతాః! అను ఆర్యోక్తిని గుర్తు చేస్తూ స్త్రీలు ఏ ప్రాంతంలో గౌరవించబడతారో ఆ ప్రాంతంలో దేవతలు నడయాడతారన్నారు. సమ సమాజ స్థాపనలో మహిళల పాత్ర అనిర్వచనీయమైనదని పేర్కొన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులైన మండల వైద్యాధికారి పోరండ్ల నాగరాణి, బి. వినోద ఎస్జిటి, ఎంపీపీఎస్ ఎల్లారెడ్డి పల్లె, బి. పద్మ ఎస్జిటి, ఎంపీపీఎస్ మొట్లపల్లి, డి. స్వర్ణలత ఎస్జిటి ఎంపీపీఎస్ వేములపల్లి,సిహెచ్ అర్చన ఎస్జిటి ఎంపీపీఎస్ ఇప్పలపల్లి, ఏ. శ్రీమతి ఎంపీపీఎస్ ఇసిపేట్ లను శాలువా కప్పి, మేమెంటో అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సామల రమేష్, వైద్య నరసింహ స్వామి,ఎస్ జి టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సదానందం,జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళవిజేందర్,ఉపాధ్యాయులు రాజు, రవీందర్, సురేందర్, పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్తు సరఫరా

- హర్షం వ్యక్తం చేసిన లబ్ధిదారులు

టేకుమట్ల, మార్చి 10, మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్శిళ్లపల్లి గ్రామంలో నిర్మించిన 50 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్తు కనెక్షన్లను ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ... భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతో 50 డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు విద్యుత్తు సరఫరా కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా నిర్మించి ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు, స్థానిక ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, టేకుమట్ల ఏఈ, లైన్మెన్, ఏనుగు తిరుమల లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు దాసారపు జితేందర్, రవి, సదానందం, అన్నా రెడ్డి, మొండయ్య, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మంగపేట, మార్చి10, మనం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత ''కంటి వెలుగు'' కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంగపేట రైతు సేవా సహకార సంఘం డైరెక్టర్ నర్రా శ్రీధర్ అన్నారు. మండలంలోని బోరునర్సాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగపేట పీహెచ్‌సి వైద్యాధికారి అల్లె నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు దీనిలో భాగంగానే ప్రజలు కంటి చూపు సమస్యలతో ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశ్యంతో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి కంటి చూపు తగ్గిన వారికి ఆపరేషన్ లు, అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాంబాబు, మైల జయరాం రెడ్డి, వైద్య ఆరోగ్య నిపుణులు, సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యాస దీపికలపై శ్రద్ధ వహించాలి

నర్మెట్ట, మార్చి 10, మనం న్యూస్ : ప్రభుత్వం అందించిన అభ్యాస దీపికల పై ప్రత్యేక శ్రద్ధ వహించి వెనుకబడిన విద్యార్థులను ఏ గ్రేడ్ లోకి తేవాలని తొలిమెట్టు రాష్ట్ర పరిశీలకు ఉపేందర్ రావు అన్నారు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు హనుమంతపూర్ పాఠశాలలను శుక్రవారం పరిశీలించిన ఆయన కార్యక్రమం వివరాలు పరిశీలించడంతో పాటు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారి సోమరాజు, మండల నోడల్ అధికారి ఈ వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు జానకి, స్వామ్యూల్, ఆనంద్, శ్రీహరి, బత్తుల నరేందర్, సమ్మయ్య, ఆంజనేయులు, సిఆర్పి దయాకర్ పాల్గొన్నారు.

14న జూలూరు పిఏసీస్ ఎదుట జరిగే ధర్నా జయప్రదం చేయండి

భూదాన్ పోచంపల్లి, మార్చి 10, (మనం న్యూస్): భుధాన్ పోచంపల్లి మండల పరిధిలోని జూలూరు గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ముందు జరిగే ఈనెల 14వ తేదీన జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు వారు మాట్లాడుతూ రైతాంగానికి అన్ని విధాలా ప్రభుత్వం నుండి సహకారం అందించడానికి తగిన సూచనలు సలహాలు చైతన్యం కల్పించడానికి నూతన వ్యవసాయ విధానాన్ని తెలియజేయడానికి ఏర్పాటుచేసిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం నేడు అవినీతికి మారిందని అన్నారు జూలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో రైతుల నుండి వచ్చిన వడ్డీలు చెల్లిస్తుంటే ఆ వడ్డీలను సొసైటీ ఖాతాలో జామ చేయలేదని రైతుల సొమ్మును యధావిధిగా ఖాతాలలో జామ చేయాలని వెంటనే సమస్యను పరిష్కరించి 44 లక్షల రూపాయలను వెంటనే రికవరీ చేయాలని అవకతవక లకు పాల్పడిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున ఈనెల 14 వ తేదీన జూలూరులో జరిగే కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాజయకులు కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మంచాల మధు , దాసరి రాజు బుగ్గ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా వీరెల్లి చంద్రశేఖర్

నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్): ఈ సందర్భంగా విరెల్లి చంద్రశేఖర్ మాట్లా డుతు నాపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ ఆదేశాలను కార్యక్రమాలను ప్రజలకు మేలు జరిగే విధంగా నేను చిత్తశుద్ధితో పనిచేస్తా మన్నారు. జాతీయ పార్టీ, రాష్ట్ర పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేసు కుంటూ అదేవిధంగా ప్రజాక్షేత్రంలో కేసీఆర్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ నరేంద్ర మోడీ గారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా పనిచేస్తాను . పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తనాని అన్నారు. నా యొక్క నియామకానికి కృషిచేసిన కేంద్ర మంత్రివర్యులు గౌరవ నీయులు శ్రీ జి కిషన్ రెడ్డి గారికి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లు ఇంద్రసేనారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమేందర్ రెడ్డి బంగారు శృతి గారికి దుగ్యాల ప్రదీప్ గారికి మాజీ శాసనమండలి నాయకులు శ్రీ ఎం రామచంద్ర రావు . జి మనోహర్ రెడ్డి గారికి ఆర్.ప్రదీప్ గారికి , ఎం.శ్రీనివాస్ గౌడ్ గారికి జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, గోలి మధుసూదన్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.

12న నల్గొండలో విశ్వకర్మ మహిళ పురస్కారాలు

చండూరు, మార్చి 10 (మనం న్యూస్): మార్చ్ 12 న ఆదివారం నల్లగొండలో జరిగే విశ్వకర్మ మహిళా పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా అఖిల భారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర సాంస్కృతిక ప్రధాన కార్యదర్శి,విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం మండల అధ్యక్షులు, నల్లగొండ జిల్లా విశ్వబ్రాహ్మణ సేవా సంఘం చండూరు మండల కన్వీనర్ మద్దోజు సుధీర్ బాబు కోరారు. మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన విశ్వకర్మ మహిళలకు నల్లగొండ విశ్వకర్మ భవన్ లో ఆత్మీయసత్కారము జరుగుతుందని,అధిక సంఖ్యలో మహిళలు విచ్చేయవలసిందిగా ఆయన కోరారు. చండూరు మండలం నుండి సామాజిక సేవ రంగంలో మద్దోజు రాగిణి, సాహిత్యము కళా రంగం లో రామగిరి శోభారాణి, వైద్యరంగంలో డాక్టర్ స్వాతి, విద్యారంగంలో కె. పద్మజ అధ్యాపకురాలు చండూరు డిగ్రీ కాలేజ్ లు ఎంపికయ్యారు. వీరికి మద్దోజు సుధీర్ బాబు అభినందనలు తెలియజేశారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

● సీఐ రామలింగారెడ్డి

హుజూర్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకొని భవిషత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని సీఐ రామలింగారెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రియదర్శిని జూనియర్, డీగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫేర్‌వల్ డే కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, ప్రియదర్శిని విద్యసంస్థల చైర్మన్ డా. పశ్య శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్ రెడ్డిలు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని దానిని గుర్తించి కష్టపడి సాధించుకోవాలన్నారు. చదువులతో పాటు సామాజిక సేవ కార్యక్రమాల్లో చేపట్టాలని, తల్లి దండ్రుల, అధ్యపకుల నమ్మకాని నిలబెట్టాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఈవ్ టిజింగ్ నేరమని కళాశాల్లో అందరూ ఎటువంటి కల్మషాలు లేకుండా క్రమశిక్షణతో చదువుకోవాలన్నారు. కళాశాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి బహుమతులందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినివిద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రియదర్శి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మట్టపల్లి రవిందర్, బాలసైదులు, అధ్యపకులు, విద్యార్థినివిద్యార్తులు పాల్గొన్నారు.

అయిల్‌పామ్ పంటలపై రైతులకు అవగాహన

జాజిరెడ్డిగూడెం, మార్చి 10, (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో శుక్రవారం అయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన కార్యక్రమంను హెచ్‌వో స్రవంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అయిల్ పంటపై రైతులు అధిక లాబాలు పొందవచ్చాన్నారు. ప్రభుత్వం రాయితీలు కూడా కల్పిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో సత్యం, పతాంజలి కంపెని ప్రతినిధులు ముత్యంరాజు, రైతు కోఆర్డినేటర్ రాముడు, వెంకటొరెడ్డి, శ్రీను, సోమిరెడ్డి, దర్మాజి, రైతులు పాల్గొన్నారు.

మత్మోనాదంపై పోరాటం చేయడమే సావిత్రిబాయి పూలేకి నివాళి

● 126వ వర్ధంతి సభలో తాటి వెంకటేశ్వరరావు

ఖమ్మం, మార్చి 10 (మనం న్యూస్): భారతదేశంలో మతోన్మాధ శక్తులు ప్రస్తుతపాలకులు భారత లౌకిక వ్యవస్థను విధ్వంసం చేస్తున్నారని ప్రజలలో మతం,కులం పేరుతో అనైక్యతను సృష్టిస్తూ పాలన చేస్తున్నారనివాటికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే సావిత్రిబాయిపూలే మనం ఇచ్చే నివాళి అని బి.సి.హక్కుల సాధన సమితి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా బి.సి. హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ బి విశ్రాంతి భవనం ముందు వున్న పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.మనుధర్మం పేరుతో భారత సమాజాన్ని వేల సంవత్సరాలు శూద్రులను అణచివేసిందని మనుధర్మానికి వ్యతిరేకంగా సావిత్రిబాయిపూలే పోరాటం చేసింది. చదువుతోనే బ్రతకులు మారుతాయని, చదువు అందరికీ సమానమని అందరికి చదువు నేర్పాలనే ఉద్దేశ్యంతో 1855లోనే పాఠశాలలకు శ్రీకారం చుట్టారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఘనతికెక్కారు. ఆరుకాలం పనిచేసే వ్యవసాయ కార్మికుల కోసం అనాడే రాత్రి పాఠశాలలను ప్రారంభించి విద్యను భోదించారన్నారు. సమాజాభివృద్ధిలో వారి కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.సి.హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షు మేకల శ్రీనివాసరావు, ఖమ్మం నగర 19వ డివిజన్ కార్పోరేటర్ చామకూరి వెంకట నారాయణ,మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ తాటి నిర్మల, జిల్లా నాయకురాలు సి.హెచ్.సీతామహాలక్ష్మి, జిల్లా ఎ.ఐ.వై.ఎఫ్. ప్రధాన కార్యదర్శి నానబాట రామకృష్ణ, సి.పి.ఐ నాయకులు రావులపాటి శ్రీనివాసరావు, డి.హెచ్.పి.ఎస్. నాయకులు మందా వెంకటేశ్వర్లు, బి.హెచ్.ఎస్.ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు రావుల హన్మంతరావు, జ్వాల నర్సింహారావు, వల్లెబోయిన శ్రీనివాసరావు, మాధంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సబ్సిడీ రుణ లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలపై విచారణ చేపట్టాలి

● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో): మైనార్టీ కార్పొరేషన్ రుణ లబ్ధి దారుల ఎంపికలో జరిగిన అవకతవలపై విచారణ చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ డిమాండ్ చేశారు. .ఏండ్ల కాలం నుండి ప్రభుత్వం మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించలేదని మళ్ళీ ఇన్ని ఏండ్లకి ఇప్పుడు పాత యూనిట్ల తోనే ప్రక్రియ ప్రారంభించిందని దీంతో మైనార్టీ లకు తీరని అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలానే మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు అత్యధిక దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం సక్రమంగా ఇచ్చి ఉంటే మైనార్టీలకు అన్యాయం జరిగి ఉండేది కాదని తెలిపారు. ఏళ్ల దాటినా కూడా అవే పాత యూనిట్లను మంజూరు చేస్తానంటంతో దరఖాస్తు దారులకు న్యాయం జరగదని అన్నారు. పెరిగిన దరఖాస్తులను దృష్టిలో పెట్టుకొని యూనిట్ల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. 40 యూనిట్లకు 2915 దరఖాస్తులు వస్తే అందర్నీ ఇంటికి పంపించి కొద్ది మంది సమక్షంలో లబ్ధిదారులను ఎంపిక చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని పేర్కొన్నారు. తక్షణమే మున్సిపల్ కమిషనర్ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పై విచారణ జరిపించి మైనార్టీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు, ఖమ్మం నియోజక వర్గ పీసీసీ సభ్యులు మహమ్మద్ జావేద్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజహిద్ హుస్సేన్, నగర మైనార్టీ అధ్యక్షులు షేక్ అబ్బాస్ భేగ్, నగర మైనార్టీ నాయకులు షేక్ వసిం, మహముద్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ, ఈడీ, బేడీలకు భయపడే ప్రసక్తే లేదు

● మణుగూరు జెడ్పీటీసీ పోశం నరసింహారావు

మణుగూరు, మార్చి 10 (మనం న్యూస్): పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మణుగూరు జెడ్పిటిసి పోశం నరసింహరావు మాట్లాడుతూ. మోడీ నాయకత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కేంద్రదర్యాప్తు సంస్థలైన సిబిఐ, ఈడి, ఐటీ లను ఉపయోగించి, బిజెపి ప్రభుత్వ దుర్మార్గమైన పాలనపై ఎదిరించి మాట్లాడిన ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులు,నాయకులపై ఈడి, సిబిఐ, ఐటి లను, నోటీసులుపంపి, వేధింపులకు గురి చేస్తూన్న బిజెపి మోడీ విధానాలను తిప్పికొట్టుటకు దేశవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ నాయకత్వం అగ్రభాగాన నిలిచి, బిజెపి మోడీ ప్రభుత్వ కుటిల,నీచ పోకడలకు యావత్ భారత ప్రజలు గమనిస్తున్నారని అన్నారు, పార్లమెంట్లో మహిళా బిల్లును ప్రవేశపెట్టాలని చెప్పి ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నాకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఈడి నోటీసులు వచ్చి ప్రజల గొంతును నొక్కాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు, మోడీ ఈడి బేడీలకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని, భవిష్యత్తులో ప్రజల కోసం అనేక కార్యక్రమాలను ఉధృతంగా నిర్వహిస్తామని, ఇప్పటికే అనేక రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు ఈడీ పేరుతో అరెస్టులు చేస్తూ, జైల్లోకి పంపి బిజెపి మోడీ ప్రభుత్వం తమ వక్రబుద్ధిని ప్రదర్శిస్తుందని అన్నారు, బిజెపి ప్రభుత్వం ఇలాంటి దుర్మార్గమైనటువంటి ఎత్తుగడలను మానుకోకపోతే భవిష్యత్తులో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించినారు.ఈ కార్యక్రమంలో మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మణుగూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బొలిశెట్టి నవీన్, మణుగూరు ఎంపీపీ కారం విజయకుమారి, మణుగూరు సొసైటీ చైర్మన్ కుర్రినాగేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు జావిద్, మణుగూరు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి యాదగిరి గౌడ్, ముదంగుల కృష్ణ, అడప వెంకటేశ్వర్లు మడి వీరన్న బాబు, వేముల లక్ష్మయ్య, బత్తుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సమితి చలివేంద్రం ప్రారంభం

నేలకొండపల్లి, మార్చి 10 (మనం న్యూస్): భగవాన్ శ్రీ సత్యసాయి సేవ సమితి నేలకొండపల్లి వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కూసుమంచి రోడ్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ఎస్ఐ జి ఎస్ స్రవంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండాకాలంలో ప్రజల దాహార్తిని తీర్చి వేసవి తాపం నుండి ఉపశమనం పొందేందుకు సత్యసాయి సేవా సమితి వారు ప్రతి ఏటా చలివేంద్రాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. మానవసేవయే మాధవసేవ అన్నారు. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన సొమ్ములో ఎంతోకొంత సామాజిక సేవా కార్యక్రమాలలో ఖర్చు చేయడం ద్వారా మానసిక సంతృప్తిని పొందవచ్చు అన్నారు. చలివేంద్రాన్ని నేలకొండపల్లి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సత్య సాయి సేవ కమిటీ జిల్లా అధ్యక్షుడు దమ్మాలపాటి సుధాకర్ రావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసం సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సత్యసాయి ట్రస్ట్ కమిటీ సభ్యులు కొత్త రమేష్ సతీమణి కొత్త శారద పుట్టినరోజు సందర్భంగా మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాయపూడి నవీన్, ట్రస్టు సభ్యులు గెల్లా జగన్మోహన్రావు, భాస్కర్ రావు, కొత్త రమేష్, దోసపాటి చంద్రశేఖర్, గెల్లా వెంకటరమణగుప్తా, కూచిపూడి శ్రీను, గెల్లా కృష్ణారావు, ఏటుకూరి రామారావు, కడియాల నరేష్, బల్లి వీరయ్య, అనుమల సత్యవతి, భాగ్యమ్మ, మల్లారపు మణెమ్మ పాల్గొన్నారు.

మహాప్రస్థానంకు స్థలం కేటాయించాలి

గరిడేపల్లి, మార్చి 10, మనం న్యూస్: మండల పరిధిలోని గానుగబండ గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న కొండాయిగూడెం ఎస్సీ కాలనీ వాసులు శుక్రవారం మహాప్రస్థానం నిర్మాణం కొరకు స్థలం కేటాయించాలని కోరుతు తహశీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. దళిత వర్గాలకు గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడం వలన రహదారి పక్కనే దహన సంస్కారాలు నిర్వహించాల్సి వస్తుందని తక్షణమే అధికారులు స్పందించి స్మశాన వాటిక కొరకు స్థలం కేటాయించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ వీరస్వామి, ఉపసర్పంచ్ మద్దా భాస్కర్, మధు, వెంకటొరెడ్డి, సతీష్, వెంకన్న, ఉపేందర్, నర్సింహరావు, పుల్లయ్య, ప్రశాంత, కిరణ్, ప్రవీన్, రాజేష్ పాల్గొన్నారు.

యువత వ్యాపారాల్లో రాణించాలి

సూర్యాపేట టౌన్, మార్చి 10, మనం న్యూస్: వ్యాపారరంగంలో యువత రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, ఆదర్శంగా నిలవాలని 45వ వార్డు కౌన్సిలర్ గందూరి పావని అన్నారు. శుక్రవారం పట్టణంలోని అమ్మ హస్పటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య జ్యూస్ సెంటర్‌ను బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గందూరి కృపాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కేవలం ఉద్యోగం కొరకు చూడకుండా తనకు నచ్చిన వ్యాపరాన్ని ఏర్పాటు చేసుకుని యువత రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదగోని చంద్రయ్య, మహేష్, రామకృష్ణ, సాయి, వీరయ్య, శ్రీకాంత్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలి

నేలకొండపల్లి, మార్చి 10 (మనం న్యూస్): ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఒకటవ తేదీనే వేతనాలు చెల్లించాలని టీఎస్ యుటిఎఫ యుటిఎఫ్ జిల్లా నాయకులు ఆర్ అరవింద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సంఘం కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలలో పదో తారీకు గడుస్తున్న వేతనాలు జమ కాకపోవడం ప్రభుత్వ అసమర్థత, నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని విమర్శించారు. వేతనాలు సకాలంలో అందకపోవడంతో ఈఎంఐలు చెల్లించాల్సిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెనాల్టీలు చెల్లించుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ మండల నాయకులు టి గురవయ్య, విజయ్ కుమార్, నాగార్జున, నవాబ్ సాహెబ్, కవిత, నాగమణి, కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందించిన బీజేపీ శ్రేణులు

బచ్చన్నపేట, మార్చి 10, మనం న్యూస్ : శుక్రవారం భారతీయ జనతా పార్టీ బచ్చన్నపేట మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ముఖ్యమైన రైతు సమస్యలైన రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించి లక్ష రూపాయల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు 5 వందల రూపాయలు బోనస్ ప్రకటించాలని, రైతుకి ఇస్తానన్న ఉచిత ఎరువుల పథకాన్ని వెంటనే అమలు చేయాలని వేసవిని దష్టిలో ఉంచుకొని రిజర్వాయర్ల ద్వారా బచ్చన్నపేట మండలంలోని అన్ని చెరువులు కుంటలకు నీళ్లు వదలాలని డిమాండ్ చేస్తూ స్థానిక త ఎమ్మార్వో వినయలత కు వినతి పత్రంఅందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు మల్లారెడ్డి, కొడవటూరు ఎంపీటీసి నీల శైలజ రమేష్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గణేష్, మండల నాయకులు అంజిరెడ్డి బాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి రాజు, కట్కూరు బూత్ శాఖ అధ్యక్షులు కదునూరి పాండు, కట్కూర్ గ్రామ కిసాన్ మోర్చా అధ్యక్షులు బోడపట్ల శ్రీనివాస్, వివిధ గ్రామాల బిజెపి నాయకులు యనమల్ల పరిచయ, గుంటుపల్లి నాగరాజు, ముసిని మహేష్, పొట్టి మధు తదితరులు పాల్గొని రైతుల తరపున పోరాడారు వెంటనే రైతు సమస్యలన్నింటినీ పరిష్కరించి అన్నం పెట్టే రైతన్నను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

నాగులమ్మ జాతరలో వైద్యశిబిరం ఏర్పాటు

మంగపేట, మార్చి10, మనం న్యూస్ మంగపేట మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపురం గిరిజన గ్రామంలోని వెలసిన శ్రీనాగులమ్మ ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతరలో భక్తులకు వైద్య సేవలు అందించేందుకు గాను బ్రాహ్మణపల్లి పీహెచ్‌సి వైద్యాధికారి కారం నిఖిల్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక వైద్యశిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నిఖిల్ కుమార్ మాట్లాడుతూ భక్తులకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో నాగులమ్మ పూజారి బాడిష నాగరమేష్, శ్రీ రామకష్ణ సేవా ట్రస్టు సభ్యులు, ఏఎన్ఎం అరుణ, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ

● పాల్గొన్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్): మండలంలోని గూడూరు గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థులకు చౌటుప్పల్ పరిధిలోని దివీస్ లాబరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో అందజేసిన స్టీల్ వాటర్ బాటిల్స్ ను శుక్రవారం పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డిల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివీస్ యాజమాన్యం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లు, బాటిల్స్ ను అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఉపాధ్యాయులు స్రవంతి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్సీ కార్పొరేషన్ ఈడి

తిరుమలగిరి, మార్చి 10, (మనం న్యూస్): మండలంలోని బండ్లపల్లి, గుండెపురి గ్రామాలలో పల్లె పకృతి వనాలను, పాఠశాలలను ఎస్సీ కార్పోరేషన్ ఈడి శిరీష శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామాలలో పెంచుతున్న పల్లె ప్రకృతి వనాలని పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పెల్ల ప్రకృతి వనాలలో మొక్కలకు ఎప్పటికప్పుడు నీరు అందించాలని మెను ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని చెప్పారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా రాము

హుజూర్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్ ఐఎన్‌టీయూసీ జిల్లా కార్యదర్శిగా నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కార్మిక వ్యతిరేఖ విధానాలపై పోరాడాలని కార్మికుల హక్కులకై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తన నియామకానికి సహకరించిన ఐఎన్‌టీయూసీ జాతీయ ఆర్గనైజింగ్ సెక్రటరీ యరగాని నాగన్న, రాష్ట్ర ఐఎన్‌టీయూసీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

జర్నలిస్టులు శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

హుజూర్‌నగర్, మార్చి10, మనం న్యూస్: తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సూర్యపేట జిల్లా కేంద్రంలోని ఎస్‌వి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో 11,12తేదిల్లో నిర్వహించనున్న జర్నలిస్టు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ టీయూడబ్ల్యుజే -143యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులకు ఎంతో ప్రాముఖ్యత ఉందని జర్నలిస్టులు రాసే వార్తలలో మెళకువలు నేర్చుకునేందుకు నిష్నాతులైన నిపుణల చే నిర్వహించనున్న ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడతాయని జర్నలిస్టు రంగంలో ఉన్న ప్రతిఒక్కరూ ఈ శిక్షణ తరగతులకు హజర్ కావాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, హుజూర్‌నగర్, కోదాడ, తుంగతుర్తి ఎమ్మెల్యేలు శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, గాదరి కిషోర్‌కుమార్, జిల్లా జెడ్పీ చైర్మన్ గుజ్జా దీపికయుగందర్‌రావులు ముఖ్యఅతిథులుగా హజరై శిక్షణ తరగతులు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, ఎలక్ట్రానిక్ మీడియ నియోజకవర్గ అధ్యక్షులు దొంతగాని రాజారమేష్, జిల్లా నాయకులు ధూళిపాల శ్రీనివాస్, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పండ్ల నాగరాజు, సీనియర్ జర్నలిస్టులు నక్క నరేష్, వట్టికూటి మహేష్, జానీపాషా, తండు నరేష్, బండి నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు.

మేదరి కులస్తులు అన్ని రంగాల్లో ముందుండాలి

నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్): మేదరి కులస్తులు అన్ని రంగాల్లో ముందు ఉండాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నోముల సుజాత అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ సంఘం కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు జర్రిగల లత, జిల్లా గౌరవ సలహాదారులు రుక్మిణి, పిల్లి వజ్రమ్మ. పిల్లి మాధవి, నోముల కనక లక్ష్మి, నోముల అమరేశ్వరి పాల్గొన్నారు.

సివిల్ సర్వేంట్ ఆఫీసర్స్‌ని సన్మానించిన ఎంపీపీ

తిరుమలగిరి, మార్చి 10, (మనం న్యూస్): తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామ పంచాయతీలో మార్చి 4నుండి 10వరకు తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు తీరు, గ్రామ ప్రజల స్థితి గతలుపై అధ్యయనం చేసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది. ఈసందర్భంగా వారికి మండల పరిషత్ ఆఫీస్‌నందు ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత వారిని ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో సురేందర్‌రావు, తహసిల్దార్ రమణారెడ్డి, ఎంపీవో మారయ్య, కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుతో రైతు మృతి

జాజిరెడ్డిగూడెం, మార్చి 10, (మనం న్యూస్): పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. భాదిత కుటుంబ సభ్యులు తెల్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గీస వీరయ్య(52) మత్స్య కార్మికుడిగా ఉంటూ తన సొంత వ్యవసాయ భూమిలో వరి పొలాన్ని సాగు చేస్తుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేయడంతో మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కాగా జాజిరెడ్డిగూడెం జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మూసీ మాజీ చైర్మన్‌లు సాదుల నర్సయ్య, అల్వాల వెంకటస్వామి, టీఎంపీఎస్ చైర్మన్ ఈదూనూరి సంతోష్ ముదిరాజ్‌లు, సర్పంచ్‌లు కుంభం ఉషారాణి నాగరాజు, అల్లి సైదులు నివాళులర్పించారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



వేములపల్లి, మార్చి 10 (మనం న్యూస్): వేములపల్లి మండలం లోని జెడ్పీహెచ్ఎస్ రావులపెంట పాఠశాల యందు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మంగళ మాట్లాడుతూ విద్యార్థులు ఈ రోజు వివిధ పాత్రలు పోషించారు. భవిష్యత్తులో వారు పోషించిన పాత్ర లో ఒదిగి పోయేలా కృషి చేసి, మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. హెచ్ఎంగా శ్రీవాణి, గవర్నర్ గా వాణి, విద్యా శాఖ మంత్రి గా సౌజన్య, కలెక్టర్ గా భవ్య, ఎంపీగా ఈశ్వర్, ఎమ్మెల్యేగా శివమణి, డీఈఓగా స్పందన, ఉపాధ్యాయులుగా చరణ్,హోమేష్, శ్రీలతలు పోషించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్, వినోద్ కుమార్,కృష్ణయ్య,చైతన్య లత, నల్లమేకల వెంకయ్య, గుడిపాటి కోటయ్య ,విజయ నిర్మల,కరీం, సక్కుబాయి,వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతి

హాలియా, మార్చి 10 (మనం న్యూస్): చదువుల తల్లి, అణగారిన వర్గాలకు అక్షరాలు నేర్పిన భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 126 వ వర్ధంతిని మండలంలోని ముకుందాపురంలో సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మాట్లాడుతూ నాటి సమాజంలో మహిళలకు అణగారిన బడుగు బలహీన వర్గాలకు విద్య ప్రాముఖ్యతను వివరిస్తూ వారికి చదువులు చెప్పించడంలో విశేషంగా కృషి చేశారని, మనువాదం వేళ్ళు నుకు పోయిన సమాజంలో స్త్రీ సమానత్వం కోసం కృషి చేసిందని ఆయన అన్నారు. నాడు ఆమె చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ కొనియాడారు. సావిత్రి బాయి పూలే త్యాగం నేటి సమాజం మరువలేనిదని, నేటి సమాజంలోని ఒకరు అమా ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని కోరారు. సిపిఎం సీనియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, కందుకూరి కోటేష్, ముకుందాపురం గ్రామ శాఖ కార్యదర్శిలు మల్లికంటి చంద్ర శేఖర్ పాలోజు సుదర్శన్ బొడ్డుపల్లి శ్రీకాంత్ అరవింద్ కళ్యాణ్ సలికంటి పరుశరాములు శ్రీను పులి వెంకటేష్ కైలాష్ తదితరులు పాల్గొన్నారు.

నిడుమనూరులో....

నిడమనూరు బాలికల పాఠశాల జూనియర్ కళాశాలలో మహిళా దినోత్సవం వేడుకలు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేశా నివాళులర్పించారు అనంతరం విద్యార్థులకు నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగింది కార్యక్రమంలో ఆర్‌సిఓహెచ్ అరుణకుమారి ప్రిన్సిపాల్ ఎం అరుణ పేరెంట్ కమిటీ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి రేవూరి దశరథ పాఠశాల అధ్యక్షులు మహిళ యాదయ్య కొండ కృష్ణ పీర్ల శంకర్ ఉపాధ్యాయునులు శివరంజని రజిత పావని తదితరులు పాల్గొన్నారు

నల్లగొండలో....

దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు ,సంఘసంస్కర్త ,రచయిత్రి సావిత్రిభాయి పూలే 127 వ ,వర్ధంతిని నల్గొండ గడియారం సెంటర్లో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మినారాయణ ఆద్వర్యంలో ఘణంగా చేసుకుని మాట్లాడుతూ సావిత్రిభాయి మహిళలు చదువుకుంటేనే బాగుపడతాదని, మహిళలు అన్నీ రంగాలలో ముందూ ఉండాలని, సామాజికంగా చైతన్యం కావాలని కొరారు. ఈ కార్యక్రమములో జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన సైదులు, మునాస ప్రసన్న కుమార్, గుండు వెంకటేశ్వర్లు

కోటి యాదవ్, దుర్గా, సైదులు, వల్లాకీర్తి శ్రీను, శ్రీనివాస చారీ, రమేశ్, చంద్రశేఖర్, ఆరవింద్, రుద్ర లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తిలో....

గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిభాయి పూలే అని గ్రంథాలయ చైర్మన్ గొపగాని రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమావేసి నివాళులు ఆర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా, ఆడబిడ్డలకు విద్యను అందించడానికి నిరంతరం పాటుపడి సమాజంలో ఉన్న ఋగ్మతలను ప్రారద్రోలిన వ్యక్తి సాయిత్రిబాయి అని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, నాయకులు కటికం వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాల వెంకటేశ్వర్లు, దొంగరి శ్రీనివాస్, వెంకటనారాయణ, పరమేష్, జలేందర్, వెంకన్న, రవికూమార్, శ్రీనివాస్, వంశీ, వెంకన్న, రాంబాబు,

మహేష్, వెంకటేష్, కిరణ్, సాయి, గోపి తదితరులు పాల్గొనారు.

జాజిరెడ్డిగూడెంలో.....

జాజిరెడ్డిగూడెం మండలంలోని మండల ప్రజాపరిషత కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఏఈ అశోక్, ఏపీవో ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఈసీ నాగేష్, సీవో సుధీర్‌రెడ్డి, సంతోష్, రేణుక, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

సూర్యాపేట టౌన్, మార్చి 10, మనం న్యూస్: నేటి నుండి ఆదివారం వరకు రెండు రోజులు నిర్వహించనున్న జర్నలిస్టుల శిక్షణ తరగతులకు సంఘాలకు అతీతంగా మీడియాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి శిక్షణ తరగతిలో మెళకువలను సీనియర్ల సలహాలు, సూచనలను తీసుకొనాలని రాష్ట్ర ప్రెస్ అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్ఎన్‌బి బంగ్లాలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ..... నేటి సమాజంలో మీడియా పోషిస్తున్న పాత్ర ఎంతో గొప్పదని, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వార్త సేకరణ, వాటి మెళకువలు

మొదలుకొని, ప్రతి వార్తను విలేకరులు ప్రచురించే సందర్భంలో ప్రాధన్యత గల వార్తలను వ్రాసే తీరుకు సంబంధించి సీనియర్ పాత్రికేయులు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణతో పాటు, జర్నలిస్టులు చిల్ల మల్లేషం, బిటి గొవింద్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, దిలీప్ రెడ్డి, బుచ్చన్న, జులూరి గౌరీశంకర్, ఘంటా చక్రపాణి లాంటి ప్రముఖులు రెండు రోజుల పాటు ప్రసంగించనున్నారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాజేంద్ర ప్రసాద్, శాసన సభ్యులు గాదరి కిషోర్‌కూమార్, బొల్లం మల్లయ్య యాదవ్, శానంపూడి సైదిరెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపికా తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిపిఆర్ఓ రమేష్, రెడియో ఇంజనీర్ విభాగం మల్లేష్, ఎఓ పూర్ణ చంద్రరావు, ఓఎస్‌డి రెహమాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌గా పనిచేసే మహిళా ఉద్యోగులు సన్మానానికి అర్హులు కాదా

తుంగతుర్తి, మార్చి10, (మనం న్యూస్): అంతర్జాతీయ మహిళా దినోత్సవం మరియు వారోత్సవాలలో భాగంగా రాజకీయంగా, ఆర్థికంగా ఉన్నవారికి ప్రభుత్వ ఉద్యోగంలో కొనసాగుతున్న మహిళలనే గుర్తించి సన్మానించడం ఎంత వరకు సమంజసం అని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఒక ప్రకటనలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 60శాతం మందికి పైగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పుతూ, భావిభారత సమాజ నిర్మాణం కోసం చాలిచాలని జీతాలతో నిరంతరం పాటుపడుతున్న ప్రైవేటు మహిళా ఉపాధ్యాయురాలు మహిళలు కాదా వారికి ఏది సన్మానం అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రైవేటు ఉపాధ్యాయులను ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటున్నారు తప్ప

కనీస గౌరవం లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో ప్రైవేటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని చెప్పిన నాయకులు అవసరం తీరగానే ముఖం చేటేసారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి తగిన గుర్తింపు ఇవ్వాలని నిరుద్యోగ భృతి అందించాలని డిమాండ్ చేశారు.

సంత వేలం వాయిదా

తిరువలగిరి, మార్చి 10, మనం న్యూస్: మున్సిపల్ పరిధిలో ప్రతి బుధవారం నిర్వహించే సంత వేలం పాట వాయిదా పడింది. శుక్రవారం మున్సిపల్ అధికారులు సంత వేలం పాటకు కాంట్రాక్టర్లను పిలిచారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం కాంట్రాక్టర్లు వేలం పాట పాడడక పోవడంతో వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ ప్రచురించిన తర్వాతే వేలం పాట ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, మేనేజర్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం సరికాదు

నల్లగొండ, మార్చి 10 (మనం న్యూస్): ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు ఇవ్వడం సరికాదని నల్లగొండ సూర్యాపేట జిల్లాల స్త్రీ శిశు సంక్షేమ శాఖ కోఆర్డినేటర్ మాలే శరణ్య రెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోఆమె మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం కక్షగట్టి కావాలని కవితపై ఇరికించాలని చూస్తుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం దుబ్బ రూప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో నాయకురాలులు సింగం లక్ష్మి, సంకు ధనలక్ష్మి, కొమ్ము విమలమ్మ. రామేశ్వరి, గున్ రెడ్డి సరోజ, బత్తుల సంధ్య పాల్గొన్నారు.

భారతదేశం గర్వించదగిన పథకం ఆయుష్మాన్ భారత్

సూర్యాపేట టౌన్, మార్చి 10, మనం న్యూస్ః భారత దేశం గర్వించదగిన పథకం ఆయుష్మాన్ భారత్ పథకమని బిజేపి శ్రేణులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 8, 30 వార్డులలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ప్రమాద బీమాను పొందవచ్చునని పేర్కొన్నారు. నిరుపేదలకు, బడుగుబలహీన వర్గాలకు ఆర్థిక తోడ్పాటు అందించే పథకాన్ని ప్రధాని మోడీ 2018లోనే ప్రవేశ పెడితే, ఇప్పటి వరకు తెలంగాణ లో సిఎం కేసిఆర్ ప్రచారం చేయడంలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు పల్స మల్సూర్, సలిగంటి సరిత, నాయకులు మల్సూర్‌గౌడ్, వీరేంద్ర, వెన్న శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు భువనగిరి - గుర్రాలదండి రోడ్డు పనులు ప్రారంభం

- ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో రూ. కోటి 80 లక్షలు మంజూరు
- పనులను పరిశీలించిన ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్

బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్): గుర్రాలదండి నుంచి భువనగిరికి వెళ్లే రోడ్డు గత కొన్ని యేండ్లుగా గుంతలమయంగా మారడంతో ఆ దారి గుండా వెళ్లే ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా తయారైంది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి దృష్టికి తీసుకెళ్లగా, రెన్యువల్ బీటీ రోడ్డుకు గాను రూ. ఒక కోటి 80 లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి రోడ్డు పనులను శుక్రవారం గొల్లగూడెం గ్రామం వద్ద ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గోరకంటి బాలచందర్, గుర్రాలదండి సర్పంచ్ బానోతు లాలు నాయక్, పెద్దపలుగుతండా సర్పంచ్ బిచ్చాలు నాయక్, నీలతండా సర్పంచ్ నూనావత్ శ్రీనివాస్, గొల్లగూడెం సర్పంచ్ గుండెబోయిన రమేష్ యాదవ్, ముగ్దంపల్లి మాజీ సర్పంచ్ ఒగ్గు పాండు, ముగ్దంపల్లి ఉపసర్పంచ్ శెట్టి నరేష్ యాదవ్, తెరాస నాయకులు చంద్రబాను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో అపన్నహస్తం ముఖ్యమంత్రి సహాయనిధి

- పలు వార్డుల్లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

హుజూర్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: నిరుపేదల కుటుంబాలకు ఆపదలో అపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరంలా మారిందని పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే లక్ష్యంగా ఉన్నాయని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా బాధిత కుటుంబాలకు అందిస్తున్న చెక్కులు వారి కుటుంబాలకు ఆసరాగా ఉంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మరెడ్డి, కౌన్సిలర్లు అట్లూరి మంజూల హరిబాబు, చిలకబత్తిని సౌజన్య ధనుంజయ, గుండా ఫణికుమారి, కొమ్ము శ్రీను, నాయకులు బెల్లంకొండ అమర్, భూక్య చంద్రమౌళి, మీసాల కిరణ్, పాలడుగు రాజు, పండ్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మాధారంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు

- పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ల, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం

బీబీనగర్, మార్చి 10 (మనం న్యూస్): మండలంలోని మాధారం గ్రామంలో బొడ్రాయి పున ప్రతిష్ట వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోళి పింగల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ మందడి అలివేలు రాంరెడ్డి, ఎంపీటీసీ జిట్ట రజిత అమరెందర్ రెడ్డి, ఉపసర్పంచ్ పంజాల సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సతిరెడ్డి, గూడూరు సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, బీబీనగర్ ఎంపీటీసీ టంటం భార్గవ్, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్, నాయకులు మందడి వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి, కురిమిండ్ల కృష్ణారెడ్డి, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శారద నిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాల అందజేత

తుంగతుర్తి, మార్చి 10, మనం న్యూస్: మండల కేంద్రంలోని గ్రంథాలయానికి శుక్రవారం శారదనిధి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 5000 విలువ చేసే పుస్తకాలను గ్రంథలయా చైర్మన్ గొపగాని రమేష్‌గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన పుస్తకాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని ట్రస్ట్ ద్వారా మున్ముందు ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు అక్కేనేపల్లి శ్రీనివాస్, సభ్యులు నాగరాజు, నాగరాజు, కమలాకర్, డైరెక్టర్ షేక్ వహిద్, ఉప్పల నాగమల్లు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐలకు ప్రశంసా పత్రం అందజేసిన కమిషనర్

మంథని, మార్చి 10, మనం న్యూస్ : రామగుండం కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్‌లకు సంబంధించి ఎంటిపిసి మిలీనియం హాల్లో రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ రెమ రాజేశ్వరి శుక్రవారం బెస్ట్ వర్టికల్ ఫంక్షనింగ్ రివార్డు మేలను నిర్వహించారు. ఇందులో భాగంగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్‌ల నుంచి ఉత్తమ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫంక్షనల్ వర్టికల్ విభాగంలో మంథని,రామగిరి ఎస్ఐలు వెంకటేశ్వర్, రవిప్రసాద్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ రెమ రాజేశ్వరి, ఎస్ఐలకు ప్రశంస పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయి

మంథని, మార్చి 10 మనం న్యూస్ : మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనడం మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యారిని,విద్యార్థుల దైనందిన జీవితంలో క్రీడలు ఒక భాగంగా అలవర్చుకోవాలని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం ఆమె విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులని, విద్యార్థులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న దుద్దిళ్ళ శ్రీను బాబు

మంథని, మార్చి 10 మనం న్యూస్ : మంథని మండలంలోని పలు గ్రామాలలోని వివాహ, కర్ణ వేదనముల కార్యక్రమాలల్లో దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆయన నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మున్సిపల్ కమిషనర్

మెట్‌పల్లి, మార్చి 10 (మనం న్యూస్) : హరితహారంలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ నేషనల్ హైవే రోడ్డులో మొక్కలను నాటారు. అనంతరం పట్టణంలోని 13వ వార్డులో గల నర్సరీని సందర్శించారు. అలాగే పారిశుద్ధ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన మొక్కలకు నీరు పట్టించాలని అవి ఎండిపోకుండా చూడాలని నర్సరీ నిర్వహిస్తున్న వారికి మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు విజయ్, ముజీబ్ తదితరులున్నారు.

హోంగార్డుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్) : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ వివిధ కారణాలతో మృతి చెందిన హోంగార్డుల కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని శుక్రవారం పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు అందించారు. 2019లో మృతి చెందిన సంజీవ్, 2021లో మృతి చెందిన హుజురాబాద్ మండలం తుమ్మనపల్లికి గ్రామానికి చెందిన శంకర్ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డుల విభాగం ఆర్ఎస్ఐ ఎస్.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పురుషుల సంఘం సామూహిక నిధి అందజేత

సైదాపూర్, మార్చి 10 (మనం న్యూస్) : సైదాపూర్ మండలం పురుషుల పొదుపు సమితి పరిధిలోని వెన్కేపల్లి పురుషుల పొదుపు సంఘ సభ్యులు మునిపాల నరసయ్య ఇటీవల మృతి చెందగా, ఆయన భార్య లక్ష్మికి సామూహిక నిధి 65వేల848 రూపాయలను సమితి అధ్యక్షులు జెల్ల శ్రీనివాస్, సంఘం అధ్యక్షులు ఆలేటి శ్రీనివాస్‌లు శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ సంఘ అధ్యక్షులు పైడిపల్లి రవీందర్, ఉపాధ్యక్షులు అయినాల హనుమంతు, పాలకవర్గం వెల్దిరాజు, పూదరి నారాయణ, గడ్డం అశోక్, అందే మహేందర్ రావు, అయినాల రాజు, దొంత శ్రీను, కొండ వెంకటేశ్వర్లు, ఆలేటి రామయ్య, గుంటి స్వామి, దొంత కిరణ్ రాజు, ఘనకులు అనగొని వీరన్న, సంఘ ఘనకులు గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు
- రైతుల సమస్యలు పరిష్కరించాలని బిజెపి ధర్నా

జమ్మికుంట, మార్చి 10 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు విమర్శించారు. శుక్రవారం బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలన డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతంగానికి లక్ష రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని చెప్పిన కెసిఆర్ ప్రభుత్వం నేటి వరకు రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. రైతులకు రుణమాఫీ చేయని కారణంగా బ్యాంకులలో రైతుల ఖాతాలు డిఫాల్టర్‌గా మారిందని, దీని వల్ల వారి కుటుంబ సభ్యుల ఉన్నత చదువుల కోసం బ్యాంకు రుణాలివ్వడం లేదన్నారు. దీనివల్ల రైతుల కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు చదువుకోడానికి ఇబ్బందిగా మారిందని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేని కెసిఆర్ తీరు వల్లనే అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సంపత్‌రావు ఆరోపించారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీ మేరకు లక్ష రూపాయలు, వాటికి సంబంధించిన వడ్డీని కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నామని చెప్పి నిండు అసెంబ్లీలో కేసీఆర్ అబద్ధాలు చెప్పడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా 24 గంటల కరెంటు రావడం లేదని, ఇది తెలియాలంటే కెసిఆర్ ఫామ్ హౌస్ వదిలి ప్రజల్లోకి రావాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి రైతులకు వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని, రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి తెచ్చిన ధరణి పోర్టల్ ఈరోజు రైతులకు శాపంగా మారిందని సంపత్ రావు ఆరోపించారు. పదుల సంవత్సరాలుగా భూములు దున్నుకుంటున్న నిరుపేద కుటుంబాలు ధరణి పోర్టల్ కారణంగా భూములు కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవ తీసుకొని ధరణి పోర్టల్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం రైతులకు అండగా ఉండడం కోసం తీసుకొచ్చిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు చేయకుండ కెసిఆర్ ప్రభుత్వం అడ్డుకుంటుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఫసల్ బీమా పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు జీడి మల్లేష్, ఉడుగుల రవి కుమార్ ,గిరివేణి ఐలయ్య, పల్లపు రవి, ఇటుకల సరూప, మోతే స్వామి, ఠాగూర్ రాజేష్, మోడం రాజు,ఠాగూర్ రాకేష్, భీమిరి కిషన్ రావు, బూరుగుపల్లి రామ్, శనిగరపు రవి, గర్రెపల్లి నిరుప రాణి తదితరులు పాల్గొన్నారు.

రైతు సమస్యలను పరిష్కరించాలని బిజెపి నిరసన దీక్ష

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్) : రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ రూరల్ బిజెపి కిసాన్ మోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక కెసిఆర్ ప్రభుత్వం రాజ్యమేలుతుందని విమర్శించారు. రైతాంగం అనేక సమస్యలతో సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి చోద్యం చూస్తుందన్నారు. బిఆర్ఎస్ ఎన్నికల హామీ రైతు రుణమాఫీ నేటికీ చేయలేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఏకకాలంలో లక్ష రూపాయల రుణాలను వడ్డీతో సహా మాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి అనేక భూ సమస్యలకు నిలయంగా మారిందని, ముఖ్యంగా రైతాంగం దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ధరణి వల్ల అపరిష్కృతంగా మారిన రైతుల భూమి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 24 గంటల విద్యుత్ హామీని కెసిఆర్ ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని, నేడు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సక్రమంగా చేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని తెలిపారు. సింగల్ ఫేస్ కరెంటుతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, పంటలు చేతికొచ్చే సమయంలో సమయపాలన లేని విద్యుత్ కోతలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే రైతాంగానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని , పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలతో , అనుకోని పరిస్థితుల్లో పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకోవాల్సిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. కెసిఆర్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాష్ట్రంలో ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ సహకార సంఘం రాష్ట్ర కన్వీనర్ మోతే గంగారెడ్డి, ఉప్పల రఘు , కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దాసరి రమణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరడి శివారెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు గుర్రం కమలాకర్ రెడ్డి ,పంది శ్రీనివాస్ యాదవ్ ,ఈస్ట్ జోన్ అధ్యక్షులు కోటేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిగంటి కుమార్, పాశం తిరుపతి, కూకట్ల రమేష్, పునేందర్ యాదవ్, పేరం మహేష్, శంకరన్న రాజకుమార్, సంజీవ్, గాదె వేణుమాధవ్, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లను చేపట్టాలి

- అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్) : మార్చి 15 నుండి నిర్వహించనున్న ఇంటర్ మీడియట్ పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలొ ఇంటర్ మీడియట్ పరీక్షల ఏర్పాట్లపై అధికారులతో అదనపు కలెక్టర్ జి.వి. శ్యాంప్రసాద్ లాల్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 15 నుండి తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ ఎడ్యూకేషన్ పరీక్షలను నిర్వహించనున్న తరుణంలో జిల్లాలోని 51 సెంటర్‌లలో పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, మంచినీరు, టాయిలెట్లు మరియు కేంద్రంలో సరైన లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలు సజావుగా జరిగేలా చూడడంతో పాటు, సకాలంలో పరీక్షా కేంద్రంలోపల విద్యార్థులు ఉండేలా చూడాలని, పరీక్షకు ఆలస్యంగా వచ్చేవారిని అనుమతించ కూడదని తెలిపారు. పరీక్షా సమయంలో విద్యూత్ అంతరాయం కలకుండా చూసూకోవాలని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎదైన అగ్ని ప్రమాదం సంబవించినట్లయితె వెంటనే స్పందించేలా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తమై ఉండాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో హుజూరాబాద్ ఆర్డిఓ హరిసింగ్, డిఐఈఓ రాజ్యలక్ష్మి, జిల్లా ఫైర్ అధికారి టి. వెంకన్న, జిల్లా పంచాయితి అధికారి వీరబుచ్చయ్య, డిప్యూటి ఆర్.ఎం ఎన్. చందర్ రావు, మున్సిపల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా సంకష్టహర చతుర్థి వేడుకలు

- గణపతి హోమంలో పాల్గొన్న కార్పొరేటర్ కచ్చు రవి దంపతులు

కరీంనగర్, మార్చి 10 (మనం న్యూస్) : నగరంలోని విద్యానగర్ లోని శ్రీ బాల భక్తాంజనేయ దేవస్థానంలో ప్రధమంగా సంకష్టహర చతుర్థి పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో మొదటిసారిగా గణపతి హోమాన్ని స్థానిక కార్పొరేటర్ కచ్చు రవి దంపతుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య,వేద పండితుని సమక్షంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవి మాట్లాడుతూ ప్రతి నెల వచ్చే సంకష్ట హర చతుర్థి రోజున గణపతి హోమం దేవాలయంలో నిర్వహిస్తామని తెలిపారు.,అందులో భాగంగానే ప్రప్రథమంగా సంకష్ట హర చతుర్థి రోజున హోమ,పూజ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.డివిజన్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలనే సంకల్పంతో, ప్రజలందరికీ విఘ్నేశ్వ రుని ఆశీస్సులు ఉండాలనే ఆకాంక్షతో సంకష్టహర చతుర్థి వేడుకను ప్రతినెల నిర్వహించడాని నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేష్ , లవ కుమార్ ,అప్పాల శ్రీనివాస్ ,ఏనుగుల రవికుమార్, జాతర కొండ శీను, డివిజన్ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలి

మెట్‌పల్లి, మార్చి 10 (మనం న్యూస్) : ఎన్నికల సమయంలో కెసిఆర్ హామీ ఇచ్చిన మేరకు లక్ష రూపాయల రుణమాఫీని వడ్డీతో సహా వెంటనే నెరవేర్చాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపెల్లి సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మెట్ పల్లి టౌన్, మండల్ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కెసిఆర్, దాన్ని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్ లో ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, రైతులకు నిరాటకంగా విద్యుత్‌నందించి పంటలను కాపాడాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం తెలంగాణలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల, పట్టణ అధ్యక్షులు మారు జనార్దన్ రెడ్డి, జెట్టి రూపేష్, అధ్యక్షుడు బొడ్ల రమేష్, కొమ్ముల రాజు పాల్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సంబారి ప్రభాకర్, సుఖేందర్ గౌడ్, ఇల్లెందుల శ్రీనివాస్, కుంటుక సదాశివ్, సురభి నవీన్ కుమార్, జేఎన్ సునీత వెంకట్, ధోనికల నవీన్, యాదగిరి బాబు, బీజేవైఎం,బిజెపి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యపానంపై నిషేదాజ్ఞలు పొడిగింపు

కరీంనగర్ బ్యూరో, మార్చి 10 (మనం న్యూస్) : సాధారణ పౌరులు, ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31వరకు పొడిగిస్తున్నట్లు కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్.సుబ్బారాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపధ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మద్యం సేవించి మద్యం ప్రియులు వీధుల్లో, రోడ్లపై అసభ్యపదజాలంతో మాట్లాడుతుండటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమించిందని తెలిపారు. మద్యంప్రియుల ఆగడాలకు కళ్ళెం వేయడంతోపాటు ప్రజల భద్రత, రక్షణ కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాల పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని సిపి తెలిపారు. ఐపిసి 188 హైదరాబాద్ నగర పోలీసు చట్టం, ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేదాజ్ఞలు ఉల్లఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

డిజెలపై నిషేధాజ్ఞలు పొడిగింపు

కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై అమల్లో ఉన్న నిషేదాజ్ఞలను ఈ నెల 31 వరకు పొడిగిస్తున్నట్లు సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలుగకుండా శబ్దకాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేదాజ్ఞలు విధించినట్లు పేర్కొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

భక్త మార్కండేయ దేవాలయంలో బొద్దుల పూజలు

పెద్దపల్లి, మార్చి 10(మనం ప్రతినిధి) : జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామంలోని భక్త మార్కెండేయ దేవాలయంలో శిపార్వతుల కల్యాణం మహోత్సవానికి కేసీఆర్ సేవాదళం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జూలపల్లి జెడ్పీటీసీ బోద్దుల లక్ష్మణ్ హాజరై శుక్రవారం ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిదంపతులైన శివపార్వతుల అనుగ్రహంతో ప్రజలందరూ సుఖ సంతోషాలు పాడిపంటలు మంచి ఆర్థిక అభివృద్ధితో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బొద్దుల నారాయణ, సిరిపురం కనకయ్య, బూర్ల లక్ష్మయ్య, చిప్ప రమేష్, చిప్ప వెంకన్న, చిప్ప శ్రీశైలం,చిప్ప శ్రీకాంత్, వెంగళ అంజన్న, భారత రాష్ట్ర సమితి పార్టీ మండలాధ్యక్షుడు చాతల్ల కాంతయ్య, రైతుబంధు సమితి అధ్యక్షుడు చిగురు రవీందర్‌రెడ్డి, శ్యాం, పద్మశాలి కులస్తులు, పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

పెద్దపల్లి, మార్చి 10(మనం ప్రతినిధి) : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రంగంపల్లి, గుండంకట్ట సబ్‌స్టేషన్‌ల పరిధిలో 33/11కేవీ విద్యుత్‌లైన్ల, సబ్ స్టేషన్ మరమ్మత్తుల కారణంగా పెద్దపల్లి, రంగంపల్లి, చందపల్లి, నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్దబొంకూర్, పెద్ద కల్వలలో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని సహాయక డివిజనల్ ఇంజనీర్ ఎం. సత్యనారాయన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఏడీ సత్యనారాయణ కోరారు.

ఇద్దరు గిర్దావార్ల బదీలీ

- జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, మార్చి 10(మనం ప్రతినిధి) : జిల్లా పరిపాలన సౌలభ్యం కోసం ఇద్దరు గిర్దావార్లను బదీలీ చేస్తూ జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రామగిరి తహాశీల్దార్ కార్యాలయంలో గిర్దావర్-1గా విధులు నిర్వహిస్తున్న పి.సంపత్‌కుమార్‌ను, రామగుండం తహాశీల్దార్ కార్యాలయానికి గిర్దావర్-2 స్థానానికి బదిలీ చేశారు. అదేవిధంగా రామగుండం తహాశీల్దార్ కార్యాలయంలో గిర్థావార్-2గా విధులు నిర్వహిస్తున్న జి.రమ్మశ్రీని రామగిరి తహాశీల్దార్ కార్యాలయంలో గిర్ధావార్-1గా బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

పౌష్టికాహారం అందించి పిల్లల ఎదుగుదలకు తోడ్పడాలి

- తెలంగాణ బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు శోభారాణి

శంకరపట్నం, మార్చి 10 (మనం న్యూస్) : పిల్లలకు పౌష్టిక ఆహారం అందించి వారి ఎదుగుదలకు తోడ్పడాలని ఈ ఉద్దేశం తో పిల్లలకు పౌష్టిగా ఆహారం అందిస్తుందని అంగన్వాడీల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందించి బాలల ఎదుగుదల కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలంగాణ బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు హనుమండ్ల శోభారాణి అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలం కేశవపట్నం అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో, చిన్నారులకు స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలు కుట్టిన దుస్తులను, కిడ్స్ మేళా నిర్వహించి, శోభారాణి ముఖ్య అతిథిగా అందజేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాలలకు మహిళలకు పౌష్టికఆహార అందిస్తుందని, చంటి పిల్లల తల్లులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, మహిళలు అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బండారి స్వప్న తిరుపతి, ఎంపీటీసీ బొజ్జ కవిత కోటిలింగం, డీడబ్ల్యూఓ సబిత, ఏసీడీపీఓ అరవింద, అంగన్వాడీ సూపర్వైజర్ స్రవంతి, అంగన్వాడీ టీచర్లు కాంత, రాజమణి, సోని, సుమలత, కమలాబాయి, పద్మావతి, భాగ్యలక్ష్మి, యశోద, కవిత, రాణి, స్వరూప, శిరీష, పుణ్యవతి, యశోద, భద్ర, సుభద్ర, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, చంటి పిల్లల తల్లులు, చిన్నారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

ధర్మారం, మార్చి 10 (మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అలయన్స్ క్లబ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ 258 జిల్లా గవర్నర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం ఆధ్వర్యంలో 6వేల రూపాయల విలువ గల పరీక్ష సామగ్రి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన క్లబ్ గవర్నర్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలని కోరారు. రాబోయే ఇంటర్ బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తూ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.అనంత రామకృష్ణ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, కష్టపడి చదివి మంచి మార్కులు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాళ్లపల్లి సురేందర్ గౌడ్,కార్యదర్శి మామిడి శెట్టి శ్రీనివాస్, కోశాధికారి గడ్డం శ్రీనివాస్, పి ఆర్ ఓ అమరపల్లి నారాయణ, బైరి చంద్ర మౌళి, కందుల సతీష్, తాళ్ల సతీష్ ,కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మహబూబ్‌నగర్
నారాయణపేట-వనపర్తి

పాత పెన్షన్ పునరుద్ధరణ వ్యతిరేక శక్తులను అంతం-మన పంతం

- సీపీఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర చారి
- సీపీఎస్ ఉపాధ్యాయుల మద్దతుతో రేసులో ముందుకు దూసుకెళ్తున్న గుర్రం

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం న్యూస్ : మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేడు తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరి పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నారాయణ పేట్ జిల్లాల్లో ఉన్న సిపిఎస్ ఉపాధ్యాయుల సంపూర్ణ మద్దతు ఉంటుందని సీపీయస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర చారి పత్రిక ముఖంగా తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర చారి మాట్లాడుతూ పాత పెన్షన్ పునరుద్ధరణ వ్యతిరేక శక్తులను అంతం చెయ్యాలనే ఉద్దేశంతో 9 జిల్లాల్లోని సంఘ ప్రాథమిక సభ్యుల ప్రయోజనాల దృష్ట్యా పి ఆర్ టి యు టి ఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి సంపూర్ణ మద్దతు పలుకుతుందని, అదేవిధంగా జిల్లాలోని సిపిఎస్ ఉపాధ్యాయులందరూ గుర్రం చెన్నకేశవరెడ్డి గారిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పత్రికాముఖంగా కోరారు. గత ఉపాధ్యాయ ఏమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ,కూర రఘోత్తమ్ రెడ్డి మరియు పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపు పోటీలో లేని సురభి వాణి దేవి,పల్లె రాజేశ్వర్ రెడ్డిలు ఒక్కసారిగా సీపీయస్ ఉద్యోగుల మద్దతు తో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలుపు తీరం చేరడం జరిగిందని చరిత్ర చెప్పిన వాస్తవమని,అదే ఐక్యత తో గుర్రం చెన్నకేశవా రెడ్డి గారిని గెలిపించాలని కోరారు.ఉమ్మడి మహబూబ్ నగర్-హైదరాబాద్- రంగారెడ్డి ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 29742 వేల ఓటర్ల నమోదులో 28% గా ఉన్న దాదాపు 8వేల ఓట్లతో సిపిఎస్ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. సీపీయస్ ఉద్యోగుల మహోద్యమనికి పి.ఆర్.టి.యు సంపూర్ణ మద్దతు ఉంటుందని పి ఆర్ టి యూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి తెలిపారన్నారు.

వర్షపు నీటిని రక్షించి నిల్వ చేయడం మన బాధ్యత

- జిల్లా కలెక్టర్

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: భారత ప్రభుత్వం యువజన సర్వీసులు, క్రీడలు, కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో వర్షపు నీటిని పట్టి రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్యాచ్ ద రెయిన్ అనే గోడ పత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు. త్రాగునీటి కోసం అలాగే గ్రౌండ్ వాటర్ స్థాయిని పెంచడం కోసం ఎప్పుడైతే వర్షపునీరు కురుస్తుందో దానిని భూమిలో ఇంకడం కోసం రక్షించడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి వి. కోటా నాయక్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మహిళలకు సంరక్షణ

మరిపెడ, మార్చి 10 (మనం న్యూస్) : పౌష్టికాహారంతోనే మహిళల కు ఆరోగ్యం సంరక్షణగా ఉంటుందని, ఆహార నియమాల్లో అధికంగా చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని, అంగన్వాడీల ద్వారా గర్భిణులు, ఆరెళ్ల వరకు పిల్లల సంరక్షణ ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుంటుందని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు తాళ్లపల్లి రఘు అన్నారు. పౌష్టిక ఆహార వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం వారు మరిపెడ మండల ఎల్లంపేట క్లస్టర్ పరిధిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత పసి పిల్లలకు అక్షరాభ్యసం, గర్భిణులకు సీమంతం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళా పౌష్టికాహారం తీసుకొని గర్భిణీ మహిళలు ఆరోగ్యవంతంగా వారు కోరారు. పుట్టబోయే బిడ్డ రక్తహీనత లోపంతో కాకుండా బలంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టిక ఆహారాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

అబ్బాయిపాలెం సెక్టార్లు లో....

అబ్బాయి పాలెం సెక్టార్ పరిధి అంగన్వాడీ కేంద్రంలో సర్పంచ్ జినకమణి ఆధ్వర్యంలో జరిగింది , ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి, హెచ్ఎం శారద, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ,అంగన్వాడీ టీచర్లు అబ్బాయిపాలెం జిపిలో ఉన్న తల్లులకు చిరుధాన్యాల మీద అవగాహన కల్పించడం జరిగింది.

తాళ్ల ఉకల్ లో

తాళ్ల ఉకల్ సెక్టార్ అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాల గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించారు అనంతరం పలువురు మహిళలకు శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొంపల్లి సత్యనారాయణ రెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, గర్భిణీ మహిళలు, తదితరులు ఉన్నారు.

బడికి పొమ్మంటే కాటికి వెళ్ళింది

కొత్తగూడ, మార్చి 10 (మనం న్యూస్) : ఎన్నో ఆశలతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదుగుతుందనుకున్న తమకూతురు తమకు అండగా ఉంటుందనుకుంటే చదువుకోవాలని చిన్న మందలింపుతో మనస్థాపం చెంది ఇలా చేస్తుందనుకోలేదంటూ కన్న తల్లిదండ్రులు కన్నీరు అవుతున్నారు. వివరాలలోకి వెళితే మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ఓటాయి గ్రామానికి చెందిన జుర్రు రేణుక తొమ్మిదో తరగతి చదువుతుంది. చదువుకోకుండా ఎప్పుడు ఖాళీగా ఉండడంతో తల్లి రేణుకను చదువుకోమంటూ మందలించింది. దీంతో మనస్థాపం చెందిన రేణుక ఈనెల 1వ తేదీన పురుగుల మందు తాగింది, రేణుకను వెంటనే చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మరణించింది. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అదానీ ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చేయాలంటూ మహబూబ్‌నగర్ జిల్లాలో ధర్నా

- పేదలను, సామాన్యులను దోచి అదానీని పెంచి పోషిస్తున్న మోడీ సర్కారు
- నిబంధనలకు విరుద్ధంగా, నిబంధనలు మర్చి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీకి ధారాదత్తం చేసిన మోడీ సర్కార్
- ప్రపంచ చరిత్రలో అతిపెద్ద కార్పొరేట్ స్కాం కు పాల్పడ్డ అదానీని ప్రశ్నించడానికి సిబిఐ, ఈడి, సెబీ ఎందుకు జంకుతున్నాయి
- మహబూబ్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి (జీఎంఆర్) ఆధ్వర్యంలో ఆదానీ ఆర్థిక అవకతవకలపై జేపీసీ విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీగా పట్టణంలోని న్యూ టౌన్ ఎస్‌బీఐ బ్యాంక్ ముందుకు చేరుకొని, బ్యాంక్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి నిరసన కార్యక్రమంలో పెద్ద ఎత్తున జిల్లా కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొని ఆదానీ, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ నిరసన వ్యక్తం చేశారు.అదానీ గ్రూపు చట్టాలను, నిబంధనలను ఉల్లంఘిస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై ఎక్కడికక్కడ ప్రజలు నిరసన వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి (జీఎంఆర్) పిలుపు నిచ్చారు. అదానీ గ్రూప్లో మారిషస్ పెట్టుబడులపై సెబీ విచారణ ఎందుకు చెయ్యట్లేదని,అదానీ గ్రూప్ కంపెనీల్లో మారిషస్ నుంచి వచ్చిన 6.9 బిలియన్ డాలర్లు (సుమారుగా రూ.56వేల కోట్లు) పెట్టుబడులపై సెబీ ఎందుకు విచారణ చేయటం లేదని, విచారణ చేయడానికి సెబీ ఎందుకు భయపడుతుందని, సెబీని ఎవరు అడ్డుకుంటున్నారని జియంఆర్ ప్రశ్నించారు. షెల్ కంపెనీలు (డొల్ల కంపెనీలు)గా ముద్ర పడిన (ఎలారా ఇండియా అపార్చునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్మెంట్ ఫండ్, ఏపీఎంఎస్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్) మారిషస్ కేంద్రంగా ఉన్నాయని, డొల్ల కంపెనీలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సంస్థల నుంచి అదానీ గ్రూప్లోకి భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయని, స్టాక్మార్కెట్ వ్యవహారాల్ని నియంత్రించే సెబీ అదానీ వ్యవహారంపై మౌనంగా ఉండటం వెనుక బిజెపి ప్రమేయం ఉందని జిఎంఆర్ ఆరోపించారు. ఒక కంపెనీపై ఆరోపణలు వస్తే, మొదట విచారణ జరపాల్సింది సెబీ, మరి సెబీ స్వతంత్రంగా ఎందుకు వ్యవహరించటం లేదని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.పబ్లిక్ లిస్టెడ్ అయినా అదానీ కంపెనీల్లో 5 శాతం షేర్లు కూడా ప్రజలకు అందుబాటులో లేకపోవడం చట్ట ఉల్లంఘనే అన్నారు.2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుండి ప్రైవేటీకరణ పేరుతో ఆదానీ కోసం నిబంధనలను పక్కన పెట్టి ఎయిర్పోర్ట్ లు, ఓడరేవులు, పెద్ద పెద్ద ప్రభుత్వ రంగ సంస్థలను, మొత్తంగా దేశాన్ని ఆదానీకి తాకట్టు పెట్టారని బిజెపిని తీవ్రంగా దుయ్యబట్టారు. దేశ చరిత్రలో అతిపెద్ద కార్పొరేట్ స్కాం బయటపడితే విచారణ చేయడానికి ఎందుకు జంకుతున్నారని మోడీని జిఎంఆర్ ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ , ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్ , ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాయిబాబా , జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , జిల్లా కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బెనహర్ , టీపీసీసీ మైనార్టీ కార్యదర్శి పిర్ మహమ్మద్ , మహబూబ్‌నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ , ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు అవేజ్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జె. చంద్రశేఖర్ , మరియు పట్టణ, వివిధ మండలాల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్-రంగారెడ్డి - మహబూబ్‌నగర్ టీచర్ ఎమ్మెల్సీగా కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

- పాఠశాలల్లోని టీచర్లను కోరిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు జి. మధుసూదన్ రెడ్డి

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం న్యూస్ : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ లైన్‌లో గల ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ బలపర్చిన టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో పాఠశాలలో టీచర్లను మర్యాద పూర్వకంగా కలిసి తమ పార్టీ అభ్యర్థి హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జి.మధుసూదన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా జియంఆర్ మాట్లాడుతూ డీఏలు, జీతాలు, పెన్షన్ల విషయంలో ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. నిరంతరం ఉపాధ్యాయ సమస్యలపై పోరాడుతూ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తన ఉద్యోగానికి సైతం రాజీనామా చేసి ఉపాధ్యాయుల తరపున పోరాడుతున్న గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని ఉపాధ్యాయులను జియంఆర్ కోరారు. ఈ నెల 13 - 3 - 2023 సోమవారం రోజున జరగనున్న ఎన్నికలల్లో క్రమ సంఖ్య 10 దగ్గర ఒకటి రాసి మొదటి ప్రాధాన్యత ఓటుతో హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించగలరని జియంఆర్, తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు విజ్ఞప్తి చేశారు.

పోక్సో, ఎస్సీ, ఎస్టీ, గ్రేవ్ క్రైమ్ కేసుల్లో పరిశోధన త్వరగా పూర్తి చేయాలి

- రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నరసింహ

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం న్యూస్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ నరసింహ సిబ్బందికి నేర సమీక్ష సమావేశం జరిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోక్సో, ఎస్సీ ఎస్టీ మరియు గ్రేవ్ క్రైమ్ కేసుల యందు పరిశోధన త్వరితగతిన పూర్తి చేయడంలో శ్రద్ధ వహించాలని అన్నారు. రోడ్డు ప్రమాదల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నకిలీ విత్తనాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించలన్నారు. పేలుడు పదార్థాల అక్రమ నిలువలుపై తగిన చర్యలు తీసుకొవలన్నారు, రాబోయే ఎమ్.ఎల్.సి ఎలక్షన్ నందు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీసీటీఎన్ఎస్ నందు సర్టిఫికెట్స్ అప్లోడ్ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన మొదటి మూడు పోలీస్ స్టేషన్స్ మరియు ఒక సర్కిల్ ఆఫీస్ (భూత్పూర్ పిఎస్, మహబూబ్‌నగర్ వన్ టౌన్ పిఎస్ మరియు మహమ్మదాబాద్ పిఎస్, మరియు జడ్చర్ల రూరల్ సర్కిల్) ఎస్‌హెచ్‌ఓలకు, సీఐకి మరియు సీసీటీఎన్ ఎస్ ఆపరేటర్ లకి ఎస్పీ చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమం నందు డీఎస్‌పీలు మహేష్, జీవీ రమణ రెడ్డి, ఆదినారాయణ, మధు, లక్ష్మణ్, శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, రిజర్వు ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్
గద్వాల-కల్వకుర్తి

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- కళాశాల విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించాలి
- కరీంనగర్ కలెక్టర్ కర్ణన్

తిమ్మాపూర్, మార్చి 10 (మనం న్యూస్) : కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని దృష్టిలోపాలను దూరం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరుతో పాటు కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎవరు కూడా దృష్టిలోప సమస్యలతో బాధపడకుండా ఉండాలనే సదుద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటివెలుగు శిబిరాలకు వచ్చే వయోవృద్ధులకు మొదట పరీక్షలను నిర్వహించాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరంలో కళాశాల విద్యార్థులు, సిబ్బంది కూడా పరీక్షలను నిర్వహించుకోవాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్నవారికి శిబిరం ఏర్పాటు గురించి తెలియజేయాలన్నారు. అంతకుముందు ఎల్ ఎండి కాలనీలోని దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జువేరియా, తహసీల్దార్లు కనకయ్య, సుధాకర్, అల్గునూర్ కార్పొరేటర్ శారద రవీందర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ ధర్నా

- తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పణ

తొర్రూరు, మార్చి 10 (మనం న్యూస్) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా-తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం తహశీల్దార్ గార్కి డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ కేసిఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారు అని తెలిపారు.రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ హామీ మరిచి పోయి ఏడేళ్లు పూర్తయింది అయినా కూడా ఇప్పటి వరకూ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ హామీ అమలు చేయకపోవడం సిగ్గు చేటని తక్షణమే రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇరవై నాలుగు గంటలు కరెంట్ సరఫరా చేస్తామని గొప్పలు చెప్పుకొంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అని, కరెంట్ సరఫరా నిరాంటంకంగా సరఫరా కాకపోవడంతో పంటలు ఎండిపోయి రైతులు తమ పొలాలను అగ్నికి ఆహుతి చేస్తున్న దుస్థితి నెలకొంది అని కేసీఆర్ గొప్పలు చెప్పుకోవడం మానుకొని రైతులకు నిరాటంకంగా కరెంట్ సరఫరా చేసి పంటలను కాపాడాలని కోరారు.కేసిఆర్ సర్కారు ధరణి పోర్టల్ పెట్టి రైతుల భూములను గుంజుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయల విలువైన భూములను తమ అనుయాయులకు ధారాదత్తం చేస్తున్నారు అని, కొన్ని దశాబ్దాలుగా వ్యవసాయం మీద ఆధారపడిన రైతుల ను నట్టేట ముంచి వారి పేర్లు తొలగించి వేరే వారి పేర్లు ఎక్కించి గ్రామాల్లో రైతుల మధ్య చిచ్చు పెట్టడంతో వారు అనేక సమస్యల్ని, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ప్రభుత్వం ధరణి పోర్టల్ వల్ల ఇబ్బందులు పడుతున్న రైతుల సంక్షేమం ద్రుష్ట్యా ధరణి పోర్టల్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పంటలు అనావృష్టి,అతి వృష్టి కారణంగా తీవ్రంగా నష్టపోతున్నా రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన పథకం రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేసిఆర్ సర్కారుకు కాలం చెల్లింది అని రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు జలగం వెంకన్న, జిల్లా నాయకులు అన్నం మధుసూదన్ రెడ్డి, ఎస్సీ మోర్చ అర్బన్ అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య, బీజేపీ కార్యదర్శి జలగం రవి,,బీజేవైఎం అర్బన్ ప్రధాన కార్యదర్శి నూకల నవీన్,ధరావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాల్లో తెలంగాణ యాస వింటే ఎంతో సంతోషంగా ఉంది

వరంగల్, మార్చి 10, మనం న్యూస్ : తెలంగాణ యాసలో నిర్మించిన బలగం సినిమాను మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు లతో కలిసి పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హైదరాబాద్ లోని ఐమాక్స్ దియేటర్ లలో బలగం సినిమాను వీక్షించారు. తెలంగాణ సాకారం అయిన తర్వాత జొన్నలగడ్డ సిద్ధు, నవీన్ పొలిశెట్టి, ప్రియదర్శి వంటి హీరోలందరూ సినిమాల్లో తెలంగాణ యాసలో మాట్లాడుతుంటే మనందరి గుండెలు గర్వంతో ఉప్పొగుతున్నయన్నారు. మన యాస, భాష మాట్లాడటానికి మొహమాట పడ్డ రోజుల నుంచి నేడు టీవీ లు మొదలుకొని వెండితెర వరకు తెలంగాణ యాస వినిపిస్తుందంటే అందుకు ఒకే ఒక్క కారణం మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. సినిమా నిర్మించిన యూనిట్ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు.

బలగం సినిమా యూనిట్‌ను అభినందించిన ఎమ్మెల్యే చల్లా ..

తెలంగాణ యాసలో అద్భుతంగా నిర్మించిన బలగం చిత్ర యూనిట్ సభ్యులను పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అభినందించారు. హైదరాబాద్ ప్రసాద్ లాబ్‌లో చిత్ర ప్రి రిలీజ్ ఫంక్షన్‌లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే శంకర్ నాయక్, కరీంనగర్ మేయర్ సునీల్ రావులతో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ యాసలో బలగం సినిమా అద్భుతంగా ఉందన్నారు.

ఖమ్మం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో): ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఖమ్మం నగరంలోని విజయనగర్ కాలనీ, ముస్తఫానగర్, ఎస్ఆర్ కన్వెన్షన్, రఘునాధపాలెం మండలంలోని వి.విపాలెంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన దంపతులను దీవించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. అదే విధంగా పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థికసాయాలను అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, కొప్పుల చంద్రశేఖర్, దుంపల రవి, చల్లా రామకృష్ణా రెడ్డి, తోట ప్రసాదు, అల్లీపురం నాగేశ్వర రావు, మొగిలిచర్ల సైదులు, యువనేత గోపి, పిచ్చయ్య, నర్సింహా రావు, నాగరాజు యాదవ్, ఎవి నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఖమ్మం రూరల్‌లో పొంగులేటి పర్యటన :

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వరంగల్ క్రాస్ రోడ్ మారుతినగర్ కాలనీకి చెందిన చిదుముల అనంతరెడ్డి కుమారుని వివాహం ఇటీవల అయినందున నూతన దంపతులను దీవించారు. నిండునూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గునగంటి రమేష్, ప్రవీణ్, వెంపటి రవి, యువనేత గోపి, చల్లగుండ్ల సురేష్, జాన్ పాషా (గన్) తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ

కల్లూరు, మార్చి 10 (మనం న్యూస్): మండల పరిధిలో లింగాల గ్రామంలో నిర్మించనున్న సిసి రోడ్లకు శుక్రవారం గ్రామ సర్పంచ్ దేవరపల్లి అరుణనాగ ప్రసాద్ భూమి పూజ చేశారు. గ్రామంలో బీసీ కాలనీ లో చెరుకూరి మోహనరావు ఇంటి వద్ద నుండి మునుగంటి కిరణ్ ఇంటి వరకు రోడ్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్ట అజయ్ బాబు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చొరవతో సింగరేణి నిధులు ద్వారా 15 లక్షల రూపాయలు సిసి రోడ్లకు కేటాయించారని, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయలు సిసి రోడ్లకు కేటాయించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ సారధ్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆదేశాల మేరకు మండలంలో ప్రతి గ్రామ పంచాయతీలోనూ, ప్రతి వీధిలోనూ సిసి రోడ్లు నిర్మించాలని, గ్రామాలలో ప్రజలు ఎక్కడ ఇబ్బందులు పడకుండా ఉండాలనే దృక్పథంతో వాడవాడ సిసి రోడ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరపల్లి నాగ ప్రసాద్, ఏ ఈ వెంకటేశ్వరరావు , గ్రామ ఉపాధ్యక్షురాలు మట్టూరి రమాదేవి, లింగాల మాజీ ఎంపీటీసీ వేము కృష్ణ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, మట్టూరి శ్రీనివాసరావు, పుసులూరి శ్రీనివాసరావు, సెక్రటరీ శీలం రాంబాబు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

- ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలి
- బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ పిలుపు

నేలకొండపల్లి, మార్చి 10 (మనం న్యూస్): సంఘసంస్కర్త, సామాజికవేత్త, అభ్యుదయ వాది జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని శుక్రవారం మండలంలోని కొత్త కొత్తూరు గ్రామంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సంఘసంస్కర్తగా, ఉపాధ్యాయురాలు, రచయిత్రిగా నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరిని ప్రేమించిన స్ఫూర్తి ప్రదాత అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు వెన్నపూసల సీతారాములు, బీసీ సంఘం నాయకులు తోగటి నాగాచారి, రాయవరపు నాగరాజు, వల్లాల కృష్ణ, దేవరశెట్టి సత్యం, గ్రామపంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాలెం యువకుడు గుండెపోటుతో మృతి

మధిర, మార్చి 10 (మనం న్యూస్): మధిర మండలం బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన యువకుడు కొట్టే మురళీకృష్ణ (26) గుండెపోటుతో హైదరాబాదులో మృతి చెందారు. మృతుడు వ్యవసాయ కూలి కుటుంబానికి చెందిన కొట్టే కృష్ణ రాధా దంపతుల కుమారుడు హైదరాబాదులో ఓ సాఫ్ట్ వేర్ కంపెనీలో ఉద్యోగి. హైదరాబాదులో గురువారం సాయంత్రం సినిమా థియేటర్లో సినిమా చూస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో స్నేహితులు హుటాహుటిగా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. కొట్టే మురళి కృష్ణ మృతితో గ్రామంలో ,కుటుంబంలో విషాద ఛాయలు నిండాయి.

గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడమే

- ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం

బోనకల్, మార్చి 10 (మనం న్యూస్): మండల పరిధిలోని గోవిందపురం ఏ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని మధిర నియోజకవర్గం కోఆర్డినేటర్ డా!!వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగినదని, ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కరపత్రాలు పంచుతూ సభ్యత్వాలను చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో దిగ్విజయంగా పూర్తి చేయాలని, రెండు దశాబ్దాల పాటు తెలుగుదేశంపార్టీ అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ, , జిల్లా నాయకులుభాగం. రమేష్ , మైనేని. రవికుమార్, మరీదు. బరకయ్య, మందా. నరేంద్ర,గ్రామ నాయకులు కావూరి. జనార్ధనరావు, కావూరి. శంకరరావు, బొబ్బిళ్ల. తిరుపతిరావు, మేడేపల్లి. కోటేశ్వరరావు, వడ్డెబోయిన. సాయి బొబ్బిళ్ల. వెంకయ్య, సాలె. సుందరరావు ,అనుబోతు. వెంకటనారాయణ, పొట్టపెంజర. చిన్నజమలయ్య, షేక్సా.పెద్ద మస్తాన్ ,షేక్సా.రంజాన్భీ, షేక్జీ.సలీం, పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సెలెంట్ బాషా హై స్కూల్‌లో ఘనంగా ఫేరెవెల్ వేడుకలు

- ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

పినపాక, మార్చి 10 (మనం న్యూస్): పినపాక మండలం లోని బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఫెరెవెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు హాజరయ్యారు. తొలిత తొమ్మిదవ తరగతి, పదవ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీకు పరీక్షల సమయం చాలా దగ్గరలో ఉన్నాయి,పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు చాలా కష్టపడి చదవాల్సిన అవసరం ఉందని అన్నారు.విద్య వ్యవస్థలో అందుబాటులో ఉన్న వనరుల ను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అందు కోవడానికి అర్హత సాధిస్తారని ఆయన తెలిపా రు. ప్రతి ఒక్క విద్యార్థి చదువులో బాగా రాణించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు. చిన్నారులు కన్నుల విందు గా నృత్యాలు, ఆట పాటలతో తమ ప్రతిభను చూపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ రాజగోపాల్, ఎస్ ఐ నాగుల్ మీరా, ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ ఎండీ యాకుబ్ షరీఫ్, ఎండీ ఖాన్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్ , సినీయర్ ఉపాధ్యాయురాలు వాల్సాలా మోహన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చట్టసభలలో బీసీలకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

- రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య



తిరుమలాయపాలెం, మార్చి 10 (మనం న్యూస్): బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడిజిల్లా సమావేశం పిండిప్రోలు రామమూర్తి అధ్యక్షులు ఉమ్మడి జిల్లాల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్ కృష్ణ అన్నగారు మాట్లాడుతూ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు తప్ప బీసీలకు రాజ్యాధికారం అంద నీ ద్రాక్ష గానే మిగిలిపోతుందని మేమెంతో మాకంత వాటా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టి చట్టసభలలో 50 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తిరిగి అసెంబ్లీలో తీర్మానాలు చేపించి కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తేవడానికి నా వంతు కృషి చేస్తున్నానని జనగణన లో బీసీ కులగలను చేయాలని 70 ఏళ్ల సాయంత్రం వచ్చినా బీసీ లెక్కలు లేకపోవడం శోచనీయమని కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ లకు క్రిమిలేరు ఎత్తివేయాలని అని ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వం లక్షలా కోట్ల బడ్జెట్లో బీసీలకు ఎక్కువ నిధులు కేటాయించాలి బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ బందు పథకం ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని బీసీ కార్పొరేషన్ ఎంబీసీ కార్పొరేషన్ కుల ఫెడరేషన్లకు నిధులు ఇవ్వడం లేదని వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ కృష్ణ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి కేసోజు రఘుబాబు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అనుముల సోమయ్య ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షుడు పడిశనబోయిన రమేష్ రిటైర్డ్ ఉద్యోగ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నోజు పుల్లయ్య ఆఫీసు ఇంచార్జి పోతగాని రమణ కుమార్ విద్యార్థి సంఘం ప్రెసిడెంట్ లగిశెట్టి మహేష్ యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాసాని బ్రహ్మం ఉమ్మడి జిల్లాల మహిళా అధ్యక్షురాలు నలమా సుగుణ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత మేడం ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి గద్దె వెంకటరామయ్య రూరల్ మండలం అధ్యక్షులు సావిడి శ్రీనివాస్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు మేకల సైదులు విద్యార్థిని విద్యార్థులు మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పోడు రైతుల కళ సహకారం చేసిన సీఎం కేసీఆర్

- పోడు సమస్య పరిష్కారానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ రేగ ప్రత్యేక కృతజ్ఞతలు
- ఎంపీపీ గుమ్మడి గాంధీ

పినపాక, మార్చి 10 (మనం న్యూస్): ఎన్నో ఏళ్ళ నుండి పోడు భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గిరిజనులకు సీఎం కేసీఆర్ పోడుభూమి పట్టాలు మంజూరు చేయడం పట్ల ఎంపీపీ గుమ్మడి గాంధీ హర్షం వ్యక్తం చేశారు.మండల పరిధిలోని ఏడుళ్ళ బయ్యారం ఎక్స్ రోడ్లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన గిరిజన ప్రజాప్రతినిధులు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పోడు కొట్టుకొని సాగు చేసుకుంటూ పట్టాల కోసం పోడురైతులకు 2018 ఎన్నికల హామీలో భాగంగా సీఎం కేసీఆర్ పోడు సమస్య ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక కమిటీల ఏర్పాటుచేసి గ్రామసభలలో రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఎకరాలకు సంబంధించిన 1,55,393 అర్హులైన పోడు రైతులను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఎంపిక చేసిన పోడు రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టాలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుమారు 85000 ఎకరాల సంబంధించిన పోడు రైతులకు పట్టాలు మంజూరు అయ్యాయన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ఇండ్లు లేని పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం గతంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి అందజేయడం జరిగిందని,ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇల్లు లేని పేదల కోసం కొత్తగా గృహలక్ష్మి పథకం ప్రవేశపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా 118 నియోజకవర్గలలో నియోజకవర్గానికి 3,000 ఇండ్లు మంజూరు చేస్తూ ఒక్కొక్క ఇంటికి మూడు లక్షల రూపాయలు ఉచితంగా అందజేయడం జరుగుతుంది ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు.పోడు రైతులకు పట్టాల మంజూరు చేయడంలో ఎంతో కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు,పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు రేగా కాంతారావుకు మండల గిరిజన ప్రజా ప్రతినిధుల తరపున,తెలంగాణ రాష్ట్ర ఆదివాసి గిరిజన సమాజం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీ కాయం శేఖర్,సర్పంచ్ లు గోగ్గల నాగేశ్వరరావు, కోర్స కృష్ణంరాజు, కాలేటి సునీల్,సోంబోయిన సుధాకర్,మండల ఆదివాసీ జేఏసీ అధ్యక్షుడు తోలెం శ్రీను, గొంది నాగభూషణం,ఇర్ప సాంబ, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకున్న బాధ్యత కలిగిన యువకులు

- ఔదార్యం చాటిన ఉప్పాక యువత

పినపాక, మార్చి 10 (మనం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, సీతారాంపురం పంచాయతీ పరిధిలో గల పెంటన్న గూడెం గ్రామానికి చెందిన సల్లూరి జ్యోతి 30 క్యాన్సర్ తో బాధపడుతున్న సంగతి విధితమే .గతంలో పలుమార్లు పత్రికల్లో వచ్చిన కథనాలకు దాతలు స్పందిస్తూ తమకు తోచిన సహాయాన్ని చేయడం జరుగుతుంది. బాధితురాలికి భర్త ప్రసాద్, ఇద్దరు పిల్లలు పావని 12, శెశి కుమార్ 10.వీరికి ఇంటిస్థలం లేదు,వుండటానికి ఇళ్ళు లేదు,పొరుగు ఇండ్లల్లో వుంటూ కూలి పనులకు వెళ్తూ పిల్లలను తిని తినక పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.ఆరు నెలల క్రితం కడుప ్రనొప్పి రావడంతో హాస్పిటల్ కి వెళ్తే గర్భాశయ క్యాన్సర్ నాల్గవ దశలో వుందని చెప్పారు. కనీసం మందుల ఖర్చు లకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నరని తెలిసి ఉప్పాక గ్రామానికి చెందిన యువత 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి మా అమ్మను బ్రతికించండి అంటూ వేడుకుంటున్న తీరు పలువురిని కంటతడి పెట్టిస్తుంది.

వైద్యానికి అయ్యే ఖర్చు భరించే స్తోమత లేకపోవడం కళ్ళముందు కన్నతల్లి అనారోగ్యంతో బాధపడుతుంటే ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఆ కుటుంబం దాతల సహాయాన్ని కోరుతుంది.దాతలు ముందుకు వచ్చి సహాయం చేసి మా అమ్మను బ్రతికించవలసిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో కోడం రాము,కాలేవారి వెంకన్న, వెలదండి శ్రీహరి శ్యామల సతీష్, సిల్వేరు బాలకృష్ణ, గద్దల సాంబశివరావు వెబ్ ప్రవీణ్, బొగ్గుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాయల నాగేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి

తిరుమలాయపాలెం, మార్చి 10 (మనం న్యూస్): తాను నమ్మిన సిద్ధాంతానికి తుది శ్వాస వరకు కట్టుబడి చేసిన రాయల నాగేశ్వరావు ధన్యుడని నిబద్ధత గల నాయకునిగా ఆయన పేరొందారన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు బుధవారం మరణించిన తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరావు చిత్రపటానికి పోటు ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో నిర్బంధాలు ఎదురైన పార్టీ నిర్ణయానికి సిద్ధాంతానికి కట్టుబడిన వ్యక్తిగా పేరొందారని ఆయన తెలిపారు పిండిప్రోలు గ్రామ అభివృద్ధికి విశేష కృషి చేసిన రాయల అభివృద్ధి ప్రదాతగా పేరొందారన్నారు రాయల కుటుంబం ఎర్ర జెండాకు అంకితమై పని చేసిందని ఆయన అన్నారు అటువంటి వ్యక్తి అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొండపర్తి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం

బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష

కల్లూరు, మార్చి 10 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ పిలుపుమేరకు మండలంలో శుక్రవారం రైతుదీక్ష కార్యక్రమాన్ని రైతుల సమక్షంలో రైతు దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం బిజెపి మండల అధ్యక్షుడు గుమ్మ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఈవూరు నాగేశ్వరావు పాల్గొని రైతుల సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ తో పాటు వడ్డీ మొత్తాన్ని కలిపి వెంటనే అమలు చేయాలని అన్నారు. ధరణి పోర్టల్ తో ఇబ్బందిపడుతున్న రైతుల సమస్యలను వెంటనే పరిష్కరింప చేసే విధంగా మార్పులు చేయాలని కోరారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి రైతులను ఆదుకోవాలని సూచించారు. రైతులకు నిరంతరాయంగా 24 గంటలు త్రీఫేస్ కరెంటు సప్లై చేయాలని, పంట చేతికి వచ్చేంతవరకు సాగర్ జలాలను ఏప్రిల్ చివరి వరకు వారబందీ లేకుండా నీరు అందించాలని అన్నారు. రైతుల సమస్యల డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మార్వో కార్యాలయంలో అధికారులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆనంగి నరసింహారావు,జిల్లా కార్యదర్శి అమ్మను మంచి కృష్ణమోహన్, మండల కార్యవర్గ సభ్యులు కామిశెట్టి రంగారావు, వడ్లమూడి శ్రీనివాసరావు ఎం వి రామిరెడ్డి , ప్రధాన కార్యదర్శి అనిల్ రైతులు పాల్గొనడం జరిగినది.

సీఐటీయూ రాష్ట్ర మహాసభలు వాయిదా

మణుగూరు, మార్చి 10 (మనం న్యూస్): సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ (సిఐటియు) రాష్ట్ర మహాసభలను వాయిదా వేసినట్లు బ్రాంచ్ కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం శుక్రవారం తెలిపారు జలపాడు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈనెల 12, 13 తేదీలలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ –సిఐటియు రాష్ట్ర మహాసభలు ఆర్జి–1 ఏరియా గోదావరిగనిలో జరగాల్సి ఉందన్నారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు ప్రకటించారన్నారు ఈనెల 13 తేదీన డిప్యూటీ లేబర్ కమిషనర్ (సిఎల్సి) హైదరాబాద్ లో సింగరేణి గుర్తింపు ఎన్నికలకు సంబంధించి రిజిస్టర్ సంఘాల ఆహ్వానించి సమావేశం ఏర్పాటు చేసినందున జరగాల్సిన రాష్ట్ర మహాసభలు వాయిదా వేయడం జరిగిందని తెలిపారు. తదుపరి తేదీలు త్వరలో ప్రకటన చేస్తాం ఆయన అన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్షులు టీవీ ఎం.వి ప్రసాద్ నందం ఈశ్వరరావు మాచారపు లక్ష్మణరావు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు

మన ఊరు – మన బడి పనులు పరిశీలించిన

- మానిటరింగ్ టీమ్ ఏఎంఓ

దమ్మపేట, మార్చి 10 (మనం న్యూస్): ఈరోజు దమ్మపేట మండలంలో జిల్లా విద్యాశాఖ నుండి మానిటరింగ్ టీం ఏ ఎమ్ ఓ నాగరాజ్ శేఖర్ గారు మరియు మన ఊరు మనబడి సెక్టోరియల్ ఆఫీసర్ సురేష్ గారు సందర్శించినారు ఈ సందర్భంగా మన ఊరు మన బడి పనులను ఎంపీపీ ఎస్ జగ్గారం మరియు ఎంపీపీ ఎస్ పాకలగూడెం పాఠశాలల్లో తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేయడమైనది అలాగే ఎంపీపీ ఎస్ బాలరాజు గూడెం ఎంపీపీ ఎస్ ది బ్బగూడెంలో ఎఫ్ ఎల్ ఎన్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మపేట పట్వారిగూడెంలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు సలహాలు సూచనలు అందించారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేయడమైనది ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిని శ్రీమతి కే లక్ష్మి గారు మరియు మండల నోడల్ ఆఫీసర్ జగపతి గారు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అలి మరియు సి ఆర్ పి లు పాల్గొన్నారు

నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం, మార్చి 10 (మనం న్యూస్): 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు ముదిరాజ్ మేనకోడలు శీలం సుప్రియ – వెంకటేష్ ల నవ వధూవరులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేతా ఆశీర్వదించారు. గురువారం కార్పొరేటర్ నివాసానికి విచ్చేసి శుభాశీస్సులు అందించి, దీవించారు.

విద్యార్థినులకు ధైర్యాన్ని ఇవ్వండి

- జిల్లా కలెక్టర్ కె. శశాంక

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి): విద్యార్థినులకు ధైర్యాన్ని ఇవ్వాల్సిన బాధ్యత మనపై ఉందని జిల్లా కలెక్టర్ శాంక అన్నారు.పట్టణంలోని ధర్మన్న కాలని లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ విద్యార్థులు గురువారం అస్వస్థతకు లోనవగా అనారోగ్యంగా ఉన్న కొంతమంది విద్యార్థినులను ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించి చికిత్స అందిస్తుండగా... శుక్రవారం కలెక్టర్ ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించి విద్యార్థినులకు ధైర్యానిచ్చారు. ఆరోగ్య పరిస్థితులను ప్రతి ఒక్కరినీ స్వయంగా పరామర్శిస్తూ పేరుతెలుసు కుంటు సమస్యను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని విద్యార్థినులకు ధైర్యం చెప్పారు.అనంతరం పాత్రికేయుల తో

కలెక్టర్ మాట్లాడుతూ... అపాయం లేదని వైద్యులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.పరీక్షల సమయం ఆసన్నమైందని ఈ సమయంలో విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వాలని సూచించారు. విద్యార్థినులు అస్వస్థకు గురికావడం పై విచారణ చేపట్టామని తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతకుముందు కలెక్టర్ ధర్మన్న కాలని లో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యా లయంను సందర్శించి అస్వస్థతకు గురికావడం కు గలా కారణాలను హాస్టల్ అధికారులు సిబ్బందిని ఆడిగితెలుసుకున్నారు.శానిటేషన్ నిర్వహణ తీరును పరిశీలించారు. వంటగదిని పరిశీలిస్తూ తగు సూచనలు ఇచ్చారు.స్టాక్ రూమ్ ను సందర్శించి స్టాక్ ను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడుతూ ధైర్యంగా ఉండాలని, సమస్యలు ఉంటే డాక్టర్ లకు చెప్పాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులతో పైప్ లైన్ పనులు చేపట్టాలన్నారు.కలెక్టర్ వెంట జిల్లా జనరల్ హాస్పిటల్స్ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్, ప్రభుత్వ హాస్పిటల్ పర్యవేక్షణ అధికారి వెంకట రాములు, విద్యాశాఖ అధికారి రామారావు, వైద్య శాఖ అధికారి హరీష్ రాజ్, డాక్టర్ జగదీష్, మునిసిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, డి.ఈ.ఉపేందర్, జెండర్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ భవాని ఉప వైద్యాధికారి ఉమాగౌరి తదితరులు ఉన్నారు.

బాలింత మృతికి వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమా..?

- సరైన సమాచారం అందించకనే మృతి చెందిందని భర్త ఆరోపణ

కోనరావుపేట, మార్చి 10 (మనం న్యూస్): కోనరాపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాలింతతో పాటు శిశువు మృతి చెందిన ఘటనలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యమే కారణమనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామం అహ్మద్‌హుస్సేన్ పల్లికి చెందిన సుమలత గురువారం ఆస్పత్రిలో మృతి చెందిన విషయం విదితమే. ఈ ఘటనలో వైద్య సిబ్బంది సరైన సమయంలో సలహాలు ందించకపోవడం, గర్భిణీకి, ఆమె బంధువులకు అవగాహన కల్పించకపోవడంతోనే మరణం సంభవించిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. సదరు మహిళ గర్భవతి అయినప్పటి నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రతి నెల పరీక్షలు నిర్వహించుకున్న సమయంలో మహిళ పరిస్థితిని తెలియపరచని వైద్య సిబ్బంది ఆమె మరణించిన అనంతరం రక్తహీనత అని పేర్కొంటు న్నారని మృతురాలి భర్త ఉల్లెందుల మధుకర్ పేర్కొంటున్నారు. పరీక్షలు నిర్వహించిన సందర్భంలో అంతా సవ్యంగా ఉందని పేర్కొన్న వైద్యాధికారి, ఎఎన్ఎంలు తమకు రక్తపరీక్షల నివేదికలు కూడా అందించలేదన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళల పట్ల ప్రత్యేక దృష్టి సారించాల్సిన వైద్యులు, సిబ్బంది పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరి ంచారని, గ్రామానికి చెందిన ఎఎన్ఎం కూడా తన భార్య గురించి ఏనాడూ పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. కడుపులోనే శిశువు మరణించారని పేర్కొంటూ ఆపరేషన్ చేసిన వైద్యులు, మృత శిశువును బయటకు తీసి, తన భార్య ప్రాణాన్ని కూడా బలిగొన్నారని రోధించా డు. మండల వైద్య సిబ్బంది నిర్లక్ష్యంతోనే తన భార్య మృతి చెందిం దని, తాను తన ఇద్దరు పిల్లలు దిక్కులేని వారమయ్యామని వాపో యారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గర్భిణీలు, బాలిం తల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకో వాలని బాధితుడు కోరాడు. ఇదే విషయమై కోనరావుపేట మండల వైద్యాధికారి వేణుమాధవ్ ను వివరణ కోరగా తన దగ్గరికి చెకప్ కు వచ్చిన సమయంలో ఐదున్నర గ్రాములు రక్తం మాత్రమే ఉందని అది చూసి తాను మందులు రాసి, జిల్లా ప్రధాన ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలని సూచించానన్నారు. తదుపరి ఏఎన్ఎం ఎలాంటి సలహాలు సూచనలు చేసిందో తనకు తెలియదని పేర్కొన్నారు.

మహబూబ్‌నగర్‌కు మరో మణిహారం

- భూత్పూర్-చించోలి హైవే పనులు ప్రారంభం
- వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా మరో బైపాస్
- చించోలి హైవేతో ముంబాయికి తగ్గనున్న 90 కి.మీ దూరం
- బెంగుళూరు హైవే నుండి మహబూబ్‌నగర్ మీదుగా పెరుగనున్న వాహనాల రద్దీ
- సీఎం కేసీఆర్ సహకారంతో చించోలీ హైవే సాకారం
- హైదరాబాద్ రింగ్ రోడ్డు స్థాయిలో మహబూబ్‌నగర్‌లోనూ ఏర్పాటు
- భూత్పూర్ చించోలి హైవే పనుల భూమి పూజ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, మార్చి 10, మనం బ్యూరో: టీడీగుట్ట, వీరన్నపేట మీదుగా నిర్మించనున్న మరో నూతన బైపాస్ మహబూబ్ నగర్ కు మణిహారంగా మారనుందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భూత్పూర్ నుంచి కోస్గి మీదుగా చించోలి వరకు నిర్మించే హైవే పనుల భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వీరన్నపేట, టీడీగుట్ట మీదుగా నిర్మించే బైపాస్ వల్ల మహబూబ్‌నగర్ పట్టణానికి రోడ్డు కనెక్టివిటీ మరింత విస్తృతం అవుతుందని మంత్రి పేర్కొన్నారు. చించోలి హైవేలో భాగంగా... భూత్పూర్ నుంచి మహబూబ్ నగర్ పట్టణంలో బైపాస్ రోడ్డు నిర్మాణం సహా కోస్గి సమీపంలోని దుద్యాల గేట్ వరకు సుమారు 60 కి.మీ రోడ్డు నిర్మాణ పనులను రూ. 475.74 కోట్ల వ్యయంతో చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. చించోలి హైవే నిర్మాణం వల్ల ముంబై వెళ్లేందుకు సుమారు 90 కి.మీ దూరం తగ్గుతుందని తెలిపారు. కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర వాహనాలు చించోలి హైవే మీదుగా వెళ్లడం వల్ల ఈ ప్రాంత అభివృద్ధికి మరింత అవకాశం ఏర్పడుతుంద న్నారు. ఈ హైవే నిర్మించాలని ప్రజలు ఎవరూ కోరలేదని... జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తామే ప్రతిపాదించినట్లు ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి ఈ హైవే మంజూరీ చేయించారన్నారు. ఈ రోడ్డు నిర్మించేందుకు ఈ ప్రాంతంతో బంధుత్వం ఉన్న కేంద్ర ఉపరితల రవాణా శాఖకు చెందిన ఓ అధికారి సహకారం కూడా ఉందని ఆయన అన్నారు. కనీసం ఆరుసార్లు వ్యక్తిగతంగా ఢిల్లీకి వెళ్లి రోడ్డు తీసుకువచ్చామని వివరించారు.

– టీడీగుట్ట, వీరన్నపేటకు మహర్దశ...

ప్రస్తుతం ఉన్న బైపాస్ రోడ్డుకు అదనంగా మరో నూతన బైపాస్ నిర్మాణం వల్ల టీడీగుట్ట, వీరన్నపేట వంటి వెనుకబడిన కాలనీలకు మహర్దశ పట్టణ ఉందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ బైపాస్ నిర్మాణం వల్ల ట్రాఫిక్ చిక్కులు లేకుండా వేగవంతంగా ప్రయాణించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. తద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు అవకాశం ఏర్పడి స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత విస్తృతం అవుతాయన్నారు. గతంలో ఓ ప్రతిపక్ష నేత బంధువు భూత్పూర్– మహబూబ్ నగర్ రోడ్డు నిర్మాణ పనుల కాంట్రాక్టు తీసుకుని మూడు బ్రిడ్జిలను నిర్మించకపోవడం వల్ల నిత్యం అనేక ప్రమాదాలు జరిగాయన్నారు. అయినా ఆ అంశంపై ఎవ్వరూ మాట్లాడలేదన్నారు. వారు పనులు చేయకపోవడంతో తాము ప్రత్యామ్నాయ ంగా ఎంతో కృషి చేసి ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామన్నారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు స్థాయిలో జిల్లాల పరిధిలో మొట్టమొదటిసారిగా మన జిల్లా కేంద్రంలో బైపాస్ పనులు పూర్తి చేస్తామన్నారు. ఏడాది నరేలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వివరించారు. గత 12 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూత్పూర్ – మహబూబ్ నగర్ బ్రిడ్జల నిర్మాణాలను ఏడాది లోపే పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధిని ఓర్వలేక పనులు ఆపాలని కుట్రలు చేస్తే తాము కష్టపడి మరిన్ని పనులు తీసుకువస్తామని తెలిపారు. ఇన్నాళ్లుగా ఇలాంటి ఓ హైవే నిర్మించా లనే ఆలోచన గత పాలకులకు ఎందుకు రాలేదని మంత్రి ప్రశ్నించారు. మహబూబ్ నగర్– జడ్చర్ల రోడ్డు నిర్మాణాన్ని పట్టించుకోక ఏడాదికి కనీసం 12 మంది రోడ్డు ప్రమాదాల్లో మృత్యువాత పడే పరిస్థితి ఉండేదన్నారు. భారత్ మాల రోడ్డు పనులు జరగకుండా అడ్డుకున్నప్పటికీ ప్రస్తుతం మరో బైపాస్ తీసుకురావడానికి ఆయన ఉదహరించారు.

– కాలుష్య రహిత పరిశ్రమను అడ్డుకునే కుట్రలు...

కాలుష్యాన్ని అరికట్టే లిథియం గిగా పరిశ్రమను తీసుకువస్తే... అభివృద్ధి నిరోధకులు కాలుష్యం పేరిట కుట్రలు పన్నుతూ ఆ పరిశ్రమను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని తాము కష్టపడుతుంటే... రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే కుట్రలు చేయడం సరైన విధానం కాదన్నారు. మహబూబ్‌నగర్‌కు పరిశ్రమ

లు తీసుకు రావడానికి అష్టకష్టాలు పడుతున్నామని ప్రతిపక్షాలు అభివృద్ధికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో జిల్లా కేంద్రంలో పది లక్షలకు పైగా జనాభా పెరుగుతుందని మహానగ రంగా మారుతుందని అదే స్థాయిలో అభివృద్ధి కూడా ఉంటుందని ఆయన అన్నారు.

- లిథియం పరిశ్రమపై ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

ఇటీవల తాను జర్మనీ పర్యటనకు వెళ్ళిన ప్పుడు అక్కడ ఉద్యోగాలు చేస్తున్న మన ప్రాం తానికి చెందిన యువకులు దివిటిపల్లి వద్ద ఏర్పా టు చేస్తున్న లిథియం పరిశ్రమ గురించి తనతో చర్చించినట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అంత పెద్ద పరిశ్రమ మన ప్రాంతంలో రావడం పట్ల ఎన్నారైలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. కాలుష్యంపై కొందరు చేస్తున్న కుట్ర లపై వారితో చర్చ జరిగినట్లు ఆయన వివరిం చారు.మనఐటి కం ఎనర్జీ పార్కులో స్టార్టప్స్ ఏర్పాటుకు ఆహ్వానించినట్లు ఆయన తెలిపారు.

–ఈనెలాఖరులోఐటీ టవర్ ప్రారంభం...

ఎంతో ప్రతిష్టాత్మకంగా దివిటిపల్లి ఐటి కం ఎనర్జి పార్క్ లో నిర్మించిన ఐటీ టవర్ ను ఈ నెలాఖరులోపు ప్రారంభించనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఒకప్పుడు వలసల జిల్లా అని అవహేళన చేసిన వారికి గుణపాఠం చెబుతూ పెద్ద ఎత్తున పరిశ్రమల నిర్మాణంతోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెంచుతామని ఆయన అన్నారు. ఒకప్పుడు చిన్న చిన్న రోగాలకు చికిత్సల కోసం హైదరాబాద్ కు వెళ్లాల్సి వచ్చేదని... ఇప్పుడు క్యాన్సర్ లాంటి వ్యాధులకు కూడా ఇక్కడ చికిత్సలను అందుబాటులోకి తెచ్చేలా 1000 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మిస్తున్నామని ఆయన తెలిపారు. గతంలో పాలమూరు అభివృద్ధిని... ఇప్పటి అభివృద్ధిని ప్రజలే బేరీజు వేసుకోవాలని మంత్రి కోరారు. మహబూబ్ నగర్ పట్టణం నలుమూలల్లో పర్యాటక, విద్య, పరిశ్రమల స్థాపన చేస్తామన్నారు. అందరం కలిసి మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేసుకుందామని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే.సి నరసింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, రోడ్డు నిర్మాణ సంస్థ ఎస్.ఆర్.సి.సి ఎండి రామ, జీఎం దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుత పులి చర్మం స్వాధీనం

- 9 మంది అరెస్ట్
- అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఎ అప్పయ్య
- చత్తీస్గఢ్ కు చెందిన 3 ఏపీ కు చెందిన 5 తెలంగాణకు చెందిన ఒకరు మొత్తం తొమ్మిది మంది అరెస్ట్
- మూఢనమ్మకాలు కారణంగా వన్య ప్రాణుల వధ

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 10 (మనం ప్రతినిధి) : అరుదైన వన్యప్రాణి విభాగానికి చెందిన చిరుతపులి ఛర్మాన్ని స్వాధీనం చేసుకుని 9 మంది నిందితులను అరెస్టు చేసినట్లు కొత్తగూడెం అసిస్టెంట్ కన్వర్టర్ ఆఫ్ ఫారెస్ట్ ఏ అప్పయ్య మీడియా సమావేశంలో వెల్లడించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం డివిజన్ అటవీశాఖ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. చత్తీస్గడ్ రాష్ట్రం లోని చింతల్ నా అటవీ ప్రాంతంలో సుమారు 6 నెలల క్రితం చత్తీస్గఢ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు మగ చిరుతపులిని వేటాడారని, అన ంతరం ఆ చెరుత పులి చర్మాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో చింతూరు అటవీ ప్రాంతంలో ఉన్న మరో ఇద్దరు వ్యక్తుల వద్దకు తీసుకువచ్చి వారి వద్ద ఉంచారని తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

ప్రకాశం (ఒంగోలు) జిల్లాకు చెందిన మరో ముగ్గురు వ్యక్తులు అందరూ కలిసి అంతర్జాతీయ మార్కెట్లో చిరుత పులి చర్మాన్ని సొమ్ము చేసుకుం దామని ప్రయత్నాలు సాగించారని అప్పయ్య తెలిపారు. ఈ నేపథ్యంలో, సారపాక ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి కలిసి ఈ చర్మాన్ని అమ్మేం దుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్న తరుణంలో అంతిమంగా కొత్తగూడెం పట్టణంలోని ఇల్లెందు క్రాస్ రోడ్డు సమీపాన ఉన్న అటవీ ప్రాంతంలో 9 మందివ్యక్తులు సమాలోచనలు చేస్తుండగా, చిరుత పులి చర్మాన్ని స్వాధీనం చేసుకొని, 9 మంది వ్యక్తులను అటవీశాఖ సిబ్బంది అరెస్టు చేసినట్లు తెలిపారు. కాగా అటవీ శాఖ 'సెర్చ్ టీం' రెండు నెలల వీరిపై నిఘా ఉంచి వీరి కదలికలను నిత్యం గమనిస్తున్నట్లు ఏ సి ఎఫ్ అపాయ తెలిపారు.

మూఢ విశ్వాసాల కారణంగా వన్యప్రాణుల మనుగడకు ముప్పు :

ప్రజలలో నెలకొని ఉన్న మూఢవిశ్వాసాల కారణంగా వన్యప్రాణుల మనుగడకు ముప్పు వాటిల్లుతుందని ఎసిఎఫ్ అప్పయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చిరుత పులి చర్మంపై కూర్చొని క్షుద్ర పూజలు నిర్వహించినట్లయితే కరెన్సీ నోట్ల కట్టల వర్షం కురుస్తుందని మూఢవిశ్వాసాలను అడ్డుపె

ట్టుకొని చిరుత పులి చర్మాన్ని అంతర్జాతీయ మార్కెట్లో అమ్మేందుకు ప్రయత్నం చేశారని ఎట్టాకే లకు పట్టుపడ్డారని ఏసిఎఫ్ అప్పయ్య తెలిపారు. మూడవిశ్వాసాల కారణంగా అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దీంతోపాటు అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా ఉందని అడవులు ఉంటేనే వన్యప్రాణుల మనవడ సాధ్యమవుతుందని వన్య ప్రాణులు ఉంటేనే వాతావరణ సమతుల్యత లేదా స్థిరంగా ఉంటుందని ఏసిఎఫ్ అక్కయ్య తెలిపారు. ఈ మీడియా సమావేశంలో కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సురేష్, రామవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమ, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు, బీట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీగిపోయిన అవిశ్వాస తీర్మానం

- చైర్మన్ విజయం

అనంతగిరి, మార్చి 10 (మనం న్యూస్) : మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో గత నెల రోజులు క్రితం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ డైరెక్టర్లు సంఘ చైర్మన్ ను తొలగించాలని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసిన విషయం అందరికీ తెలిసిందే శుక్రవారం దీనిపై జిల్లా కోపరేటివ్ అధికారి నామ శ్రీధర్ అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన డైరెక్టర్లు కొంత సమయం వేచి ఉన్నాగాని సమావేశానికి ఒక్కరు కూడా రాకపోవడంతో అవిశ్వాస తీర్మానం విరిగిపోయినట్లు డి సి ఓ తెలిపారు సంఘ చైర్మన్ గా నెల్లూరి ఉషారాణిని కొనసాగుతున్నట్లు తెలిపారు.

ఓర్వలేకనే నాపై నిందారోపణలు: చైర్మన్ నెల్లూరి ఉషారాణి

రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కొందరు నాపై బురదల్లే ప్రయత్నం చేస్తున్నారని నెల్లూరు ఉషారాణి అన్నారు.నాపై అసత్య ప్రచారం చేస్తూ అవకతవకలకు పాల్పడ్డట్టు నాపై అవిశ్వాసం ప్రవేశపెట్టి తొలగించాలని కొంతమంది డైరెక్టర్లకు లేనిపోని మాయమాటలు చెప్పి వారిని ప్రలోభాలకు గురిచేసి నాపై ఫిర్యాదు చేశారని ఎంతమంది ఎన్ని ప్రలోభాలకు గురి చేసిన చివరకు

అవిశ్వాస తీర్మానంలో నిజమే గెలిచిందని పేర్కొన్నారు.

ప్రతి కార్యాలయంలో 'ఈ ఆఫీస్' విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, మార్చి 10 (మనం బ్యూరో) : సమీకృత జిల్లా కార్యాలయ భవన సముదాయంలో వివిధ శాఖల కార్యాలయాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ శుక్రవారం ఆకస్మికంగా తణిఖీ చేశారు. వైద్య ఆరోగ్య, విద్యా, మైన్స్, మైనారిటీ సంక్షేమ, జిల్లా సంక్షేమ, జిల్లా పంచాయితీ అధికారి, పౌరసరఫరాల, కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలను పరిశీలించారు. ఉద్యోగులు సమయపాలన పాటించే విధంగా అధికారులు పర్యవేక్షించాల న్నారు. ప్రతి కార్యాలయంలో 'ఈ ఆఫీస్' విధానంలో ఫైల్స్ నిర్వహణ ఉండాలని, భవన సముదాయంలో అన్ని శాఖల ఉద్యోగులు ఐ.డి.ఓ.సిలో ఏర్పాటు చేసిన డైనింగ్ హాల్లో బోజనం చేయాలన్నారు. అనంతరం

ఐ.డి.ఓ.సిలో ఏర్పాటు చేసిన క్రచ్చే పిల్లల సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. మహిళా ఉద్యోగుల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రచ్చే కేంద్రాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. మహిళా ఉద్యోగులు విధుల నిర్వహణకు ఇబ్బంది కలగకుండా వారి చిన్న పిల్లలను సంరక్షణ కేంద్రం క్రచ్చేలో సంరక్షకులకు అప్పగించి నిశ్చింతగా తమ విదులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.శ్రీనివాసరావు కలెక్టర్ వెంట ఉన్నారు.

కంటి వెలుగు కళ్ళజోళ్లు ప్రతి ఒక్కరికి అందాలి.....

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి):స్క్రీనింగ్ చేసిన ప్రతి ఒక్కరికి కళ్ళ జోడ్లు తప్పనిసరిగా అందేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో కంటి వెలుగు, కాన్పుల ప్రగతి , ఎనిమియా శాతం లపై వైద్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు వివరిస్తూ.జిల్లాలో 34 రోజులలో 38 క్యాంప్ ల ద్వారా 185 గ్రామాలలో కంటి వెలుగు నిర్వహించడం జరిగిందని 32 గ్రామాలలో నిర్వహించడం జరుగుతున్నదని అదేవిధంగా మున్సిపాలిటీలలో 42 వార్డులలో కంటి వెలుగు పూర్తికాగా ఆరు వార్డులలో జరుగుతున్నది అన్నారు.2,17,700 మందికి స్క్రీనింగ్ చేసి 31138 రీడింగ్ గ్లాసెస్, 6,023 ప్రిస్క్రిప్షన్ గ్లాస్ లు అందించడం జరిగిందన్నారు. కంటి వెలుగు క్యాంప్ బృందంకు ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ...స్క్రీనింగ్ చేసిన ప్రతి ఒక్కరికి కంటి వెలుగు కళ్ళ జోడ్లు అందాలన్నారు.మాతా శిశు అభివృద్ధికి వైద్యాధికారులు కృషిచేయాల న్నారు. కాన్పుల సంఖ్య మరింత పెరగాలని సి సెక్షన్ తగ్గించాలని, ఎనీమియా శాతాన్ని తగ్గించాలన్నారు. కాన్పుల సంఖ్య అధికంగా చేసిన వారిలో గంగారం కోమట్ల గూడెం తీగలవేణి కొత్తగూడ దంతాలపల్లి మండలాల పిహెచ్సి వైద్యులను కలెక్టర్ అభినందించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అధికారులు సూర్యనారాయణ సుధాకర్ వైద్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు కంటి వెలుగు ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ అంబరీష ఉపవైద్యాధికారులు డాక్టర్ ఉమా గౌరీ మురళీధర్ కంటి వైద్య నిపుణులు సత్యనారాయణ పి ఎస్ సి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నిధుల గురించే నిలదీస్తావా?

-వచ్చిన నిధులు తీసుకో.. లేదంటే వెళ్లిపో

-మండల సర్వసభ్య సమావేశంలో రభస

మిరుదొడ్డి, మార్చి 10, మనం న్యూస్: ఇంటి యజమాని కుటుంబ సభ్యులను బెదిరిస్తే అది పద్ధతి... యజమాని కూలీని బెదిరిస్తే అది ఆదేశం... అదే ఒక ప్రజాప్రతినిధి మరో ప్రజాప్రతినిధిని బెదిరిస్తే... మరి దాన్నేమంటారో ...! తెలియదు కానీ మిరుదొడ్డి మండల కేంద్రంలో మాత్రం సాక్షాత్తు ఒక ప్రజాప్రతినిధి మరొక ప్రజాప్రతినిధి పట్ల నిధుల గురించి కటువుగా మాట్లాడి అందరి ముందు నోరుపారేసుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే మిరుదొడ్డి మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా నీకు రెండు లక్షలు వచ్చాయి.. తీసుకో.. లేదంటే ఇక్కడి నుండి వెళ్లిపో.. మండలానికి వచ్చిన నిధులు సర్వసభ్య సమావేశంలోనే అడుగుతావా..? అంటూ ఎంపిటిసి సభ్యుడిపై ఎంపిపి ఘాటుగా మండిపడ్డారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన వెంటనే మిరుదొడ్డి ఎంపిటిసి నర్సింలు గతంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో మండలానికి వచ్చిన నిధులు ఎంత, గ్రామపంచాయతీలకు ఎన్ని నిధులు కేటాయించారో చెప్పాలని అడగడంతో వెంటనే ఎంపిపి గజ్జల సాయిలు సహనం కోల్పోయి ఏం మాట్లాడుతున్నావ్... దమ్మున్న ఎంపిపిని .. నీకు రెండు లక్షలు వచ్చాయి తీసుకో.. లేదంటే సభ నుండి వెళ్లిపో అంటూ అమర్యాదగా మాట్లాడడంతో వెంటనే ఎంపిటిసి నర్సింలు సభ నుండి వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. దీంతో తోటి ఎంపిటిసి సభ్యులు నరసింహులును వెళ్లవద్దని కోరడంతో సర్వసభ్య సమావేశంలోనే ఎంపిటి సి నర్సింలు కూర్చొని నిరసన వ్యక్తం చేస్తూ ఏవైనా నిధుల గురించి అడగాలంటే జనరల్ బాడీ సమావేశంలో అడిగే హక్కు లేదా ..? అంటూ ఎంపిటిసి నర్సింలు వాగ్వాదానికి దిగారు. మిరుదొడ్డి గ్రామంపై ఎంపిపి సాయిలు సవతితల్లి ప్రేమ చూపుతున్నారని, నిధుల కేటాయింపులో పక్షపాతం వ్యవహరిస్తున్నారని, సమావేశంలో అడిగినప్పటికీ ఖర్చులు చెప్పడం లేదని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ప్రజాప్రతినిధులు సర్ది చెప్పడంతో సర్వసభ్య సమావేశం కొనసాగింది. ఈ సమావేశంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, తహసీల్దార్ ఉదయశ్రీ, వైస్ ఎంపిపి పోలీస్ రాజులు, ఎంఈఓ ప్రభుదాస్, ఏఎంసి చైర్మన్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నంగునూరు, మార్చి 10, మనం న్యూస్: నంగునూరు మండల పరిధిలోని ఖాతా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులుగా చల్ల సాయిచరణ్‌రెడ్డితోపాటు పలువురు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తమతోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల బోధనను పరిశీలించి అందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు రవిందర్ రెడ్డి, ఉపాధ్యాయులు మోహన్, యాదవ్‌రెడ్డి, గోవర్ధన్, వెంకటేశ్వర్లుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యం

కొండపాక, మార్చి 10, మనం న్యూస్: కొండపాక మండలం సిరిసినగండ్ల గ్రామానికి చెందిన బాలిరెడ్డిగారి నవీన్ కుమార్‌రెడ్డి (28) అనే యువకుడు ఈనెల 3వ తేదీ నుండి కనిపించడం లేదని యువకుడి తండ్రి ప్రభాకర్ కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పుష్పరాజ్ శుక్రవారం తెలిపారు. కొమురవెల్లి కమాన్ బస్టాప్ వద్ద ఈనెల 3వ తేదీన తప్పిపోయాడని, ఇప్పటి వరకు ఆచూకీ లభించలేదని పేర్కొన్నాడు. కాగా నవీన్‌కుమార్‌రెడ్డి బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. ఇటీవల గ్రామానికి వచ్చిన నవీన్ ఈనెల 3వ తేదీన బెంగుళూరు వెళ్లేందుకు కొమురవెల్లి కమాన్ వద్ద బస్సు ఎక్కే సమయంలో అదృశ్యమైనట్లు తెలిపారు.

రైతుల పక్షాన బీజేపి ఆధ్వర్యంలో రైతు దీక్ష

కొండపాక, మార్చి 10, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేస్తానన్న రుణమాఫీతోపాటు ధరణిలో ఏర్పడ్డ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపి ఆధ్వర్యంలో కుకునూరుపల్లిలో బీజేపి మండల అధ్యక్షులు శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రైతుదీక్ష నిర్వహించారు. అనంతరం కుకునూరుపల్లి, కొండపాక తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు చేస్తామన్న రూ.1 లక్ష రుణమాఫీ అమలు చేయాలని, ధరణి పోర్టల్‌లో ఏర్పడ్డ సమస్యలను వెంటనే తొలగించాలని, రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాటల్లో తప్ప చేతల్లో రాష్ట్ర రైతాంగాన్ని ఆదుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి రైతులపై చిత్తశుద్ధి ఉంటే రుణమాఫీ, ధరణి సమస్యలు, నిరంతర విద్యుత్‌ను వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోచమ్మ దేవాలయ గడప పూజ

కొండపాక, మార్చి 10, మనం న్యూస్: కుకునూరుపల్లి మండలం కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా పోచమ్మ దేవాలయ నిర్మాణం చేపట్టారు.ఈ మేరకు శుక్రవారం రోజున పోచమ్మ దేవాలయ గడప పూజ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసంత రుషి మాట్లాడుతూ పోచమ్మ ఆలయ నిర్మాణం ద్వారా గ్రామస్తులు మరింత సుభిక్షంగా, అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉంటార న్నారు. అమ్మవారి ఆలయ నిర్మాణాన్ని ఒక యజ్ఞంలా నిర్వహిస్తున్నామని, ఇందుకు అందరి సహకారం లభించడం సంతోషంగా ఉందన్నారు.

కంటి వెలుగు మహత్తర కార్యక్రమం

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు

మరిపెడ, మార్చి 10 (మనం న్యూస్): కంటి వెలుగు మహత్తర కార్యక్రమం అని, చూపు లోపంతో ఉన్న వారికి రూపాయి ఖర్చు లేకుండా కళ్లజోడు, కంటి ఆపరేషన్ చేయించేలా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివస్తున్నారని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శుక్రవారం ఆయన మరిపెడ మండలం బీర్రాజ్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జర్పులతండాలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరానికి వచ్చే వారికి అన్నివిధాల పరీక్షలు నిర్వహించాలని, దగ్గర చూపు, దూరపు చూపు పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మెరుగైన చికిత్సల కోసం రిఫర్ చేయాలని సూచించారు. శిబిరంలో తొలి రోజు నమోదు చేసుకున్న వారి సంఖ్య వివరాలు అడిగితెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి చూపు కోల్పోయిన వారిని గుర్తించి కంటి వెలుగు ద్వారా చూపును ప్రసాదించే దిశగా బాధ్యతగా వైద్యులు విశిష్ట సేవలు అందించాలన్నారు. కంటి చూపు పరీక్షలకు వచ్చే వారి ఆధార్, ఫోన్ నెంబర్లు విధిగా నమోదు చేయాలని, వెంట తీసుకువచుకునేట్లుగా, కంటి వెలుగు ప్రాధాన్యత గురించి విస్తృత ప్రచారం ప్రజల్లో కల్పించాలని, నమోదు లో సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీపీవో, మరిపెడ ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, మరిపెడ వైద్యాధికారి డా. గుగులోత్ రవినాయక్, సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ జ్యోతి రామ్మూర్తి, కార్యదర్శి లెనిన్, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి పథకంతో పేదలకు భరోసా

కొండపాక, మార్చి 10, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల నిజం చేసేందుకు ప్రవేశపెడుతున్న గృహలక్ష్మి పథకం పేద ప్రజలకు సొంతింటిపై ఎంతగానో భరోసానిస్తుందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవిందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెలికట్ట క్రాస్‌రోడ్ వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఇల్లు లేని నిరుపేదల కోసం నాలుగు లక్షల మందికి ఇంటి నిర్మాణానికి గృహలక్ష్మి పథకం కింద ఇల్లు నిర్మించుకునేందుకు రూ.3 లక్షలు అందిస్తూ సొంతింటి కలను నిజం చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట సర్పంచ్ రమేష్, మంగోల్ సర్పంచ్ కిరణ్ కుమార్, కనకరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు పూర్వవైభవం

- హాథ్ సే హాథ్ జోడో యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన
- ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్

సిద్దిపేట అర్బన్, మార్చి 10, మనం న్యూస్ః టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రారంభించిన హాథ్ సే హాథ్ జోడో యాత్ర ద్వారా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం సంతరించుకుందని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్ అన్నారు. గురువారం రాత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కరీంనగర్‌లో నిర్వహించిన సభకు ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి భూపేష్ భాఘెల్ హాజరయ్యారు. తిరిగి వెళ్తున్న క్రమంలో సిద్దిపేటలోని హరిత హోటల్ వద్ద ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా గాంధీ నాడు తెలంగాణను ప్రకటించిందని, కానీ నేడు సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలను అప్పులపాలు చేశారని మండిపడ్డారు.

తెలంగాణ అభివృద్ధి జరగాలన్నా, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నా అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమ న్నారు. రేవంత్ యాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పూర్వ వైభవం చేకూరిందని, కావున కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇదే స్ఫూర్తితో పని చేసి కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం ఛత్తీస్‌ఘడ ముఖ్య మంత్రి భూపేష్ భాఘెల్‌ను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూంకుంట నర్సారెడ్డి, టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, పట్టణ పార్టీ అధ్యక్షులు అత్తు ఇమామ్, జిల్లా యువజన అధ్యక్షురాలు అంక్షారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ సాజిద్ మీర్జాక్, గయజుద్దీన్, హసీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్య సాధన కొరకు కృషి చేసి అత్యధిక మార్కులు సాధించాలి

- విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట విశ్వశాంతి విద్యాలయం
- ఎంఇఓ పూల్ చంద్

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి): కన్న కలలు సార్థకం చేసుకోవాలంటే ఇష్టపడి చదవాలని, లక్ష్యం రూపొందించుకొని అత్యధిక మార్కులు సాధించి పాఠశాలలకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని మండల విద్యాశాఖ అధికారి పూల్ చంద్ గార్ల ఎస్ఐ వెంకన్న సర్పంచ్ బన్సిలాల్ విద్యార్థిని, విద్యార్థులను కోరారు. శుక్రవారంనాడు స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన యానివల్ డే మరియు ఫేర్వెల్ డే కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంఇఓ పూల్ చంద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని మార్కుల రూపంలో బహిర్గత పర్చాల్సి ఉంటుందన్నారు. పిల్లలు విద్యలో ముందుంటే తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారంటే ఉపాధ్యాయులు కూడా గర్వంగా ఫీల్ అవుతారని తెలిపారు.అనంతరం గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి ముందుగా గుర్తింపు తీసుకొస్తుందని ఇంటర్ విద్య విద్యార్థి దశను ముందుకు తీసుకెళ్తూ విద్యపై పట్టు సాధించేలా చేస్తుందన్నారు.డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి అవగాహన ఉంటుందని, సమాజంలో చదువుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందుతారన్నారు. ఈ స్థాయికి చేరుకోవాలంటే విద్యపై కసి పెంచుకోవాలని, ఆరోగ్య పరంగా , అవసరమైన మేరకు నిద్ర పోతూ ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించ గలుగుతారని పేర్కొన్నారు. సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు విశ్వశాంతి విద్యాలయం నిలయమని అన్నారు. విద్యార్థులు అవసరమైన మేరకు చదువుతూ, చదివినవి గుర్తుండి పోయేలా వ్రాసుకోవడం ప్రాక్టీస్ చేసుకుంటే గుర్తుంటా యన్నారు. ఫలితాలు ప్రకటించిన రోజున మార్కులు చూసుకుంటూ ఇంకా బాగా చదివితే బాగుండు అనుకుంటామని గడచిన సమయం తిరిగి రాదన్నారు. ఆలోచించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో పదవ తరగతి చదివి బయటికెల్లిన విద్యార్థులు నేడు సివిల్స్, ఇంజనీరింగ్, ఎంబిబిఎస్, సాఫ్ట్వేర్ విభాగాలలో ఉన్నత స్థాయిలో ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు.1988లో విశ్వశాంతి విద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని నేటి వరకు 30 పదవ తరగతి బ్యాచ్ లు పాస్ అవుట్ మంచి స్థాయిలో స్థిరపడ్డారని సగర్వంగా చెప్పుకుంటున్నామని అన్నారు. గ్రేడింగ్ విధానం ప్రవేశ పెట్టిన మొదటి సంవత్సరంలోనే 10 కి 10 , 9.8 గ్రేడింగ్ పాయింట్లు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్న ఘనత ఒక్క విశ్వశాంతి విద్యాలయానికే సోంతమని పేర్కొన్నారు. విద్యార్థులు పక్కా ప్రణాళికతో చదువుకొని పదవ తరగతి వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని మరో మారు పదవ తరగతి ఫలితాలలో విశ్వశాంతి విద్యాలయం పేరు ప్రఖ్యాతలను రాష్ట్రమంతట మారుమోగేలా కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ప్రిన్సిపాల్ రమేష్ కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించి నాటికలు నృత్య ప్రదర్శనలు తల్లిదండ్రులను చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఇఓ పూల్ చంద్, ఎస్ఐ వెంకన్న, సర్పంచ్ బన్సిలాల్ తోపాటు విశ్వశాంతి విద్యాలయం కరస్పాట్ పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్,డైరెక్టర్ సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, బాలరాజు, మునీర్, సుధీర్, సంధ్య, శయనాజ్, రాంబాబు, ఉపేందర్ పితాటి సుధాకర్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు

పిచ్చి కుక్క స్వైర విహారం

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- మరో పిల్లవాడిపై కుక్క దాడి చేయడానికి ప్రయత్నించగా అడ్డుకున్న గ్రామస్థులు
- ఇండియన్ బ్యాంక్ దగ్గర జరిగిన సంఘటన
- ప్రతి నిత్యం బ్యాంకు దగ్గర రద్దీగా ఉండే ప్రదేశం
- ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్న ఎస్ఐ నగేష్

కొత్తగూడ, మార్చి 10 (మనం న్యూస్): మండల కేంద్రంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తూ ఇద్దరిని తీవ్రంగా గాయపరిచింది ఒకరు పొలం పనులకు వెళ్లి వస్తుండగా.మరొకరు కిరాణా షాపులో సామాను కొనుగోలు చేసి వెళుతుండగా ఇద్దరూ వ్యక్తులను కరిచిన కుక్క తీవ్రంగా గాయపడిన ఇరుప ముత్తయ్య(45), మూడు సర్వన్(26)గాయపడిన వారిని కొత్తగూడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేట జిల్లా ఆసుపత్రికి తరలింపు ఇటీవల కాలంలో విపరీతంగా కుక్కలతో దాడులకు గురవుతున్న బాధితులు, హాస్టల్ సమీపంలో మిగిలిపోయిన అన్నం పడేయడంతో ఆ ప్రదేశాల్లోనే సంచరిస్తున్న కుక్కలుకుక్కల పట్ల అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు సూచన చేసిన కొత్తగూడ ఎస్ ఐ నగేష్ తెలిపారు.

మహిళలలో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించుకుని స్వీయ రక్షణ అలవరుచుకోవాలి

- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మహబూబాబాద్, మార్చి 10 (మనం ప్రతినిధి): మహిళలలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని స్వీయ రక్షణ అలవర్చుకోవాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారంనాడు మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న మహిళ పోలీస్ సిబ్బందికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హజరై మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థ అనేది ఒక పెద్ద కుటుంభంలాంటిదని అన్నారు. మహిళ సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. మహిళలు ఆత్మ స్థైర్యంతో ఉండి సమాజానికి ఒక స్ఫూర్తిగా నిలవా లన్నారు. ఈ ఏడాది ఎంబ్రస్ ఇక్వైటి డిజిటల్ ఇన్నోవేషన్ మరియు టెక్నాల జీ ఫర్ జెండర్ ఇక్వాలిటీ అనే థీమ్ తో విమెన్స్ డే జరుపుకుంటు న్నామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అనేది మహిళల యొక్క సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలకు ప్రతీకగా జరుపుకునే ప్రపంచ దినోత్సవమన్నారు.తల్లిదండ్రులు అబ్బాయిలను, అమ్మా యిలను సమానంగా చూడాలని ఎస్పీ అన్నారు. అమ్మాయిలు ఆత్మ విశ్వా సంతో ఉండాలన్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావలన్నారు. వృత్తిపరంగా నిరంతరం కొత్త విషయాలను నేర్చు కోవాలని, నేర్చుకోవడం అనేది జీవితంలో ఒక నిరంతర ప్రక్రియ కావా లన్నారు. విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో షీ టీమ్స్ మహిళల భద్రతకు ఏడాది పొడవునా అనేక కార్యక్రమాలను నిర్వహి స్తున్నామన్నారు. ఒక వ్యక్తిని విద్యావంతులను చేస్తే కేవలం ఆ వ్యక్తిని మాత్రమే విద్యావంతులను చేస్తారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఇంఛార్జి డిఎస్పీ రమణ బాబు, షి టీమ్స్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ మోహన్, ఏ సూపరింటెండెంట్ రామ దేవి,ఎస్.ఐ లు రమాదేవి,దీపిక రెడ్డి,ఝాన్సి,సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా సావిత్రి బాయి పూలె వర్ధంతి

బెజ్జంకి, మార్చి 10, మనం న్యూస్: దేశంలోనే తొలి ఆదర్శ మహిళా ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సావిత్రిభాయి పూలే అన్నారు. సావిత్రిభాయి పూలే 126వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములుతో కలిసి సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బ్రిటీష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘిక దురాచారాలు, సతీసహగమనం, బాల్య వివాలు సావిత్రిబాయిని కదలించాయని, తన భర్త మహాత్మా జ్యోతిరావుపూలే సహకారంతో మొదటి బాలికల పాఠశాల స్థాపించిందన్నారు. ఈ కార్యక్రమంలో స్వేరో జిల్లా కో ఆర్డినేటర్ ఉప్లేటి బాబు, మాలమహానాడు మండల అధ్యక్షులు సంగెం రూపేష్, స్వేరో జిల్లా ఉపాధ్యక్షులు చిలుముల మోహన్, టిఏవైఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మాంకాలి భూపేందర్, టిజిపిఏ మండల అధ్యక్షులు ఆనంద్, యువజన సంఘం మండల నాయకులు కొత్త రాజ్‌కుమార్, ఎల్లయ్య, భూపతి, శంకర్, గౌరీ దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

గార్లలో....

కేంద్రంలో స్త్రీల విద్యాభివృద్ధి, హక్కుల కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమ కారిణి సావిత్రిబాయి పూలే గ 126 వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి గార్ల సర్పంచ్ బన్సిలాల్ వివిధ సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బన్సిలాల్ , బహుజన్ సమాజ్ పార్టీ గార్ల, బయ్యారం మండలాల అధ్యక్షుడు అజ్మీర వెంకన్నలు మాట్లాడుతూ బహుజన వర్గాలకు చదువు నేర్పిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆమె త్యాగం ఎంతో మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయిందన్నారు. అట్టడుగు వర్గలో విజ్ఞానాన్ని నింపడానికి సర్వ స్వంత్యాగం చేసిన మహోన్నతమైన వ్యక్తి సావిత్రిబాయి పూలే అని ఆమె చేసినటువంటి కృషి నేటితరం మహిళలకు ఎంతో ఆదర్శ వంతమని అన్నారు. ఇవాళ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు అంటే దానికి కారణం సావిత్రిబాయి పూలే అని వారు అన్నారు.ఈ సందర్భంగా స్థానిక గార్ల ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ గార్ల, బయ్యారం మండ లాల అధ్యక్షుడు వెంకన్న, ముల్కనూర్ సెక్టార్ అధ్యక్షుడు వాగ్యా జీవన్, సంతోష్, గణేష్, నవీన్, చంటి తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరులో....

ప్రముఖ సంఘసంస్కర్త, స్త్రీల విద్య తోనే సమాజాభివృద్ధి సాధ్యం అని ఎలుగెత్తి చాటిన మహోన్నత మాత్రృమూర్తి సావిత్రి భాయి పూలే గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు తొర్రూర్ లో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించ డం జరిగింది.స్థానిక తహశీల్దార్ కార్యాలయం జంక్షన్ వద్ద ఉన్న సావిత్రి భాయి పూలే గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య మాట్లాడుతూ భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే అని తెలిపారు.స్త్రీల విద్య తోనే సమాజాభివృద్ధి సాద్యం అని ఎలుగెత్తి చాటి మహిళా పాఠశాల నెలకొల్పి మహిళా విద్య కోసం అహర్నిశలు కృషి చేసిన సావిత్రి భాయి పూలే గొప్ప స్ఫూర్తి ప్రదాత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, జిల్లా నాయకులు పూసాల శ్రీమాన్, ఓబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు జలగం వెంకన్న, జిల్లా నాయకులు అన్నం మధుసూదన్ రెడ్డి, జలగం రవి, మంగళపల్లి యాకయ్య,నూకల నవీన్, దరావత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సీతక్కను సన్మానించిన మహిళా ఉద్యోగులు

కొత్తగూడ, మార్చి 10 (మనం న్యూస్): మండల కేంద్రంలోని ఎంపీడీపీ ఆఫీస్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే సీతక్క. మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా ఉద్యోగులను శాలువాలతో సన్మానించిన ఎమ్మెల్యే.ఎమ్మెల్యే ని కూడా సన్మానించిన మహిళా ఉద్యోగులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ మహిళలు అని రంగాల్లో రాణించాలని 18 సంవత్సరాలు వచ్చేంత వరకు ఆడపిల్లలపెళ్లి చేయకూడదన్నారు.

నిషేధిత ఔషధాలపై అవగాహన కార్యక్రమం

- అవగాహన సదస్సులో పాల్గొన్న డ్రగ్ ఇన్‌స్పెక్టర్

మరిపెడ, మార్చి 10 (మనం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో నిర్వహించినటువంటి అవగాహన సదస్సులో మహబూబాబాద్ జిల్లా డ్రగ్ ఇన్స్పెక్టర్ బి లక్ష్మీ పాల్గొన్నారు. నిషేధిత ఔషధాలు కొనుగోలు మరియు అమ్మకాలను పై కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మెడికల్ షాప్ అసోసియేషన్ బాధ్యులు వి వెంకటేశ్వర్లు కేర్ పాషా అశోక్ మధు గాండ్ల రాజు వంగ నిరంజన్ రెడ్డి మూడు శ్రీ కుమార్ నారాయణ వెంకటేష్ అజ్మీర పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు.

కేజీబీవీని ఆకస్మిక తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి ఖుర్షీద్

పెద్దవంగర, మార్చి 10 (మనం న్యూస్): కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రత్యేక అధికారి ఖుర్షద్ ఆకస్మితంగా తనిఖీ చేశారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని ఉన్న కేజీబీవీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ వంటశాల పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గంగారపు స్రవంతికి మరియు సిబ్బందులకు సూచిం చారు. తర్వాత ఈ సంవత్సరం జరగబోయే పదవ తరగతి విద్యార్థి నిలకు సరియైన రీతిలో విద్యాబోధన అందించాలని, విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు, పాఠశాల ప్రత్యేక అధికారిని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు విద్యార్థులు పాఠశాల సిబ్బందులు ఉన్నారు.

భారత్ బచావో సెమినార్కు ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు

మహబూబాబాద్ టౌన్, మార్చి 10 (మనం న్యూస్) : ఈ రోజు న్యూ ఢిల్లీ లో నీ భారత్ బచావో జాతీయ స్థాయి సెమినార్ సందర్భంగా ఉమాడి వరంగల్ జిల్లా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్, వాసు నాయక్ రాష్ట్ర కార్యదర్శి,మహబూబాబాద్ పార్లిమెంట్ ఇంఛార్జి వినోద్ నాయక్, ఎల్ఎస్ఓ జిల్లా అధ్యక్షులు శివవర్మ నాయక్,గూడూరు మండల అధ్యక్షులు బనోత్ చందు నాయక్ ఢిల్లీ లో నీ ఎర్రకోట, ఇండియా గేట్, ఇండియా సుప్రీంకోర్టు అదే విధంగా వివిధ ముఖ్యమైన ప్రదేశాలు సందర్శించడం జరిగింది.

ఇక బ్యాటర్లపైనే భారం..!

ముగిసిన రెండో రోజు ఆట..

480 పరుగులకు ఆసీస్ ఆలౌట్

బ్యాటింగ్ మొదలుపెట్టిన టీమిండియా

అహ్మదాబాద్: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీ నాలుగో టెస్టు మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 480 పరుగులకు ఆలౌటైంది. ఉస్మాన్ ఖవాజా (180), కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలు సాధించారు. అనంతరం తొలి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమ్‌ఇండియా రెండో రోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోకుండా 36 పరుగులు చేసింది. క్రీజ్‌లో రోహిత్ శర్మ (17), శుభ్మన్ గిల్ (18) ఉన్నారు. దీంతో ఆసీస్ కంటే 444 పరుగులు వెనుకబడి ఉంది. మూడో రోజు పూర్తిగా బ్యాటింగ్ చేస్తేనే భారత్‌కు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆసీస్ మాదిరిగా టీమ్‌ఇండియా బ్యాటర్లు రాణించాలి.

ఉస్మాన్‌తో పాటు గ్రీన్ సెంచరీ

బ్యాటింగ్‌కు అనుకూలంగా మారిన పిచ్‌పై ఆసీస్ బ్యాటర్లు ఉస్మాన్ ఖవాజా (180), కామెరూన్ గ్రీన్ (114) చెలరేగిపోయారు. ఓవర్‌నైట్ స్కోరు 255/4 తో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆసీస్.. తొలి సెషన్‌లో ఒక్క వికెట్టూ ఇవ్వకపోవడం విశేషం. ఈ క్రమంలో గ్రీన్ కూడా టెస్టుల్లో తొలి సెంచరీని పూర్తి చేశాడు. వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు ఏకంగా 208 పరుగులను జోడించారు.

రవిచంద్రన్ అశ్విన్ (6/91) విజృంభించడంతో గ్రీన్‌తో పాటు క్యారీ (0) వెనువెంటనే పెవిలియన్‌కు చేరారు. ఆ తర్వాత వచ్చిన స్టార్క్ (6) కాసేపు అడ్డుగా నిలిచినా అశ్విన్ దెబ్బకు పెవిలియన్ చేరాడు. తొలి ఓవర్ నుంచి ఆసీస్ ఇన్నింగ్స్‌ను నడిపించిన ఉస్మాన్ ఖవాజా ఎట్టకేలకు అక్షర్ పటేల్‌కు వికెట్ సమర్పించాడు. డీఆర్ఎస్‌కు వెళ్లి మరీ టీమ్‌ఇండియా ఫలితం రాబట్టుకుంది. దీంతో 408 పరుగులకు 8 వికెట్లను ఆసీస్ కోల్పోయింది. అసలు కథ అప్పుడే స్టార్టయింది.

9వ వికెట్కు 50+

మరో రెండు వికెట్లు తీసి ఆసీస్‌ను త్వరగా ఆలౌట్ చేద్దామని భావించిన భారత్‌కు టాడ్ మర్ఫీ (41), లయన్ (34) కొరకరాని కొయ్యల్లా మారిపోయారు. వీరిద్దరూ 9వ వికెట్‌కు ఏకంగా 70 పరుగులను జోడించారు. అశ్విన్ బౌలింగ్లో మర్ఫీ వికెట్ల ముందు దొరికిపోయాడు. చివర్లో లయన్ కూడా అశ్విన్ బౌలింగ్లోనే విరాట్ కోహ్లీ చేతికి క్యాచ్ ఇచ్చిపెవిలియన్‌కు చేరడంతో ఆసీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ 6, షమీ 2.. జడేజా, అక్షర్ చెరో వికెట్ తీశారు.

మా నిజాయతీపై అనుమానం అక్కర్లేదు..

ఆసీస్ మీడియాపై మండిపడ్డ గావస్కర్

న్యూఢిల్లీ: బోర్డర్–గావస్కర్ ట్రోఫీలో ఆట కంటే పిచ్‌ల గురించే ఎక్కువ చర్చ జరుగుతోంది. ఈ పిచ్‌లపై ఆస్ట్రేలియా మీడియా వ్యవహరిస్తున్న తీరుపై మాజీ దిగ్గజం సునీల్ గావస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశాడు. అలాగే.. కొంత మంది మాజీ ఆటగాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు కూడా సరిగా లేవంటూ విమర్శించాడు. ఈ సిరీస్ ప్రారంభం కాక ముందు నుంచే పలువురు ఆసీస్ మాజీలు పిచ్లపై అక్కసు వెళ్లగక్కారు. వీరికి వంత పాడుతూ ఆస్ట్రేలియా మీడియా కూడా వ్యతిరేక కథనాలను ఇస్తోంది. తొలి టెస్టు జరిగిన నాగ్‌పూర్ పిచ్‌ను తమకు అనుకూలంగా భారత్ మార్చుకుందంటూ ఆసీస్ మాజీలు కామెంట్లు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గావస్కర్ స్పందించాడు. ''ఇక్కడ ప్రతి బంతీ సవాల్ విసురుతోందని.. ఓవర్, ఓవర్‌కు పరిస్థితులు మారిపోతున్నాయని.. అందుకే భారత్లో ఆటను ఎంజాయ్ చేస్తున్నానని.. కెప్టెన్సీనీ ఆస్వాదిస్తున్నానని స్టీవ్ స్మిత్ చెప్పాడు. ప్రస్తుత ఆసీస్ ఆటగాళ్లు ఎవ్వరూ.. పిచ్లపై మాట్లాడం లేదు. కానీ.. విమర్శలన్నీ మాజీ ఆటగాళ్ల నుంచే వస్తున్నాయి. అది కొంత ఇబ్బందిపెట్టే విషయం. భారత్–ఆస్ట్రేలియా మధ్య స్నేహ సంబంధాలు 75 ఏళ్లకు చేరిన సమయంలో.. వాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు సరిగా లేవు' అంటూ సన్నీ ఓ మీడియాతో అన్నాడు. 'ఇక పిచ్ అనేది ఇరు జట్లకు ఓకే విధంగా ఉంటుంది. విదేశాలకు వచ్చినప్పుడు దాన్ని అంగీకరించి ఆడాలి. సొంతగడ్డపై ఉండే పిచ్లు ఇక్కడ లభించవు కదా. మరి అలాంటప్పుడు ఇలాంటి కించపరిచే పదాలు వాడటం.. భారత నిజాయతీ, నైతికతపై అనుమానం వ్యక్తం చేయడం సరికాదు. ఏ దేశమూ నిజాయతీ, నైతికతపై గుత్తాధిపత్యం కలిగి ఉండదు. నేను భారతీయుడిగా గర్వపడతాను. ఎవరైనా భారతీయులపై, నాపై అనుమానాలు వ్యక్తం చేస్తే.. నా మనసులోని మాటలను బయటపెడతాను' అంటూ గావస్కర్ వివరించాడు.

ఫ్రాంచైజీ లీగ్‌ల నుంచి

అంతర్జాతీయ క్రికెట్‌ను కాపాడుకోవాలి: ఎంసీసీ

న్యూఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టీ20 లీగ్‌ల హవా నడుస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్, బిగ్బాష్ లీగ్, దక్షిణాఫ్రికా టీ20 లీగ్.. ఇలా ఫ్రాంచైజీ క్రికెట్‌తో ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు వస్తున్నాయి. అయితే, దీనివల్ల అంతర్జాతీయ క్రికెట్ మనుగడకు కష్టంగా మారే అవకాశం ఉందనే ఆందోళన క్రికెట్ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో మెరిల్బోన్ క్రికెట్ క్లబ్ కూడా ఇదే అంశంపై స్పందించింది. అంతర్జాతీయ క్రికెట్‌ను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వ్యాఖ్యానించింది. అందుకోసం ఐసీసీ తక్షణమే జోక్యం చేసుకోవాల్సి ఉందని పేర్కొంది. లేకపోతే భవిష్యత్తు ప్రణాళిక కార్యాచరణపై తీవ్ర ఒత్తిడి పడే అవకాశం ఉందని తెలిపింది. దుబాయ్ వేదికగా జరిగిన సమావేశం ఉద్దేశం కూడా ఇదేనని వెల్లడించింది.''ఫ్రాంచైజీ క్రికెట్ క్రమంగా పెరుగుతోంది. దీని వల్ల అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూలింగ్‌కు ప్రమాద ఘంటికలు మోగే అవకాశాలు లేకపోలేదు. అందుకే తక్షణమే క్రికెట్ ప్రపంచం స్పందించాలి. తక్కువ నిడివితో వచ్చిన ఫ్రాంచైజీ టోర్నీలతో ఇప్పుడు క్రికెట్ భవిష్యత్ షెడ్యూలింగ్ నిండిపోయిన వేళ.. అంతర్జాతీయ క్రికెట్‌ను ఎలా కాపాడుకోవాలి, రాబోయే పదేళ్ల కాలంలో ఇంటర్నేషనల్ క్రికెట్‌ను ఎలా వృద్ధిలోకి తీసుకోవాలనే విషయాలపైనే దుబాయ్ వేదికగా చర్చించాం. పురుషుల క్రికెట్ 2023 సీజన్ షెడ్యూల్‌ను తీసుకుంటే అందులో ఎక్కువగా ఫ్రాంచైజీ క్రికెట్కే చోటు దక్కింది. దీని వల్ల చిన్న దేశాలతో ద్వైపాక్షిక సిరీస్‌లకు స్థానం లేకుండా పోతోంది. ఇక మహిళల ఎఫ్టీపీ మాత్రం చాలా స్పష్టంగా ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌ను దేశీయ లీగ్‌లు అతిక్రమించలేదు'' అని ఎంసీసీ తెలిపింది.

పరిష్కారం కనుగొనాలి: గంగూలీ

''టెస్టు క్రికెట్టే అసలైన గేమ్ అని ఇప్పటికీ నమ్ముతా. క్రికెట్ వ్యాప్తికి అదే పెద్ద ప్లాట్‌ఫామ్. గొప్ప ఆటగాళ్లుగా మనల్ని ఆవిష్కరించుకునే అవకాశం ఉంది. అయితే, టెస్టు క్రికెట్‌కు ఫ్రాంచైజీ లీగ్ క్రికెట్‌కు మధ్య బ్యాలెన్స్ చేయాల్సిన అవసరం ఉంది. అన్ని దేశాలూ దీనిపై దృష్టిసారించాలి'' అని టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తెలిపాడు. ఎంసీసీ నియమించిన డబ్ల్యూసీసీ (వరల్డ్ క్రికెట్ కమిటీ) సభ్యుల్లో గంగూలీ కూడా ఉన్నాడు.

ఇక్కడ రోహిత్ శర్మ నేర్చుకొనేందుకు

అవకాశాలు పుష్కలం: రవిశాస్త్రి

న్యూఢిల్లీ: బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో తొలి మూడు టెస్టులు కేవలం మూడు రోజుల్లోనే ముగిశాయి. అయితే నాలుగో టెస్టు జరుగుతున్న అహ్మదాబాద్ పిచ్ మాత్రం బ్యాటర్లకు అనుకూలంగా ఉంది. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (180)తోపాటు కామెరూన్ గ్రీన్ (114) సెంచరీలు సాధించారు. ఈ క్రమంలో ఆసీస్ వికెట్ల కోసం భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. టీమ్‌ఇండియా సారథి రోహిత్ శర్మ బౌలర్లను మారుస్తూ ఫలితం రాబట్టినా.. ఇద్దరు బ్యాటర్లు శతకాలు సాధించడంతో ఆసీస్ ముందంజలో నిలిచింది. అయితే, ఇలాంటి కఠిన పరిస్థితుల్లో జట్టును నడిపించడం సవాల్తో కూడుకున్నదేనని, మరిన్ని విషయాలు నేర్చుకోవడానికి రోహిత్కు ఇదొక సదావకాశమని టీమ్‌ఇండియా మాజీ ప్రధాన కోచ్ రవిశాస్త్రి తెలిపాడు. ''నాలుగో టెస్టు మ్యాచ్ రోహిత్ శర్మ నేర్చుకోవడానికి మంచి అవకాశం. టెస్టులు త్వరగా ముగుస్తున్న తరుణంలో.. అహ్మదా బాద్ పిచ్ మంచిదే. వికెట్లు అనుకున్నంత వేగంగా పడటం లేదు. ఇలాంటప్పుడే వనరులను సరైన పద్ధతిలో వినియోగించుకోవాల్సి ఉంటుంది. మంచి పిచ్ మీద విదేశాల్లోనూ, స్వదేశంలోనూ కెప్టెన్సీ నిర్వహించడం సవాల్తో కూడుకున్నదే. రోహిత్ శర్మలో అద్భుతమైన నైపుణ్యాలు ఉన్నాయి. కానీ, వాటిని అవసరమైన సందర్భంలో వాడాలి. టెస్టులో ఏదైనా మంచి భాగస్వామ్యం నమోదు అవుతున్న ప్పుడు.. విడగొట్టడానికి తగిన ప్రణాళికలు సిద్ధంగా ఉంచుకోవాలి'' అని రవిశాస్త్రి చెప్పాడు. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్లో 480 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ కూడా తన మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి భారత్ వికెట్ నష్టపోకుండా 36 పరుగులు చేసింది. రోహిత్ శర్మ (17), శుభ్మన్ గిల్ (18) ఉన్నారు. ఇంకా 444 పరుగులను భారత్ వెనుకబడి ఉంది.

హాట్ కేకుల్లా అమ్ముడుపోయిన వన్డే టికెట్స్..

నిరాశలో క్రికెట్ ఫ్యాన్స్

విశాఖపట్నం: ఇండియా–ఆస్ట్రేలియా జట్ల మధ్య ఈ నెల 19న విశాఖపట్నంలో వన్డే మ్యాచ్ జరగబోతుంది. ఇక్కడ జరుగుతున్న డే అండ్ నైట్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లను సాయంత్రం 4 గంటల నుంచి ఆన్‌లైన్‌లో పెట్టిన ఆరగంటకే హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఇక ఆఫ్ లైన్ టిక్కెట్ల విక్రయం ప్రారంభమవుతుంది. పేటీఎం యాప్, పేటీఎం ఇన్ సైడర్ యాప్, ఇన్ సైడర్. ఇన్ వెబ్‌ల నుంచి టికెట్స్ కొనుగోలు చేశారు. ఇక భారత్–ఆస్ట్రేలియా మ్యాచ్‌కు ఆన్‌లైన్ టికెట్స్ ముగియడంతో క్రికెట్ ప్రేక్షకులు ఆఫ్ లైన్‌లో టికెట్స్ కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నెల 14 నుంచి పీఎం పాలెం క్రికెట్ స్టేడియం–బీ, జీవీఎంసీ మున్సిపాల్ స్టేడియం, రాజీవ్ గాంధీ క్రీడా ప్రాంగణాల్లో కొనుగోలు చేయవచ్చని నిర్వహకులు వెల్లడించారు. టికెట్ ధరలు రూ.600, రూ.1,500, రూ. 2000, రూ. 3000, రూ.3,500, రూ. 6000గా ఉండే అవకాలున్నాయి. ఇప్పటికే ఇండియా–ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్ట్ జరుగుతుంది.ఈ టోర్నీ ముగిసిన తర్వాత ఇరు జట్ల మధ్య వన్డే టోర్నీ ఆరంభమవుతుంది. ఇది మూడు వన్డేల సిరీస్. ఇందులో తొలి వన్డే ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఈ నెల 17న జరుగుతుంది. తర్వాత సెకండ్ వన్డే 19న విశాఖపట్నంలో జరుగుతుంది. మూడో వన్డే చెపాక్ స్టేడియంలో జరుగుతంది. విశాఖపట్నంలో చివరిసారిగా వన్డే మ్యాచ్ 2019లో జరిగింది. గత ఏడాది మాత్రం ఇక్కడ ఒక టీ20 మ్యాచ్ మాత్రమే జరిగింది.

రోహిత్ కెప్టెన్సీ నచ్చింది..

కానీ నిర్ణయాలు ఇంకాస్త బెటర్‌గా ఉండాలి: డీకే

న్యూఢిల్లీ: టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై సీనియర్ ఆటగాడు దినేశ్ కార్తిక్ విభిన్నంగా స్పందించాడు. ప్రస్తుతం భారత్ – ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో దినేశ్ కార్తిక్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. నాలుగో టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటలో రోహిత్ శర్మ్ తీసుకున్న పలు నిర్ణయాలపై డీకే విశ్లేషించాడు. అలాగే అక్షర్ పటేల్‌కు బౌలింగ్ ఇవ్వడం, కొత్త బంతిని తీసుకోవడం వంటి అంశాల గురించి చెప్పాడు.''తొలి రోజు ఆటలో చాలా భాగం రోహిత్ శర్మ కెప్టెన్సీ బాగుంది. ఫీల్డింగ్ ప్లేస్‌మెంట్‌లో ఉత్సాహంగా కనిపించాడు. సిల్లీ పాయింట్, షార్ట్ లెగ్ వంటి సాధారణ పద్ధతులను వాడలేదు. అయినా, నిలకడగా ఫీల్డింగ్ పొజిషన్‌ను కట్టుదిట్టంగా పెట్టాడు. తొలి రోజు మొదటి గంట ఆట మాత్రమే కాస్త వెనుకడుగు వేసినట్లు కనిపించింది. కానీ, తొలి రోజు నాలుగు వికెట్లు రాబట్టగలిగాడు. మధ్యలో స్మిత్, ఉస్మాన్ ఖవాజా క్రీజ్‌లో ఉన్నప్పుడు అంత సులువుగా బౌండరీలు రాలేదు. అయితే, అతడు కొత్త బంతిని తీసుకున్న సమయం సరైంది కాదు. అది గొప్ప నిర్ణయం కాదు'' ''ప్రస్తుతం భారత స్పిన్ క్రికెట్‌కు రెండు స్తంభాలుగా ఉన్న రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌తో రోహిత్ ఎక్కువగా ఓవర్లను వేయించాడు. మూడో స్పిన్నర్‌గా తీసుకున్న అక్షర్ పటేల్ ఎక్కడ? కొత్త బంతితో కూడా అతడు ఉత్తమంగా బౌలింగ్ చేయడం మనం చూశాం. కొత్త బంతిని తీసుకున్నప్పుడైనా సరే.. ఆ బంతితో బౌలింగ్ చేసే అవకాశం ఇస్తే బాగుండేది. స్వదేశీ పిచ్‌ల మీద బౌన్స్ రాబట్టగలడు'' అని దినేశ్ కార్తిక్ తెలిపాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా భారత్ – ఆసీస్ జట్ల మధ్య నాలుగో టెస్టు జరగుతోంది.

ఎన్టీఆర్ హీరోయిన్‌ను

అవమానించిన నయనతార..

్పట లేడీ సూపర్ స్టార్ నయనతార గురించి ప్రత్యేకంగా ఎవరికీ చెప్పాల్సిన అవసరం లేదు. కోలీవుడ్‌లో కానీ, టాలీవుడ్‌లో కానీ స్టార్ హీరోలందరి సరసన నటించి మెప్పించిన ఘనత ఆమెకు ఉంది.ఇక హీరోయిన్‌గా ఉన్న దశలోనే ఆమెకు చాలా పొగరు అని ఇండస్ట్రీలో టాక్. మిగతా హీరోయిన్లతో సరిగా ఉండేది కాదని, ఆమె ఉన్న సినిమాలో ఇంకో హీరోయిన్ ఉంటే ఒప్పుకునేది కాదని కోలీవుడ్‌లో మాట్లాడుకుంటూ ఉంటారు. తాజాగా నయన్ అలానే చేసిందన మరో హీరోయిన్ చెప్పడం ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది. యమదొంగ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బ్యూటీ మమతా మోహన్ దాస్. హీరోయిన్ గానే కాకుండా సింగర్ గా కూడా మంచి గుర్తింపు అందుకున్న ఈ ముద్దుగుమ్మ కోలీవుడ్‌లో కూడా మంచి అవకాశాలను అందుకుంది. ఇక ఈ మధ్యనే క్యాన్సర్ తో పోరాడి గెలిచిన మమతా ఒక ఇంటర్వ్యూలో తనకు జరిగిన అవమానం గురించి చెప్పుకొచ్చింది. నేను ఒక సినిమాలో సాంగ్ చేయడానికి ఒప్పుకున్నాను. పెద్ద హీరో.. మంచి పారితోషికం అన్నారు. సరే అని నేను ఇచ్చిన డేట్స్ లో సెట్ కు వెళ్లాను. నాలుగు రోజులు సెట్ కు వెళ్లడం, కూర్చోవడం జరిగింది. అయితే తరువాత నాకు అర్థమైంది నన్ను వారు క్యాప్చర్ చేయడం లేదని, నాతో షూటింగ్ చేయడం లేదని.. ఇక తరువాత ఆరా తీస్తే అందులో నటిస్తున్న హీరోయిన్.. తాను వేరొక హీరోయిన్ తో నటించడం ఇష్టం లేదని చెప్పిందట. అందుకే వారు నాకు చెప్పకుండా నన్ను పక్కన కూర్చోపెట్టారు. ఆ విషయం తెలిసేసరికి నేను చాలా బాధపడ్డాను. అలా ఆమె వల్ల తన నాలుగు రోజులు టైం వేస్ట్ అయ్యిందని చెప్పుకొచ్చింది. అయితేఆ కథానాయిక ఎవరో కాదు నయనతారనే ఆ సినిమా రజినీకాంత్, జగపతి బాబు నటించిన కథానాయకుడు. ఆ సినిమాలో నయన్, రజిని పై జరిగే సాంగ్‌లో మమతా ఒక చిన్న షాట్ లో మాత్రమే కనిపిస్తుంది. ఈ సినిమా కోసం తన రెమ్యూనిరేషన్ తనకు వచ్చి ఉండొచ్చు కానీ, అలా నయన్ మాట్లాడి తనను అవమానించింది అనే బాధ మాత్రం లోపల ఇంకా ఉందని మమత చెప్పే విధానంలోనే తెలిసిపోయింది అంటున్నారు అభిమానులు.

రాజమౌళి 'మార్వెల్ మూవీస్'కు దర్శకత్వం వహిస్తే పార్టీ ఇస్తాను :రామ్ చరణ్

'ఆర్ఆర్ఆర్'ను ప్రమోట్ చేయడం కోసం రామ్ చరణ్ అమెరికా వెళ్లిన సంగతి తెలిసిందే. ఈ సినిమా టీమ్ వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటోంది. తాజాగా రామ్ చరణ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ మార్వెల్ చిత్రాలకు రాజమౌళి దర్శకత్వం వహిస్తే తాను పార్టీ ఇస్తానని చెప్పారు. ''రాజమౌళి మార్వెల్ మూవీస్‌కు దర్శకత్వం వహించాలని నేను ఆశిస్తున్నాను. అదే జరిగితే.. అప్పుడు అందరికీ పార్టీ ఇస్తాను. నేను వాళ్ల ప్రతి సినిమాలో ఉండాలని అనుకుంటాను. ప్రస్తుతం సినిమారంగానికి ఎలాంటి హద్దులు లేవు. హాలీవుడ్, బాలీవుడ్ అనే భేదాలు లేవు. అలాంటి ఓ రంగంలో భాగమైనందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను'' అని అన్నారు. ఇక చిరంజీవి గురించి చెబుతూ.. ''మా అందరికీ ఇది భావోద్వేగమైన క్షణాలు. నేను అమెరికా రాబోయే ముందు నాన్న ఎంతో ఎమోషనల్ అయ్యారు. ఆయన తన సినీ ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన విజయాలు సాధించారు. 80వ దశకంలో ఓసారి ఆస్కార్ వేడుకకు హాజరయ్యారు. అదే భారీ విజయంగా భావించారు. ఇక 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని పాట ఆస్కార్కు నామినేట్ అయిందని తెలిసినప్పుడు ఎంతో ఆనందించారు. ఆస్కార్ అవార్డు కోసం కొన్ని కోట్లమంది భారతీయులు ఎదురుచూస్తున్నారు. మాకు ఆస్కార్ సాధించడం ఒలింపిక్లో బంగారు పతకం లాంటిది'' అని రామ్ చరణ్ తెలిపారు.ఇక మరోవైపు ఆస్కార్ వేదికపై తాము డ్యాన్స్ చెయ్యడంలేదని తారక్ వెల్లడించారు. సినిమా ప్రమెషన్స్లో బిజీగా ఉన్న కారణంగా రిహార్సల్స్ చేసే సమయం లేదని చెప్పారు. కీరవాణి, ఆయన బృందం కలిసి 'నాటు నాటు' పాటను పాడతారని ఎన్టీఆర్ తెలిపారు.

మనం సినిమా

ఆస్కార్ వేదికపై డ్యాన్స్ చేయకపోవడానికి కారణమిదే: ఎన్టీఆర్

ప్రస్తుతం ఎన్టీఆర్ అమెరికాలో సందడి చేస్తున్నారు. ఆస్కార్ వేడుకకు హాజరయ్యేందుకు లాస్ ఏంజిల్స్ చేరుకున్న తారక్.. అక్కడ అభిమానులతో ముచ్చటిస్తున్నారు. అలాగే అక్కడి మీడియాకు వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తూ జోష్ నింపుతున్నారు. ఇక తమ అభిమాన హీరోలు ఆస్కార్ వేడుకలో రెడ్ కార్పెట్ నడిచే రోజు కోసం సినీప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ విదేశీ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ మాట్లాడుతూ 'ఆర్ఆర్ఆర్' టీం రెడ్ కార్పెట్‌పై నడవడం గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. ''అక్కడ నడవనుంది జూనియర్ ఎన్టీఆర్ లేదా కొమురం భీమ్ అని నేను అనుకోను. అలాగే రాజమౌళి, రామ్ చరణ్ అని కూడా అనుకోవడం లేదు. రెడ్ కార్పెట్‌పై నడిచేటప్పుడు మేము మొత్తం భారతదేశాన్ని మా హృదయాల్లో మోయనున్నాం, నేను ఆ క్షణం కోసం ఎదురుచూస్తున్నాను. అలాగే ఆస్కార్ వేదికపై 'నాటు నాటు' పాటను లైవ్‌లో చూడాలని ఆసక్తిగా ఉన్నాను. మేము ఆ పాటకు డ్యాన్స్ వేస్తామని కచ్చితంగా చెప్పలేను. నాకు, రామ్ చరణ్‌కు రిహార్సల్స్ చేసే సమయం లేదు. అందుకే మేము ఆస్కార్ వేదికపై డ్యాన్స్ చేయలేకపోతున్నాం. ఆ పాటను ఎప్పుడు విన్నా నా కాళ్లు డాన్స్ చేస్తూనే ఉంటాయి'' అని చెప్పారు. తాను అమెరికాలో ఉన్న కారణంగా తన పిల్లలను మిస్ అవుతున్నానని తారక్ అన్నారు. ''నేను నటుడినని నా పిల్లలకు తెలుసు. కానీ వాళ్లకు ఆస్కార్ అంటే ఏంటి.. దాని గొప్పతనం.. ఇలాంటి వాటి గురించి తెలీదు. నేను ఒక రోజు వాళ్లకు ఆస్కార్ గురించి గర్వంగా చెబుతాను. ఆస్కార్‌కు మనం వెళ్లామని గొప్పగా చెబుతాను. ఇక 'ఆర్ఆర్ఆర్'ను ఇంతగా ఆదరిస్తున్నందుకు ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు చెప్పాలి'' అంటూ సినిమాపై ఇంత అభిమానం చూపిన అందరికీ ఎన్టీఆర్ కృతజ్ఞతలు చెప్పారు. ఇక ఆస్కార్ నుంచి తిరిగి వచ్చాక కొరటాల శివ సినిమా షూటింగ్‌లో ఎన్టీఆర్ పాల్గొననున్నారు.

ఇంత అసహ్యంగా మాట్లాడతారా..

నాకు సంస్కారం ఉంది

దర్శక-నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్



'ఆర్ఆర్ఆర్'పై దర్శక–నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అయిన సంగతి తెలిసిందే. దీనిపై దర్శకుడు రాఘవేంద్రరావు, నటుడు–నిర్మాత నాగబాబు తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ క్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ ఈ వివాదంపై స్పందించారు. విద్యార్థులతో జరిగిన సెమినార్‌లో తాను మాట్లాడిన దాన్ని అర్థం చేసుకోకుండా చాలామంది ఇష్టమొచ్చినట్లు మాట్లాడారని అన్నారు. తాను ఆ స్థాయిలో స్పందించగలనని కానీ, తన తల్లిదండ్రులు సంస్కారంతో పెంచారని విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. వారం కిందట రాజమౌళిని పొగుడుతూ ట్వీట్ చేస్తే, ఎవరూ స్పందించలేదని ఇప్పుడు వివాదాస్పదం చేశారని అన్నారు. ఈ వివాదాన్ని తాను కొనసాగించదలచుకోలేదని చెప్పారు.''గత వారం ఒక సెమినార్ జరిగింది. జాతీయ అవార్డు గ్రహీత 'మా బంగారు తల్లి' సినిమా దర్శకుడు రాజేశ్ టచ్రివర్ దీనికి సమన్వయకర్తగా ఉన్నారు. సినిమాపై ప్రేమ ఉన్న 20 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. సినిమా ఎలా తీయాలన్న అంశంపై చర్చించారు. చర్చలో భాగంగా సినిమాలు రెండు రకాలని, 'రిలీజ్ అయి పేరు వచ్చే సినిమాలు.. పేరు కోసం తీసే సినిమాలు' అని మాట్లాడుకున్నాం. ఇవి కాకుండా అవార్డులు, రివార్డులు కోసం తీసే సినిమాల గురించి చెబుతుండగా, 'మా సినిమాలు థియేటర్లో రిలీజ్ అవుతాయా' అని ఒకరు అడిగారు, 'ఇవి ఫెస్టివల్స్ కోసం తీసే సినిమాలు. అక్కడకు పంపడానికి కూడా చాలా ప్రాసెస్ ఉంటుంది. నాకు కూడా పూర్తిగా తెలియదు' అని చెప్పా. ఈ మాటల సందర్భంలోనే 'ఆర్ఆర్ఆర్' గురించి ప్రస్తావన వచ్చి 'అవార్డు వస్తుందా' అని విద్యార్థులు అడిగారు. మాటల్లో దాని గురించి చెబుతూ 'ఆర్ఆర్ఆర్'కు అంత డబ్బు ఖర్చుఅయిఉంటుంది. ఇప్పుడు ఆస్కార్ కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ డబ్బుతో ఎక్కువ సినిమాలు తీయొచ్చు' అని మాత్రమే చెప్పా. అవార్డుల కోసం తీసే సినిమాలకు అంత డబ్బు ఖర్చు పెట్టి చేయలేం కాబట్టి, ప్రయత్నించవచ్చు' అని విద్యార్థులకు సూచించా''

''రెండున్నర గంటల పాటు సినిమాల గురించి మాట్లాడితే, అది వదిలేసి, నిమిషం ఉన్న క్లిప్‌ను తీసుకుని, ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడారు. స్పందించడం తప్పు కాదు. నిజంగా ఫీలై ఉంటే, 'మీరు మాట్లాడింది తప్పు' అని నాకు చెప్పవచ్చు. ఒకరు అకౌంట్లు అడగుతున్నారు. ఒకరు అసభ్య పదజాలంతో తిడుతున్నారు. చాలా అసహ్యంగా ఉంది. నేను కూడా అలాగే రియాక్ట్ అవ్వవచ్చు. కానీ, నాకు సంస్కారం ఉంది. ఆవేశపడి ఆరోగ్యం చెడగొట్టుకోవడం నాకు ఇష్టం లేదు. నేనేమీ గుర్తింపుకోసం ప్రాకులాడటం లేదు. ఈ వివాదాన్ని కొనసాగించాలన్న ఉద్దేశం కూడా లేదు. మూడు రోజుల కిందట కూడా 'మన భారత దేశానికి గౌరవాన్ని తెస్తున్న రాజమౌళిని అభినందించాలి' అని కూడా ట్వీట్ పెట్టా' మనకు ఆస్కార్ అనేది ఆలోచనలో లేని విషయం. అలాంటిది ఇప్పుడు 99శాతం అవార్డు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది. అప్పుడు ఎవ్వరూ స్పందించలేదు. ఇప్పుడు అసభ్యపదజాలంతో దూషిస్తున్నారు. నన్నునా తల్లిదండ్రులు సంస్కారంతో పెంచారు. ధన్యవాదాలు'' అని అన్నారు. తమ్మారెడ్డి వ్యాఖ్యలపైదర్శకుడురాఘవేంద్రరావు స్పందిస్తూ.. 'రూ.80 కోట్లు ఖర్చు అంటూ చెప్పడానికి మీ దగ్గర అకౌంట్స్ ఏమైనా ఉన్నాయా? జేమ్స్ కామెరూన్, స్పీల్బర్గ్ వంటి పేరుపొందిన దర్శకులు డబ్బులు తీసుకుని మన సినిమా గొప్పతనాన్ని పొగుడుతున్నారని మీ ఉద్దేశమా?'' అం